# యోజన

సంపుటి : 42 సంచిక : 5 మార్చి 2014 అభివృద్ధి మాసపత్రిక రూ. 10

## పాలన సంస్కరణలు

- సివిల్ సర్వీసులు - రాజకీయ నాయకుల పాత్ర
- ప్రపంచీకరణ యుగంలో పరిపాలన
- ఆధునిక తెలుగు సాహిత్యం - మహిళాభ్యుదయం : ఒక పరిశీలన
- ప్రభుత్వోద్యోగాల్లో సంస్కరణలు - నూతన యాజమాన్య పద్ధతుల ఆవశ్యకత
- సివిల్ సర్వీసులు మున్ముందు ఎలా ఉండాలి?
- విజ్ఞాన విపంచి




ఆదిలాబాద్
నిజామాబాద్
కరీంనగర్
మెదక్
వరంగల్
హైదరాబాద్
ఖమ్మం
రంగారెడ్డి
నల్గొండ
మహబూబ్‌నగర్

ISSN : 0091 : 8729

# యోజన

అభివృద్ధి మాసపత్రిక

మార్చి 2014

సంపుటి : 42 సంచిక : 5

చీఫ్ ఎడిటర్
**రాజేష్ కె.ఝా**

సీనియర్ ఎడిటర్
**విజయకుమార్ వేదగిరి**

ఎడిటర్
**షఫి మహమ్మద్**

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్)
**వి.కె. మీనా**

కవర్ డిజైన్
**గజానన్ పి. ధోపే**

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

| | |
|---|---|
| 1 సంవత్సరానికి | రూ. 100/- |
| 2 సంవత్సరాలకు | రూ. 180/- |
| 3 సంవత్సరాలకు | రూ. 250/- |

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా**

ఎడిటర్, యోజన (తెలుగు),10-2-1
ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహవీర్ హాస్పిటల్ ఎదురుగా
ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028
ఫోన్ : 23315288, 23314823
చందా వివరాలకు : 23310162
e-mail : yojana_telugu@yahoo.co.in

## ఈ సంచికలో...


| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | చీఫ్ ఎడిటర్ | 2 |
| 2. | అందరికీ ఆరోగ్యానికి ఆర్థిక ఆలంబన | సోమిల్ నాగపాల్ | 4 |
| 3. | భారత్‌లో అధికధర మందులు – మనం చేయగలిగింది ఏమైనా ఉందా? | సుదీప్ చౌధురి | 7 |
| 4. | ప్రజారోగ్యం – భారత ఔషధ పరిశ్రమ ఉత్పాదక హక్కులు – పరిణామాలు | డా. రోరీ హర్నర్ | 11 |
| 5. | ఆరోగ్యహక్కు సాధ్యాసాధ్యాలు | డా. జె. సనత్ కుమార్, ఎం. కోటయ్య | 14 |
| 6. | సుస్థిర అభివృద్ధికి వ్యూహాలు | అరుణ్ మైరా | 16 |
| 7. | అవయవ దానం జీవనదానం | షఫి మహమ్మద్ | 20 |
| 8. | మీకు తెలుసా? | యోజన సంపాదకవర్గం | 21 |
| 9. | భారత్‌లో పిల్లల ఆరోగ్యం – కొన్ని కఠిన వాస్తవాలు | రంజన్‌రే | 22 |
| 10. | పోషణ – కుపోషణ – శోషణ | విజయకుమార్ వేదగిరి | 25 |
| 11. | విజ్ఞాన విపంచి | ప్రాతూరి పోతయ్యశర్మ | 26 |
| 12. | మారుమూల ప్రజలతో అనుసంధానానికి వినూత్న కార్యక్రమాలు | చేతన వర్మ | 29 |
| 13. | ఆధునిక సాంకేతికతతో పల్లె భారత పరుగు | డాక్టర్ ఉమా గణేశ్ | 30 |
| 14. | భారతదేశంలో అందరికీ వైద్యసేవలు, వనరుల వినియోగం – విధానపరమైన అంశాలు | అజయ్ మహల్ | 33 |
| 15. | ప్రజారోగ్య కల్పన – సవాళ్లు | డా. పి. జాకబ్ | 36 |
| 16. | ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం | సుసర్ల మాధవి | 39 |
| 17. | అవినీతి నిర్మూలనలో లోక్‌పాల్ | డా.కె. రాజేందర్ రెడ్డి, కె.నగేష్ | 41 |
| 18. | తెలుగు మాధ్యమంలో సివిల్ సర్వీసెస్ | కె.పి. లావణ్య | 44 |
| 19. | సౌభ్రాతృత్వ సౌరభం ఆకాశవాణి కవిసమ్మేళనం | మహమ్మద్ సిరాజుద్దీన్ | 48 |
| 20. | పోరాటాల శాల – గద్వాల | మంగతా నాయక్ | 49 |
| 21. | ఒరిగిన శిఖరం | యోజన సంపాదకవర్గం | 51 |


యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

**సంపాదకీయం**

# రగులుతున్న అగ్నిపర్వతం

ప్రజాస్వామ్యాన్ని గొప్పగా నిర్వచించడమంటే ఆధునిక ప్రపంచాన్ని నిర్వచించడమే! ప్రజలు తమ రక్తం, చెమట, కన్నీళ్ళతో విప్లవాలను సృష్టించారు కానీ వాటికన్నా బలమైన త్యాగాలతో ఈ విప్లవాలను తోసి రాజన్నారు. దేశాలు స్వాతంత్ర్య బంధనాలను విజయవంతంగా తెంచుకున్నాయి కానీ తమ గతానికి మూఢ విశ్వాసాలకు చెందిన తమ స్వంత సమస్యలు, చిక్కుముడులతో పోరాడుతున్నారు. సామాన్యుల గోడు వినని ప్రభుత్వాలు విధానాల ప్రహేళికతో సాధారణ మానవుడు కలలు గంటున్న జీవితం కలగానే మిగులుతున్నది. ప్రతి విప్లవం అనంతరం వస్తున్న ప్రభుత్వం ఒక్కొక్క నూతన ఉద్యోగి స్వామ్య బురదనే మిగులుస్తోందన్నదే నిజమేమో! ఈ అనుమానం యథార్థంకన్నా చేదైనది.

ఈ పయనంలో మనం ఇప్పటికే ఎంతో దూరం ప్రయాణించాం. ప్రజల ముఖాన చిరునవ్వులు పూయించడంలో మన వంతు కృషి కూడా ఉన్నదని సగర్వంగా చెప్పుకోవచ్చు. ఎన్ని కష్టాలు, ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని దీక్షతో నమ్మిన పంథాను వదలకుండా ప్రపంచంలో మనదైన ముద్రవేశాము. యావత్ ప్రపంచం నిద్రించే అర్థరాత్రి ప్రాణం పోసుకున్న మన ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజాతంత్ర పాలన విధానం నిజంగా ప్రజల కష్టాలను కడగండ్లను దూరం చేయగలిగిందా అని మనం ఒక్కసారి కూర్చుని నిష్పాక్షిక విశ్లేషణ చేయవలసిన అవసరం కూడా ఉంది.

నిజానికి ఘనమైన వర్ణన ఏదైనా చేతలలో కన్పించాలి. ప్రభుత్వ యంత్రాంగం, కేంద్ర సర్వీసులు ఈ కలలను నిజం చేయడానికి పనిముట్లు, మనం బ్రిటీషు వాళ్ళ నుండి ఘనమైన పాలనా యంత్రాంగాన్ని వారసత్వంగా అందిపుచ్చుకున్నాము. అయితే, ఈ వారసత్వ సంపదను దేశీయావసరాలకు అనుగుణంగా మార్చటం నిజమైన సవాలు. సమాజంలో మార్పు తేవడం మంటే ఈ యంత్రాంగానికి సమూలంగా మార్చడమే! దొరల యంత్రాంగాన్ని సామాన్యుల యంత్రాంగంగా మార్చడమే! దీనికి సేవా భావంతో కూడిన ఇనుప చట్రం అవసరంలేకుంటే యంత్రాంగం పంజరంగా మారుతుంది. ప్రజలలో అశాంతి పెరిగి సమాజం అసంతృప్తి, సామాజిక ఘర్షణలలో చిన్నాభిన్నం అవుతుంది.

పాలనా సంస్కరణలను ఈ విశాలదృక్పథంతో పరికిం చాల్సి ఉంటుంది. యథావిధిగా చూస్తే పాలనా సంస్కరణ అనే పదం ఉపన్యాసాలకోసమే సృష్టించబడినట్లు ఉంటుంది కానీ, నిశితంగా పరికిస్తే ప్రజల జీవన ప్రమాణాలను సమూలంగా మార్చి వేయగలది. స్థూలంగా చెప్పాలంటే పరిపాలన యంత్రాంగం గ్రామ సర్పంచి నుండి కేంద్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, ట్రాఫిక్ కానిస్టేబుల్ నుండి ఆదాయపు పన్ను కమిషనరు వరకు అందరూ సామాన్యునికి అవసరమయ్యే ప్రభుత్వ ముఖాలే! మనదేశంలో ప్రాథమికంగా మార్పులు రావాలంటే పాలనా సంస్కరణలు అనివార్యం!

ప్రభుత్వ పాలనను ప్రజాపాలనగా మార్చడానికి మన దేశంలో ఎన్నో ప్రయోగాలు జరిగాయి.సమాచార హక్కు చట్టం, లోక్‌పాల్ వంటి చట్టపరమైన నిర్ణయాలు కూడా వెలుగు చూశాయి. అవినీతిని అరికట్టి మారుతున్న పరిస్థితులకనుగుణంగా ఈ చర్యలు ఇతోధికంగా తోడ్పడుతున్నాయి. అతివేగంగా విస్తరిస్తున్న టెక్నాలజీ, ప్రపంచీకరణ పదును తెలుపుతున్న ప్రత్యేకీకరణతో కలిసి పాలనాయంత్రాంగాన్ని అత్యంత సులభసాధ్యం చేస్తున్నాయి.

ఏదేని విధానానికి సామాజిక రూపాన్నిచ్చేది పరిపాలన. ఇటీవలి కాలంలో ప్రభుత్వ యంత్రాంగంలోని అనేక విభాగాలపై ప్రజల తీవ్ర అసంతృప్తిని మనం చూశాం! అయినప్పటికీ ఘనమైన మన భారతదేశం ఇనుమడించిన శక్తి, ఉత్సాహాలతో ముందుకు సాగటానికి ఈ పాలనా యంత్రాంగంపై నమ్మకం పెట్టుకోవచ్చు.

సీమన్‌హేనీ అనే కవి చెప్పినట్లు
"కొండమీద అగ్నిరగులుతుంటే
ఉరుములపిడుగులతో తుఫాను వస్తుంటే
దీన్ని భగవంతుడి స్వరంగా గుర్తించాలి
దానర్థం మానవుల కష్టాలు కడగండ్లు
బాధలను వినేవాడు ఒకడు ఉన్నాడు".

**చీఫ్ ఎడిటర్**

# సివిల్ సర్వీసులు - రాజకీయ నాయకుల పాత్ర

ఆర్థికాభివృద్ధి రేటును త్వరతితగతిన పెంచడం ఎలా? అభివృద్ధి ఫలాలను పౌరులకు చేరవేయడం ఎలా? అనే సమస్యలు నేడు దేశానికి సవాలుగా పరిణమించాయి. అధికారులలో అవినీతి ఒక జాడ్యంగా వృద్ధిచెంది ప్రభుత్వ ని(వి)ధులకు గండికొడుతున్నది. ఇటీవల ఒక పుస్తకావిష్కరణ సభలో పలువురు పేర్కొన్నదేమంటే ప్రతి రూపాయిలోను ప్రస్తుతం బీదలకు దక్కేది కేవలం ఐదుపైసలు మాత్రమే. ఇదివరలో ఇది 15 పైసలుగా ఉండేదని రాజీవ్ గాంధీ చెప్పారు. ప్రభుత్వ విధానాలు / వ్యవస్థల నుంచి అత్యుత్తమ సేవలు పొందాలని పౌరులు ఆశిస్తారు.

విధానాల రూపకల్పనలో, క్షేత్రస్థాయి బాధ్యతలు నిర్వర్తించడంలో సివిల్ సర్వీసులు తమ ఉద్యోగులకు స్వేచ్ఛను ప్రసాదించాయి. అయితే, ఇటీవల ఈస్వేచ్ఛ సివిల్ సర్వీసు ఉద్యోగుల విధి నిర్వహణలో తీవ్ర ప్రభావం చూపుతోంది. రాజ్యాంగ సభలో అక్టోబరు 10, 1949న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ క్రింది వ్యాఖ్యలు చేశారు.

"సమర్థవంతమైన అఖిల భారత సర్వీసు ఏర్పడాలంటే, ఈ సర్వీసు ఉద్యోగులను వారి అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పనివ్వాలి. మీరు ప్రధానమంత్రి అయితే, మీకింద పనిచేసే కార్యదర్శి లేక ముఖ్య కార్యదర్శి లేక ఇతర సిబ్బందిని ఎటువంటి సంకోచానికి తావివ్వకుండా వారి వారి అభిప్రాయాలను చెప్పనివ్వాలి. అయితే వివిధ రాష్ట్రాలలో నేను గమనించిన ధోరణి ఏమంటే : 'మీరు ఉద్యోగులు మా ఆదేశాలు తప్పక మీరు అమలు చేయాలి". మీరు ప్రభుత్వం తరపున మాట్లాడకపోతే దేశ ఐక్యతకు భంగం. అఖిల భారత సర్వీసులో మీ అభిప్రాయం చెప్పే స్వేచ్ఛ లేకపోతే, మీ మాట మీద నించున్నందుకు మీకు భద్రత లేకపోతే మనం గర్వంగా భావించే పార్లమెంటు అండ ఉన్నది. అక్కడ మన హక్కులు, ప్రత్యేక సౌకర్యాలు పరిరక్షించబడతాయి. మీరు ఈమార్గాన్ని అవలంభించకపోతే, ప్రస్తుత రాజ్యాంగాన్ని అనుసరించవద్దు!!

ఇంకా ఏమన్నారంటే..

"ఏదు నా కార్యదర్శి నా అభిప్రాయాలకు విరుద్ధంగా నోట్‌లో వేరే అభిప్రాయాన్ని వెలిబుచ్చవచ్చు. నా కార్యదర్శులందరికీ ఈ స్వేచ్ఛను నేను ఇచ్చాను. మంత్రిగారికి ఆగ్రహం వస్తుందన్న కారణ: చేత మీ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చ లేకపోతే, మీరు తక్షణం ఉద్యోగం వదిలి వెళ్ళవచ్చు. నేను ఈ స్థానంలో ఇంకో కార్యదర్శిని నియమిస్తాను అని నేను వారికి చెప్పాను. నిజాయితీగా అభిప్రాయాలను వెల్లడించే వారిపై ఎపుడూ నాకు ఆగ్రహం రాదు!!. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అంటే సుమారు 1950, 1960 దశాబ్దాలలో రాజకీయ ఎగ్జిక్యూటివ్, సివిల్ సర్వీసుల మధ్య సంబంధ బాంధవ్యాలు పూర్తి నమ్మకంతో కూడుకున్నట్టివి, ఎటువంటి పక్షపాత వైఖరి లేకుండా ఉండేవి. ఈ నమ్మకం స్థానే క్రమంగా సివిల్ సర్వీసు అధికారులు వర్గాలుగా ఏర్పడడం ఈ సేవలు రాజకీయ రంగు సంతరించుకోవడం వంటి అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తద్వారా రెండు విభిన్నమైన వృత్తిపరమైన సంబంధ బాంధవ్యాలు కొత్తగా పుట్టుకొచ్చాయి. వీరిలో మొదటి వర్గానికి చెందినవారు కొంత నిజాయితీతో, ఋజువర్తఓ బాధ్యతలు నిర్వహిస్తారు. ఒక రెండో వర్గానికి చెందినవారు సివిల్ సర్వీసుల నిబంధనలు, సత్ప్రవర్తనా నియమావళి, వృత్తిపరమైన నీతికి తిలోదకాలిచ్చి రాజకీయ నాయకులను తృప్తిపరచడమే లక్ష్యంగా పనిచేసే వారు. అధికార బదలాయింపు ఒక పార్టీ నుండి మరొక పార్టీకి జరిగినపుడు రెండవ కేటగిరీకి చెందిన అధికారులు మరల విభజింపబడతారు. మొదటి వర్గానికి చెందిన అధజకారులు రాజకీయ నాయకుల సాన్నిహిత్యంతో బాధ్యతలు నిస్సందేహంగా నిర్వర్తిస్తారు. మరొక వర్గానికి చెందిన వారిని ఎవ్వరూ పట్టించుకోరు. ఈమొదటి తరగతికి చెందిన వారి సంఖ్య నానాటికీ తగ్గుతూవస్తోంది. అయితే ఈ వర్గానికి చెందిన వారికి బాధ్యతల కేటాయింపులోనూ, బదిలీల్లోనూ, వృత్తిపరమైన ఇతర అంశాలలోనూ అన్యాయం జరుగుతోందనే భావన ఉంది. ఈ సందర్భంగా అందరూ విస్మరించే ముఖ్యమైన అంశం ఏమిటంటే పౌరుల అవసరాలు! రాజకీయ నాయకులు, అధికారులు ఒకరినొకరు సంతుష్టులను చేసుకునే క్రమంలో సుపరిపాలనా విధానాలను గాలికి వదిలేస్తున్నారు.

సివిల్ సర్వీసులు సవాళ్లతో కూడిన అవకాశాలను అధికారులకు అందిస్తాయి. ఇంతటి సవాళ్ళను, క్షేత్రస్థాయి బాధ్యతల నిర్వహణలోనూ, విధానపరంగానూ అందించే సర్వీసులు బహుకొద్ది మాత్రమే. సివిల్

**బి.కె. చతుర్వేది**
కేంద్ర ప్రణాళిక సంఘం సభ్యుడు

సర్వీసులు జాతీయాభివృద్ధిలో ఉద్యోగులు ప్రముఖ పాత్ర వహించేందుకు అవకాశాన్ని కల్పిస్తాయి. సివిల్ సర్వీసుల ఉద్యోగులు తాము చేసే పని గొప్పదిగా భావించి, పూర్తిశ్రద్దతో నిర్వహించి సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొని పూర్తి సంతృప్తిని తమ బాధ్యతలను నిర్వర్తించడం ద్వారా పొందాలి.

సివిల్ సర్వీసుల్లో చేరేటపుడు ఉన్నటువంటి నిబద్ధతతో పదవి విరమణ వరకూ పనిచేయాలంటే, అఖిలభారత సివిల్ సర్వీసుల సీనియర్ అధికారులకు ప్రత్యేక బాధ్యత ఉంటుంది. సివిల్ సర్వీసుల నియమావళిని తు, తప్పకుండా పాటించినట్లయితే స్వల్పకాలిక ఇబ్బందులున్నప్పటికి అధికారులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు సిద్ధిస్తాయి. కొన్ని సందర్భాలలో చట్ట ప్రకారం బాధ్యతలు నిర్వర్తించటంలో ఉత్పన్నమయ్యే లేదా చట్టపరమైన పరిణామాలను ఎత్తిచూపడం సవాళ్లు స్వీకరించలేని ప్రవర్తనగా ఇతరులు అపార్థం చేసుకునే ప్రమాదముంది. ఒక్కోక్కసారి అధికారులనుఅ ంతగా ప్రాధాన్యంలేని విధులలో నియమించవచ్చు. కొందరు అధికారులు రాజకీయ నాయకులతో తమ పరిచయాలను పురస్కరించుకొని స్వల్పకాలిక ప్రయోజనానలు ఆశించి విధులను నిర్వర్తిస్తారు. అయితే, నియమ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించేవారికి సత్ఫలితాలను రాబట్టే వారికి కాలక్రమేణా గుర్తింపు లబించడంతో బాటు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎగబ్రాకే వీలుంటుంది. తమ సమకాలికులలో ఋజువర్తన కలిగిన సివిల్ సర్వీసు అధికారులకు మంచి గుర్తింపు లభించడంతోపాటు, తమ క్రింది స్థాయి సిబ్బంది ప్రజలు రాజకీయ పార్టీల నుంచి తగిన మన్నన లభిస్తుంది.

వృత్తి సంబంధిత ప్రవర్తనా నియమావళిని సివిల్ సర్వీసు సిబ్బంది తప్పక అనుసరించాలి. తద్వారా సుపరిపాలనా ఎజెండాను వెలుగులోనికి తేవడమే కాకుండా ఉక్కు కవచంతో పోల్చబడిన ఈ అఖిల భారత సర్వీసుల ఖ్యాతి మరింత ఇనుమడిస్తుంది. ఈ నియమావళిని అనుసరించడం ద్వారా సివిల్ సర్వీసులపై ప్రజల నమ్మకం వృద్ధిచెంది అధికారులకు ప్రజాదరణ లభిస్తుంది.

**సివిల్ సర్వీసుల నిబంధనలు**

**మొట్టమొదటి నిబంధన :** అత్యంత గరిష్ఠస్థాయిలో నిజాయితీతో కూడిన ప్రవర్తన కలిగి ఉండం. ప్రజలకు సివిల్ సర్వీసుల పట్ల అధికారుల నిజాయితీ, అవినీతికి పాల్పడలేని ప్రవర్తనపై నమ్మకం మెండు. ఉన్నతస్థాయిలోని సివిల్ సర్వీస్ అధికారుల నిజాయితీని ప్రత్యేకంగా పేర్కొనాలి. రాజకీయ నాయకులతో వ్యవహరించే సమయంలో నిజాయితీయే అధికారుల బలంకావాలి. రాజకీయ నాయకులు కూడా అట్టి అధికారులనే గౌరవిస్తారు. అవినీతి ప్రభుత్వాలు కూడా నిజాయితీ కలిగిన అధికారులనే గౌరవిస్తాయి.

**రెండవ నిబంధన :** చట్టాలను విధానాలను, నిర్ణయాలను అమలు పరచడంలో న్యాయంగా వ్యవహరించాలి. సివిల్ సర్వీసు అధికారులకు పక్షపాత రహిత, న్యాయమైన చర్యలు, పారదర్శకతతో కూడిన విధి నిర్వహణ పట్ల ప్రజలకు ఏర్పడే నమ్మకమే ప్రధాన బలం. మీ నిర్ణయాలు సరియైనవేనని, పారదర్శకతతో కూడుకున్నట్టివిగా ఉండేటందుకు సరైన ప్రయత్నాలు చేయాలి. ప్రజలకు అధికారులపట్ల ఏర్పడే నమ్మకమే బటాలియన్ల కొద్దీ పారామిలటరీ దళాల మద్దతుతో సమానం.

**మూడవ నిబంధన :** ప్రజలు మీ జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని ఆదరిస్తారు. పూర్తి విషయ పరిజ్ఞానాన్ని సముపార్జించడంతోపాటు, వివిధ అంశాలపట్ల విశ్లేషణాత్మకమైన దృష్టిని అలవర్చుకోవాలి. సమస్యల తీవ్రతను అంచనావేసి విషయాలను అమూలాగ్రంగా అర్ధంచేసుకోవాలి. సమ్యలను పరిష్కరించే క్రమంలో ప్రతి చిన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తుంది. సమస్యలను పూర్తిగా అర్ధంచేసుకొని పరిష్కారానికి తీసుకునే చర్యలు ఆచరణయోగ్యంగాను, సత్ఫలితాలను ఇచ్చేవిగాను ఉండాలి.

**నాల్గవ నిబంధన :** క్షేత్రస్థాయి విధుల నిర్వహణపై హెచ్చుసమయం కేటాయించవలసిన అవసరం ఏర్పడుతుంది. ఇది వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చేందుకు దోహదపడుతుంది. మీ లక్ష్యం ఫలితాలను రాబట్టడం, సమర్థుడైన క్షేత్రస్థాయి అధికారిగా గుర్తింపు పొందడం, ఈ క్రమంలో కొన్ని కఠిన వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. అసాధారణంగా ఆలోచించి అవినీతిపరులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. సరైన చర్యగైకొనడంలో జాప్యాన్ని వీడాలి. న్యాయ సంబద్ధమైన సరైన నిర్ణయాలు తీసుకోవాలి. కొన్ని కొన్ని బాధ్యతలు నిర్వర్తించడంలో చాలా కష్టనష్టాలను భరించవాల్సి ఉంటుంది.

**ఐదవ నిబంధన :** సుపరిపాలన పొందడం పౌరుల ప్రాథమిక హక్కు. పథకాల అమలులో, పౌరులకు సేవల అందచేతలోగల అంతరాలను గుర్తించాలి. అభివృద్ధికి ఆటంకం కలిగించే నియమ నిబంధనలను గుర్తించి ప్రభుత్వానికి సవరణలను సూచించాలి. నిబంధనలను అమలు పరచడంలో వినూత్నంగా ఆలోచించి, అత్యుత్తమ అమలు విధానాలను ఆవిష్కరించి మీజట్టు తోడ్పాటుతో వీటి అమలుకు మరింత పదును పెట్టాలి. సంకుచిత మనస్తత్వాన్ని విడనాడి కొత్త ఆలోచనలకు ఆహ్వానం పలకాలి. ప్రజాసేవలు సమర్థవంతంగా పౌరులకు అందచేసినట్లయితే, వినియోగదారులు సంతుష్టులౌతారు. ఆర్థిక వనరులను సమర్థవంతంగా నిర్వహించి, ఆర్థికాభివృద్ధిని సాధించి తద్వారా అవినీతిని గణనీయంగా తగ్గించడానికి కృషిచేయాలి.

**ఆరవ నిబంధన : నిర్ణయాలు తీసుకోవడంలో సందేహాలకు తావివ్వి, ఉద్దేశ్యపూర్వకంగా వాటిని వాయిదావేయడమంత ఘరానా మోసం మరొకటిలేదు. నిర్ణయాలను తీసుకోవడానికి సందేహించవద్దు. మీ సామర్థ్యంపై మీకు సందేహాలు ఉన్నట్లయితే, నిర్ణయాల పరిణామాలను ఎదుర్కోవడానికి మీరు సిద్ధంగా లేనట్లయితే మీరు సివిల్ సర్వీసును ఎంచుకోవద్దు.** సివిల్ సర్వీసు వృత్తి, నిర్ణయాలను తీసుకోవడం విధానాలపై మార్పులు తెలియచేయడం తద్వారా మెరుగైన నిర్ణయాలను

తీసుకోవడం చుట్టూ పరిభ్రమిస్తుంది. మీరు నిర్ణయాలను తీసుకోవడం విస్మరిస్తే దీనిని బహుశా ఎవ్వరూ గుర్తించకపోవచ్చు. మిమ్మల్ని ఎవ్వరూ శిక్షించకపోవచ్చు. అయితే, దీని ప్రభావం సుపరిపాలనపై గాఢంగా ఉంటుంది.

**ఏడవ నిబంధన :** సివిల్ సర్వీసులలో మీరు మిగతావారికి నాయకత్వం వహిస్తారు. పూర్తిబాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి లక్ష్యాలను చేరుకోవాలి. మీరు ఏ సంస్థకైతే ఆధిపత్యం వహిస్తున్నారో ఆ సంస్థ ముఖ్య సూచికలను వృద్ధిచేయుటలో తోడ్పాటునందించాలి. మీ అధికారాలను ఇతరులకు బదిలీ చేసి నాయకత్వ ప్రతిభను చాటుకోవాలి. లక్ష్యాలు చేరుకోవడంతో విఫలమైనట్లయితే, మీరు మీ క్రింది సిబ్బందిని నిందించని వారుగా మీ సంస్థ మిమ్మల్ని గుర్తించినట్లయితే అధికారుల బదలాయింపు, నాయకత్వ ప్రతిభ సాధించినట్లే! ఇటువంటి చర్యలు మీ సహుద్యోగులు, మీ క్రింది వారు మీ పట్ల గౌరవంగా మెలగడానికి దోహదం చేస్తాయి. ఇది మీ నాయకత్వ రాణింపుకు అద్భుతమైన చిట్కా వలె పనిచేస్తుంది.

**ఎనిమిదవ నిబంధన :** బీదల అవసరాలపట్ల, ముఖ్యంగా అణగారిని వర్గాలు, స్త్రీలు, ఎస్సీ/ఎస్టీలు, అల్పసంఖ్యాకవర్గాలు అవసరాలపట్ల తక్షణ: స్పందించే గుణం కలిగి ఉండాలి. ఈ వర్గాలకు మీ తోడ్పాటు అవసరం. వారికి లబ్ధికలిగించే కార్యక్రమాలు ఫలవంతంగా అమలు చేయటం వారి సంక్షేమం పట్ల శ్రద్ధ కనబరచడం ద్వారా సమాజంలో అంతరాలు తొలగించవచ్చు. ఈ వర్గాల ఉన్నతికి చేపట్టే చర్యలు సివిల్ సర్వీసుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని ప్రోది చేస్తుంది.

**తొమ్మిదవ నిబంధన :** ప్రజాసంక్షేమం రీత్యా రాజకీయ నాయకులు, సివిల్ సర్వీసు అధికారుల సంప్రదింపులతో కొన్ని విధాన నిర్ణయాలను తీసుకుంటారు. మంత్రులకు సలహాలిచ్చే క్రమంలో బాధ్యతాయుతమైన సీనియర్ సివిల్ సర్వీసు అధికారులుగా సమస్యల పరిష్కారానికి వివిధ విధాన ప్రత్యామ్నాయాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న విధానం రాజకీయ అత్యవసరాల దృష్ట్యా స్వల్పకాలిక ఫలితాలను దృష్టిలో ఉంచుకొని అమలు చేయాలను కుంటోందా లేదా దీర్ఘకాలిక జాతీయ ప్రయోజనాలకు తిలోదకాలిస్తోందా వంటి విషయాలను పరిశీలించాలి. మీ అభిప్రాయాలను స్పష్టంగా, సహేతుకంగా తెలియచేయాలి. మీరు ఎంచుకున్న విధాన ప్రత్యామ్నాయం ఎందుకు సరైనదో, విధాన లక్ష్యాలను చేరుకోవడంలో ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియచేయాలి.

సలహా ఇచ్చే క్రమంలో, మంత్రులు మన సలహా వినాలని ఆశించవద్దు. సరిగ్గా సరిపోయే చర్యలను సూచించండి. పోను పోను మిమ్మల్ని మీతోటివారు రాజకీయ నాయకులు గౌరవిస్తారు.

**పదవ నిబంధన :** బహిరంగ చర్చల్లో పాల్గొన్నపుడు ప్రభుత్వ విధానాలను విమర్శించకూడదు. సివిల్ సర్వీసు అధికారిగా ప్రభుత్వానికి చేయూతనిచ్చి తన విధానాలను సమర్థించుకునే అవకాశం ప్రభుత్వానికి ఇవ్వాలి. ప్రభుత్వాన్నీ మిమ్మల్ని మీరూ కించపరచుకోవద్దు. అంశం నిజంగా తీవ్రమైనదే అయినపుడు, వీరు ప్రభుత్వ విధానాలను అనుసరించి విధి నిర్వర్తించలేనపుడు మీ ఉద్యోగాన్ని వదిలివేసి వేరే కొలువు వెతుక్కోవడం ఉత్తమం.

**పదకొండవ నిబంధన :** ఇతరులతో మెలగడానికి కావాల్సిన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి. ఆధునిక యుగంలో వివిధ సంస్థల విస్తృతి, ప్రైవేటు రంగం, విస్తరణ, సాంకేతిక అభివృద్ధి రీత్యా వివిధ రంగాలలోని వ్యక్తులతో మెలగడానికి కావాల్సిన మానవ సంబంధాలు మెరుగు పరచుకోవాలి. తద్వారా క్లిష్టమైన అంశాలను పరిష్కరించేందుకు కావాల్సిన సామార్థ్యం మెరుగు అవుతుంది.

**పన్నెండవ నిబంధన :** సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకొని సుపరిపాలన ప్రజలకు అందేటట్లు చూడాలి. తద్వారా జాప్యాన్ని తగ్గించి సేవలు సమర్థవంతంగా ప్రజలకు చేరేటట్లు చూడాలి. అవినీతిని గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి. ఈ కారణంగా ఈ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, దీనిశక్తి అధికారులకు తెలిసుండాలి. అధికార విధానాలు సరళతరం చేయడం ద్వారా సుపరిపాలనను ప్రోత్సహించాలి.

**పదవమూడవ నిబంధన :** మీ మంత్రిత్వ శాఖ ఉద్దేశ్యాన్ని ఏ అంశం మీదైనా ప్రతిఫలించేటపుడు ముందుగా కసరత్తు చేసి అంశంమీద పరిజ్ఞానం సాధించాలి. సంక్షిప్తంగా, సూటిగా మీ అభిప్రాయాన్ని చెప్పాలి. తక్షణ సమస్యలను అవగాహన చేసుకొని వివిధమంత్రిత్వశాఖల వేదికలపై సమస్యల పరిష్కారానికి మీరవలంబించే విధానాన్ని తెలియచేయాలి.

**పదునాలుగవ నిబంధన :** సందర్శకుల అభిప్రాయాలను శ్రద్ధగా ఓపికతో వినే నైపుణ్యం కలిగి ఉండాలి. క్షేత్రస్థాయిలో ఎ న్నో సమస్యల గురించి అభిప్రాయాలను ఈ విధంగా సేకరించవచ్చును. సమస్యల పరిష్కారానికి వివిధ విధానాలను ఈ పద్ధతిలో సేకరించవచ్చును. ఏదేని విషయాన్ని గ్రహించడానికి ఈవిధానం అత్యుత్తమం.

**పదిహేనవ నిబంధన :** విధాన లక్ష్యాలకనుగుణంగా అందరి ఆమోదంతో ఏకాభిప్రాయాన్ని సాధించాలి. ఈ క్రమంలో సాంకేతిక, సామాజిక రాజకీయ కోణాల నుంచి సమస్యను అంచనా వేయాలి. వివిధ అభిప్రాయాలను, వివిధ విధానాలను సంకలనం చేయుటకు సీనియర్ విధాన నిర్ణేతలుగా ఈ నైపుణ్యం అత్యంత కీలకం. విధానాల ఫలవంతమైన అమలుకు కఠిన నిర్ణయాలు తీసుకవడానికి మొహమాటపడకూడదు.

**పదహారవ నిబంధన :** వాస్తవ పరిస్థితులను, విధానాలను పూర్తి వివేకంతో వివేచనతో అంచనావేసి ఉపయోగకరమైన వాటిని అమలు చేయాలి. విధానాలు అమలు చేసే ప్రాంతాల ప్రజల నుంచి ప్రతి పాదిత విధానాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు మార్చుకునే వెసులుబాటు ఉండాలి.

**పదిహేడవ నిబంధన :** సవాళ్లతో కూడిన విధులను నిర్వర్తించడానికి ఉద్యుక్తులవ్వాలి. వాటి నుంచి తప్పించుకోరాదు. ఈ విధులు నిర్వర్తించడంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ నిర్ణయాలు అమలు విజయవంతం కాకపోయే ప్రమాదం ఉంటుంది. సవాళ్లతో కూడిన విధుల నిర్వహణలో విజయం చేకూరాలంటే కష్టపడి పనిచేయడంతోపాటు, సంబంధిత ప్రజలు సమిష్టిగా కృషిచేయాలి. తద్వారా కష్టతరమైన పనులు సాధించడంలో మీ సామర్థ్యం బయటపడుతుంది.

**పద్దెనిమిదవ నిబంధన :** ఎటువంటి సవాళ్ళెదురైనప్పటికీ, మీ నియమ నిబంధనలకు, నమ్మకానికి పూర్తిగా కట్టుబడి ఉండాలి. మీరు నియంత్రణ ఎట్టి పరిస్థితులలోనూ కోల్పోవద్దు. అధికార విధుల నిర్వహణలో సవాళ్ళు రకరకాలుగా ఉంటాయి. వివిధ వర్గాల ప్రజలు, స్వార్థపూరిత సంస్థల నుంచి సవాళ్లు ఎదురౌతాయి. అన్ని అంశాలను సానుకూలంగా సమదృష్టితో పరిశీలించినపుడే సవాళ్లు అధిగమించవచ్చును.

**19వ నిబంధన :** సివిల్ సర్వీసు అధికారులు ప్రభుత్వానికి జవాబుదారీ. ప్రజలకు కూడా వీరు జవాబుదారీతనం వహించవలసి ఉంటుంది. ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల పరంగా మీరు సాధించవలసిన లక్ష్యాలను గుర్తించాలి. ప్రజల అవసరాలను ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానించాలి.

పాలనావిధానాలను మెరుగుపరచడంలో రాజకీయ నాయకులకు, సివిల్ సర్వీసు అధికారులకు ఉండేది. సాపేక్ష బాధ్యత మాత్రమే. నొక్కి చెప్పేదేమంటే ప్రజాపాలనను పటిష్టపరచాలన్నా లేక సుపరిపాలన అందించాలన్నా సివిల్ సర్వీసు అధికారుల బాధ్యత ముఖ్యమైనది. ఈ విధానాల రూపకల్పనలోనూ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే క్రమంలోను రాజకీయ నాయకులు, అధికారుల మధ్యగల సంబంధాల స్వభావాన్ని స్పష్టంగా అర్థంచేసుకునే వీలుంటుంది. సేవలు పొందే క్రమంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను, విచ్చలవిడి అవినీతిని పరిగణనలోనికి తీసుకోవాలి.

**ప్రత్యేకంగా ఈ క్రింది అంశాలపై దృష్టిసారించాలి:**

1. పాలనా వ్యవస్థలోనూ, ప్రజాసేవల చేరివేతలోనూ అవినీతి వెళ్లూనుకుంది. ముందుగా అవినీతికి పాల్పడే అవకాశాలను తగ్గించివేయాలి. ప్రజాసేవల చేరివేతలో అవలంబించే విధానాలు సరళంగా ఉండాలి. ఈ క్రమంలో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వినియోగించి, నిర్ణయాలు తీసుకునే విధానంలో పారదర్శకత పాటించాలి. అవినీతికి పాల్పడే వారిని తక్షణం గుర్తించి వెంటనే శిక్షించాలి.
2. రాజ్యాంగంలోని ఆర్టికల్ 312 ద్వారా అఖిల భారత సేవలు ఉద్భవించాయి. రాజకీయ నాయకుల పరిపాలనలోగల ప్రభుత్వాల విధానాలను సివిల్ సర్వీసు అధికారులు రూపొందించాలి. కొన్ని నిబంధనలు వీరికి కొన్ని బాధ్యతలను ఆపాదించాయి. వీరు ఇట్టి నిబంధనలను అమలు చేసే క్రమంలో స్వేచ్ఛగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.
3. విధానాల రూపకల్పనలో సివిల్ సర్వీసు అధికారి తమ అభిప్రాయాలను స్పష్టంగా రాతపూర్వకంగా పేర్కొనాలి. ఏదైనా ప్రభుత్వ విధానం ప్రజలకు హానికలిగించేటట్లయితే, అధికారులు వారి వారి విశ్లేషణను రాతపూర్వకంగా నమోదు చేయాలి. మీ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియచేసి, సమస్య పూర్వాపరాలను మదింపు చేసి అన్ని విధాలా ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటే దానిని పూర్తి సంకల్పంతో అమలు చేయాలి. నిర్ణయాధికారాలలో పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్నప్పటికి, ప్రభుత్వ నిర్ణయాలను తగిన కారణం లేకుండా వ్యతిరేకించకూడదు. అట్టి పరిస్థితులు వస్తే అధికారులు తమ పదవిని విడచిపెట్టి వేరే పని వెదుక్కోవాల్సి ఉంటుంది.
4. అవినీతి కారణంగా డబ్బుకి ఆశపడి కొందరు మంత్రులు, సివిల్ సర్వీసు అధికారులు తమ క్రింది సిబ్బందిని అక్రమాలు చేయుటకు ప్రోత్సహించే క్లిష్టమైన పరిస్థితులు సివిల్ సర్వీసు అధికారులు ఎదుర్కొనే ప్రమాదం వుంది. మాఫియా హస్తం వలన ఇటువంటి సందర్భాలు ఏర్పడవచ్చు. సివిల్ సర్వీసు అధికారులు చేపట్టే చర్యలపై స్పష్టమైన అవగాహన ఉండాలి. చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహించే ఉత్తర్వులను పక్కనపెట్టాలి. క్రమ అధికారిక ఉత్తుర్వులపై తమ నిరసన సహేతుకంగా తెలియ చేయాలి. వత్తిడి కారణంగా ఉత్తర్వులను అమలు చేయాల్సి వస్తే అమలు చేయాలి. తద్వారా తమ భవిష్యత్తుకు హాని కలిగే ప్రమాదముంది. అయితే కాలక్రమేణా తమ సహోద్యోగులు మిమ్మల్ని గౌరవిస్తారు. కొన్ని సందర్భాలలో సహోద్యోగులు, తమపై ఉద్యోగులు మీ ఉద్యోగ జీవితానికి కలిగిన ప్రమాదం బారి నుంచి మిమ్మల్ని రక్షించే వీలుంటుంది. విజయం విలువ దానిదే. ఇది అబద్దాలు, అసమానతలు, రట్టవ్యతిరేక కార్యకలాపాల ద్వారా సమకూరరాదు.
5. రాజకీయ నాయకులు శాసనభకు జవాదారీతనం వహిస్తారు. అంతేకాక ఎలా పాలనను పటిష్ఠం చేయాలి అనే అంశంపై దృష్టిపెట్టాలి. పైన పేర్కొన్న నిబంధనలు అమలుకావాలంటే బలమైన రాజకీయ ఏకాభిప్రాయం కావాలి. దేశవ్యాప్తంగా దీనిపై చర్చించి 60 ఏళ్ళ క్రితం సర్దార్ పటేల్ ఇచ్చిన సలహాను అనుసరించి చర్యలు చేపట్టాలి.

*అనువాదం : డి. రామ మోహన్*

# ప్రపంచీకరణ యుగంలో పరిపాలన

ప్రపంచవ్యాప్త ఆర్థిక క్షోభం వెనువెంట వచ్చిన పరిణామాలను బట్టి ప్రపంచ దేశాలకు ఒక విషయం అర్థమైంది. ప్రపంచంలో ఆర్థిక, ఉత్పత్తి సేవా విపణిలలోని మార్పుల వల్ల మున్నెన్నడు లేని అధిక పరిమాణంలో తమపై ప్రభావం పడుతుందని అన్ని ప్రభుత్వాలు గ్రహించాయి. సంక్షోభ పరిష్కారానికి జి-20వంటి అంతర్జాతీయ వేదికలపై చర్చలు జరిపి పరస్పర సమన్వయంతో ప్రయత్నాలు చేశాయి. ఈ యత్నాల వల్ల ఫలితం ఎలా వున్నప్పటికీ వర్ధమాన దేశాల పాలనావ్యవస్థలు సమూలంగా మారాయి. ప్రపంచమంతటాగల నిబంధనలు, ప్రమాణాలు దేశీయ నియంత్రణకు విస్తరించాయి.

ప్రపంచీకరణ ప్రక్రియ ముఖ్యంగా రెండు కారణాలతో వేగం పుంజుకుంది. ప్రపంచదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులకు గల హద్దులు కుదించుకుపోవటం ఒక కారణం కాగా సాంకేతిక పరిజ్ఞాన సత్వర వృద్ధితో ప్రపంచవ్యాప్తంగా సేవల లభ్యత సుసాధ్యం కావడం రెండవ కారణం. అంతర్జాతీయ వాణిజ్యాన్ని పెంపొందించి దేశీయ మార్కెట్లలోకి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించాలనే ప్రభుత్వ ప్రయత్నాల వలన ఈ మార్పుచోటు చేసుకుంది. తత్ఫలితంగా పెట్టుబడులకు మూలధనం తరలిరావడమే కాక మదుపుదారుల ఆధిపత్యం సహజంగానే పెరిగింది. గట్టిగా వ్యవహరిస్తే మదుపుదారులు మరో సానుకూల వాతావరణ ప్రాంతానికి తరలిపోతారనే భయంతో ప్రభుత్వాలు మెత్తబడ్డాయి. వాణిజ్యం - పెట్టుబడులపై ఆంక్షలను సాధ్యమైన మేర సడలించాయి.

తమ ఆర్థిక వ్యవస్థలలోనికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా ప్రపంచవ్యాప్త నిబంధనలకు అనుగుణంగా తమ నిబంధనలను మలచుకుంటున్నాయి. కొన్ని సందర్భాలలో తొలగిస్తున్నాయి. ఒక్కోసారి ప్రభుత్వాలు పోటీ పోటీగా చేపట్టే ఈ ప్రక్రియ వల్ల స్వదేశీ ఉత్పత్తిదారులు లేదా వినియోగదారుల ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది.


డా. బిజుపాల్ అబ్రహాం

ఆచార్యుడు, పబ్లిక్ పాలసీ, ఐఐఎం, కోలకటా


వీటితోపాటు ప్రపంచీకరణ దుష్ఫలితాలను తోడుతెచ్చింది వాతావరణ కాలుష్యం, పర్యావరణ క్షీణతల ప్రభావం దేశాల ఎల్లలు దాటి వెళ్ళింది. ఇతర దేశాల చర్యల వల్ల నూతన వ్యాధుల సత్వర వ్యాప్తి జరుగుతుంది. ఈ విధమైన ప్రపంచవ్యాప్త సమస్యలకు ప్రపంచవ్యాప్త పరిష్కారాలు అవసరమవుతాయి. ఇటువంటి పరిష్కారాలకు ప్రపంచస్థాయి విధానాల పొందిక అవసరమవుతుంది.

**సామరస్య కల్పన - ప్రభావం**

ప్రపంచ వ్యాప్త నిబంధనల కట్టడి కొత్తగా ఊడిపడింది కాదు. కానీ ఇటీవల దాని వర్తింపు పరిధి గణనీయంగా విస్తరించింది. వాణిజ్యం, పెట్టుబడి, బ్యాంకింగు, పర్యావరణం, ఆరోగ్యం, మేథోపరమైన ఆస్తిహక్కుల వంటి విభిన్న రంగాలలో అమలులో వున్న ప్రపంచ ప్రమాణాలకు విదేశీయంగా ఆమోదం లభించింది. దీనివల్ల లాభాలతోపాటు నష్టాలు కూడా వున్నాయి. స్వదేశీ సంస్థలు విదేశీ మార్కెట్ల ప్రమాణాలను చేరుకోలేకపోతాయి. స్వదేశీ మార్కెట్లలో పోటీ పెరుగుతుంది. కొన్నిసార్లు ధరలు పెరిగి దేశీయ వినియోగదారులకు నిత్యావసర ఉత్పత్తులు అందుబాటు కుంగుతుంది. ఈ రకంగా ఆంక్షల

ప్రపంచీకరణ ప్రపంచవ్యాప్త పాలనా వ్యవస్థలపై అదనపు బాధ్యతలను మోపుతుంది. వర్థమాన దేశాల పాలకులకు ద్విముఖ సవాలు ఎదురవుతుంది. తమకు అనుగుణంగా ప్రపంచ నిబంధనలను ఎలా మలచుకోవాలో వారు అర్థం చేసుకోవాలి. కొన్ని సంక్షేమ చర్యలకు గండికొట్టే నిబంధనలను తట్టుకుని నిలిచి పనిచేస్తే పాలనా యంత్రాంగాలను అభివృద్ధి పరచుకోవాలి.

ప్రచ్ఛన్నయుద్ధానంతరం నిబంధనల సామరస్య కల్పన మరింత పెరుగుతోంది. తూర్పు బ్లాకు కూలిపోయి అంతవరకు కట్టుదిట్టమైన రక్షణలో వున్న ఆర్థిక వ్యవస్థను తెరుచుకోవడంతో ప్రపంచ వ్యాప్త వాణిజ్యం, పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. దానితోపాటుగా వాణిజ్యాన్ని, పర్యావరణ, ఆర్థిక నియమ నిబంధలను రూపొందించే బహుముఖ సంస్థల పాత్రకు కూడా గణనీయమైన ప్రాధాన్యత ఏర్పడింది. 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటు ఈ దిశగా జరిగిన ప్రధాన పరిణామంగా మైలురాయిగా గణించాలి. ఈ ఏర్పాటుతో అంతరకు తయారీ వస్తువుల వాణిజ్య పరిమితులపై పనిచేస్తున్న గ్యాట్ పరిధి మథోపరమైన ఆస్తిహక్కులు, పెట్టుబడుల వంటి రంగాలకు సంబంధించి ప్రపంచ దేశాలలోని సేవలు, నిబంధనలకు వర్తించేవిధంగా విస్తరించి బహుముఖ వాణిజ్య సంస్థగా రూపుదాల్చింది. మేథోపరమైన ఆస్తి హక్కుల ఒప్పందానికి చెందిన వాణిజ్య సంబంధిత అంశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలలోని మథోపర ఆస్తిహక్కు రక్షణకు కనీస ప్రమాణాలను నిర్దేశించాయి. అలాగే పెట్టుబడి చర్యలకు సంబంధించి వాణిజ్య ఒప్పందం (ట్రిమ్స్) కింద ప్రపంచ వాణిజ్య సంస్థ సభ్యదేశాలు తమ నిబంధనలను సరళతరం చేసి విదేశీసంస్థల పెట్టుబడులకు మార్గాన్ని సరళతరం చేయాల్సి వచ్చింది.

అంతేకాక కార్మిక, పర్యావరణ విధానాలను ఒకేవిధంగా తీర్చి దిద్దాల్సిన ఆవశ్యకత మరింతగా ఏర్పడింది. వర్థమాన దేశాలు విజయవంతంగా నిరోధించగలిగినా అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలలో కనీస పర్యావరణ ప్రమాణాలు కార్మిక ప్రమాణాలు చొప్పించే ప్రయత్నం జరిగింది. పర్యావరణ రంగంలో క్యోటో ప్రోటోకాల్ ఉద్గారాల తగ్గింపుకు గట్టి యత్నం చేసింది. వర్థమాన దేశాలు ఈ నిబంధనలను పాటించవలసిన అవసరం లేకపోయినా భారత్ వంటి దేశాలు తమకు తాముగా హరిత గృహవాయు ఉద్గారాల నియంత్రణకు లక్ష్యాలు నిర్దేశించుకున్నాయి.

విధానాల సామరస్యతతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం, పెట్టుబడులు పెరిగాయి. పర్యావరణ పరిరక్షణ వంటి సమస్యల పరిష్కారంలో సమన్వయ చర్యలు పెంపొందాయి. ఇందుకు సందేహం లేదు. కానీ సామరస్య కల్పనకు ప్రమాణ పరిమితులు విధింపు ప్రక్రియను నిర్ణయించటం పట్ల, సామరస్య ప్రభావం పట్ల కూడా తీవ్ర ఆందోళన కల్గించే విషయాలు వున్నాయి. జాతీయ చట్టం రూపొందించిన ప్రక్రియ వేరుగా వుంటుంది. ప్రపంచ వ్యాప్త ఒప్పందాల ప్రక్రియను అనుసరించే పద్ధతి పూర్తి విరుద్ధం. దేశీయ చట్టాన్ని రూపకల్పన సందర్భంగా జరిగే సవివరమైన చర్చలు సునిశిత పరిశీలన అంతర్జాతీయ సంస్థల వేదికపై ప్రభుత్వ ప్రతినిధుల సంప్రదింపుల ద్వారా జరిగే ఒప్పందాల ప్రక్రియలో తరచు కనుపించవు.

భారత్‌తో సహా చాలా దేశాలలో ప్రభుత్వం సంప్రదింపులు జరిపి సంతకంచేసిన అంతర్జాతీయ ఒప్పందాలు అమలుకు రావడానికి ముందు ఆయా దేశ చట్ట సభల అనుమతి పొదనవసరం వుండదు. ఇటువంటి సందర్భాలలో ఆ ఒప్పందాలు వాస్తవానికి ఏ మేరకు సబబుగా వుంటాయనే అంశంపై మీమాంస ఏర్పడుతుంది.

కొన్ని అంతర్జాతీయ ఒప్పందాల కారణంగా దేశీయంగా సంక్షేమ పథకాలకు గండి ఏర్పడుతుంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవటం ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలకు చిక్కుముడిగా మారుతుంది. ఇందుకు మేథోపర ఆస్తి హక్కుల ఒప్పందాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ ఒప్పందం కింద జాతీయంగా అత్యవసర ఆరోగ్య పరిస్థితులలో పేటెంటు నిబంధనలను పక్కనపెట్టి ఔషధాలను పొందే వెసులుబాటు వున్నప్పటికి ఈ చర్యల వల్ల ఇతర దేశాలు కక్షసాధింపు ఆంక్షలు విధించే ప్రమాదం లేకపోలేదు. అందుచేత ఆచితూచి వ్యవహరించాల్సి వుంటుంది. ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాలలోనికి మరిన్ని దేశాలు ప్రవేశిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అవి పర్యావరణ, కార్మిక ప్రమాణాల రంగంలో దేశీ పరిశ్రమ, కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలిగే రాయితీలు ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

**పాలనాపర సామర్థ్యాలు - సంస్కరణలు**

వర్థమాన దేశాలలో ప్రపంచవ్యాప్త సరళీకరణకు అనువుగా నిబంధనల ఏర్పాటు ఒక సవాలు కాగా నూతన సవాళ్ళను తట్టుకుని నిలువగల పాలనా సామర్థ్యాల పెంపుదల మరోసవాలు. పాలనాయంత్రాంగాలకు సామర్థ్యనిర్మాణం, మెరుగైన నాలెడ్జి, యాజమన్యాం స్థానిక సమస్యల పట్ల ప్రతిస్పందన తక్షణావసరాలు.

టెక్నాలజీ సత్వరాభివృద్ధితో సమంగా ప్రభుత్వాల సామర్థ్యం పెరగాలి. నూతన పోకడలను అవి చకచకా అర్థంచేసుకోవాలి. దుష్పరిణామాలను అరికట్టి ప్రజా ప్రయోజనాలకు తగినట్లు వాటిని మలుచుకునే చర్యలు చేపట్టాలి. తరచు ఈ విషయంలో అవి వెనుకబడివుంటాయి. వేగవంతమైన టెక్నాలజీ పరిణామాలవల్ల ఒక వంక మేలు మరో వంక కొంత కీడు జరిగే అవకాశం వుంది. ఈ పరిణామాలు జీవనోపాధి రంగంలో వ్యాధులుచికిత్సకు విప్లవాత్మకమైన అవకాశాలు కల్పిస్తాయి. మరో వంక సమాజం వీటిని వ్యతిరేకించ వచ్చు. అలాగే కమ్యూనికేషన్ల రంగంలో సమాచారం నాటకీయంగా

క్షణాల్లో చేరుతుంది. కానీ ప్రైవసీ దెబ్బతిన్నవచ్చు. ఇంధన టెక్నాలజీలో షేల్ గ్యాస్ కోసం చేపట్టే హైడ్రాలిక్ విధానంతో ప్రాథమిక ఇంధన వనరులకు చమురుకు బదులుగా ప్రత్యామ్నాయాలు లభిస్తాయి. కానీ పర్యావరణ కాలుష్యం ఏర్పడే ముప్పు వుంటుంది. ఈ విధమైన ప్రతికూల ప్రభావాలపట్ల ప్రభుత్వాలు అప్రమత్తం కావాలి. వాటిని అరికట్టే చర్యలు చేపట్టాలి. అందుకు యంత్రాంగాల ఏర్పాటు జరగాలి. తగిన విధానాలు రూపొందించాలి. ఈ స్పందనలను జాతీయ స్థాయిలో కాక అంతర్జాతీయ స్థాయిలో సమన్వయ పరచాలి. సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి దీటుగా నియంత్రణలు కలసి నడవాలి. అప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయి. ఇందుకు పాలనా వ్యవస్థలో మెరుగైన సామర్థ్యాల అభివృద్ధి అవసరం. నిబంధనల తయారీలో ప్రపంచవ్యాప్త సంప్రదింపులలోపాల్గొనే ప్రభుత్వ నిధిఉలలో టెక్నాలజీ పరిణామాలు వాటి ఫలితాల పట్ల మంచి అవగాహన మరింత ఆవశ్యకం.

**ముందస్తు అంచనాలు**

టెక్నాలజీ పరిణామాల మదింపు సంస్థలు లేకపోలేదు. కానీ సాంకేతిక పరిజ్ఞాన నిబంధనలపై పనిచేసే వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం కొరవడింది. ముందస్తు అంచనాలు నిబంధనల మధ్య మరింత సమన్వయం అవసరం. అప్పుడు టెక్నాలజీ పరిణామాలు, నిబంధనలు జతకలిపి నడుస్తాయి. ఫలితంగా మదుపుదారులు, వినియోగదారు ఇరువురికి మరింత స్థిరమైన సరళీకరణ వాతావరణం ఏర్పడుతుంది. ఈ సమన్వయానికి పెద్దగా పాలనాపరమైన సంస్కరణగానీ, ప్రస్తుత వ్యవస్థలో మౌలిక మార్పులు గానీ అవసరం లేదు. ఇరు రంగాలలో పనిచేస్తున్న సివిల్ సర్వెంట్లు, సాంకేతిక పరిజ్ఞాన సంస్థలతో కూడిన సంయుక్త బృందాల సహకారంతో ఇది సాధ్యమవుతుంది. వివిధ శాఖలలోని శాస్త్రవేత్తలు, నిర్ణీత వ్యవధిపై నిబంధనల రూపకల్పనలో అధికారులకు సహకరించాలి. అలాగే దేశంలో విదేశాలలో సాంకేతిక పరిజ్ఞాన సంస్థలలో వున్న వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నిత్యం అప్రమత్తంగా వుండాలి. నిబంధనలపై ప్రభావం చూపే టెక్నాలజీ పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.

విజ్ఞాన యాజమాన్యం శ్రద్ధపెట్టవలసిన మరో రంగం. గతంలో టెక్నాలజీ అభివృద్ధి ఇంతటి వేగంతో జరగని రోజులలోపరిణామాల ప్రభావాన్ని నిపుణులను అడిగి తెలుసుకుని వీటివల్ల కలిగే దుష్ప్రభావాన్ని కనీసస్థాయికి పరిమితం చేసేందుకు తగిన విధాన మార్పులు జరిగేవి. ప్రస్తుత కాలంలో మార్పులకు సకాల స్పందన అత్యంత కీలకం. తగిన సమాచారంతోనే సత్వర స్పందన సాధ్యం అవుతుంది. ఇక్కడ విజ్ఞాన యాజమాన్య వ్యవస్థలు కీలకపాత్ర వహిస్తాయి. అవసరమైన సమాచారాన్ని పాలకుల చేతికి చేరవేసే ఏకైక సాధనాలుగా పనిచేస్తాయి. ప్రత్యేకించిన అంశంపై ఆయా సంస్థల్లో వివిధ స్థాయిలలో అంతర్గతంగా వున్న విజ్ఞానాన్ని వెతికి పట్టుకుని సమస్యలను పరిష్కార మార్గాన్ని సూచించే సమర్థసాధనాలుగా వుంటాయి. కానీ తరచు ఈప్రత్యేక విజ్ఞానం ఒక ప్రత్యేక అధికారి లేదా ప్రభుత్వ శాఖ వద్ద నిక్షిప్తమై నిలిచి వుంటుంది. ఇతర శాఖలకు ఉపయోగకరమైన ఆ సమాచారం వాటి చెంతకు చేరదు. కానీ భారీ కార్పొరేటు సంస్థలు, కొన్ని విదేశీ ప్రభుత్వాలు కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా సంస్థాగత విజ్ఞానాన్ని చేజిక్కించుకొని అవసరమైన వారికి చేరవేసే అత్యంత సమర్థ యాజమాన్య సాధనాలను అభివృద్ధి పరచాయి. పాలకుల వద్ద గల అపురూప విజ్ఞానాన్ని అనుభవాన్ని పంచుకునేందుకు ప్రోత్సహించాలి. సమాచారాన్ని క్రోడీకరించి పదిలపరచి వ్యవస్థలోని ఇతరులకు అందుబాటులో వుండే ఏర్పాటు చేయాలి. నిపుణులకు లభ్యపరచి సమస్యల పరిష్కాంలో మార్గదర్శంగా వుంచాలి.

నిబంధనలు మరింత ప్రామాణికంగా, ప్రపంచీకరణ దిశగా సాగుతున్నప్పటికి ఫలితం ఒకే విధంగా వుంటుందని చెప్పజాలం. అవి భిన్న భాగస్వాములపై విభిన్న ప్రభావాన్ని చూపుతాయి. షేల్ గ్యాస్ కోసం చేపట్టే హైడ్రాలిక్ ఫ్రాంకింగ్ వల్ల ఒక ప్రాంతంలోని భగర్భ జలాలు తరిగిపోవచ్చు. వాణిజ్య ఆంక్షలు తగ్గింపుతో ఒక ప్రాంతంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు నష్టం. మరో వంక సేవరంగ సంస్థలకు లాభం కలుగవచ్చు అలాగే కఠినమైన పర్యావరణ ప్రమాణాలు కాలుష్యంతో కూడిన అధిక పారిశ్రామిక ప్రాంతాలకు మేలు చేస్తే పరిశ్రమలు లేని ప్రాంతాలలో పెట్టుబడులకు అవరోధం ఏర్పడవచ్చు. అంటే అన్ని పరిస్థితులకు ఒకేవిధమైన నిబంధన ఏర్పాటు పనిచేయదు. అందుచేత ఒకే గాటన కాక నిబంధనలు ఏర్పాటు చేసి వాటిని అనువైన పద్ధతిలో అమలు చేసుకునే వెసులుబాటు కల్పించాలి. జాతీయ స్థాయిలో విధానాన్ని రూపొందించి అమలులో రాష్ట్రాలకు స్వేచ్ఛనివ్వాలి. నానాటికీ జోరందుకుంటున్న ప్రపంచీకరణ వేగం ప్రభుత్వాలకు భారీ సవాళ్ళను కల్పించింది. ముమ్ముందు ఇంతకు మించిన మరిన్ని సవాళ్ళు ఎదరౌతాయి. టెక్నాలజీ పరిణామాలు, ప్రపంచీకరణ, పెట్టుబడులకు ఆంక్షల తగ్గింపు వంటి చర్యల వల్ల అంతర్జాతీయ నిబంధనలకు అనువుగా జాతీయ నిబంధనలు మలుచుకోవాల్సిన ఒత్తిడి పెరుగుతుంది. ఈ ప్రక్రియ మరింత వేగంగా కూడా జరగవలసి వుటుంది. ఫలితంగా వచ్చే పరిణామాలకు ధీటుగా పాలనావ్యవస్థలు సమర్థంగా సర్వసన్నద్ధం కావాలి. అప్పుడే ఈ సామరస్యతకు అర్థం – పరమార్థం ఏర్పడుతుంది. ప్రతికూల ప్రభావాలపై సానుకూల ఫలితాలు విజయం సాధిస్తాయి. ప్రజాసంక్షేమం చిగురులు వేస్తుంది.

***అనువాదం: పి. పార్వతీ ప్రసాద్***

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా...

# ఆధునిక తెలుగు సాహిత్యం - మహిళాభ్యుదయం : ఒక పరిశీలన

ఆధునిక తెలుగు సాహిత్యంలో సంఘసంస్కరణ, ఆత్మాభిమానం, అస్తిత్వ ప్రకటన మొదయిలన అంశాలు ప్రధానంగా చోటు చేసుకున్నాయి. ప్రాచీన తెలుగుసాహిత్యంలో పురాణేతిహాసాలు, కావ్య ప్రబంధాలు ప్రధాన ప్రక్రియలు. మానవ సంబంధాల వ్యాఖ్యాన చరిత్రగా తెలుగులో లిఖిత సాహిత్య చరిత్ర 10 వ శతాబ్ది నాటి మహాభారత రచనతో ప్రారంభమయింది. కనుక స్త్రీ నిరసనల ప్రతిఘటనల చరిత్రకు సంబంధించిన విషయాలు కూడా ఆ కాలం నుంచి మాత్రమే లభిస్తాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళల అభివృద్ధి, సాధికారత నేపథ్య అంశాలు తెలుగు సాహిత్యం మీద ప్రభావాన్ని చూపాయి. కార్యాచరణతో కూడిన చైతన్యం, లక్ష్య ప్రకటనలో నిర్దిష్టత, లక్ష్య సాధనకు అవసరమయిన సిద్ధాంత భూమికల మీద రచయిత్రులు సాహిత్యాన్ని తీసుకొచ్చారు. సాంకేతికంగా, వైజ్ఞానికంగా పురోభివృద్ధి చెందుతున్న కాలంలో సాహిత్యంతో అనుభూతులే కాకుండా అవసరాలు కూడా పెనవేసుకున్నాయి. చరిత్ర, సమకాలీనత, సామాజికత ఇతివృత్తాలయ్యాయి. సంస్కరణ ఉద్యమంతో పాటే ఆధునిక సాహిత్యం ఆవిర్భవించిది. సంస్కరణోద్యమ ఆశయాలు, లక్ష్యాల ప్రచారానికి సాధనంగా అభివృద్ధి చెందింది. మహిళ సంస్కరణోద్యమాన్ని జగద్వితం చేసిన కందుకూరి వీరేశలింగం 1911లో మరణించారు. ఆయన ప్రోత్సహించిన స్త్రీ విద్యయే స్త్రీలను సామాజిక రంగంలోకి తీసుకొచ్చింది. స్త్రీ విద్య ఉద్యమం, స్త్రీ పునర్వివాహ ఉద్యమం కంటే విస్తృత ప్రజామోదం పొందింది. పురుషస్వామ్య సమాజంలో స్త్రీలు బాల్య వివాహాలకు, అవిద్యకు, సహగమనాలకు నిర్బంధ వైధవ్యాలకు గురి అవుతూ దుర్భరమైన జీవితాలను గడుపుతుంటే ఆ పరిస్థితిని ప్రక్షాళన చేయడానికి పూనుకున్నారు.

**డా. జర్రా అప్పారావు,** అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఆంధ్రవిశ్వ కళాపరిషత్, విశాఖపట్నం

International Women's Day

కట్టమంచి రామలింగారెడ్డి ఆధునిక యుగప్రారంభములో(1899) ''ముసలమ్మ మరణం'' ఖండకావ్యం రాశారు. ఇది జాతి కోసం సమిష్టి బాధ్యతను వహించాల్సిన అవసరాన్ని, పరోక్షంగా స్వాతంత్రోద్యమంలో ప్రజల్ని భాగస్వాముల్ని చేసే ప్రయత్నంగా వచ్చిన ఆధునిక భావజాలం కలిగిన కావ్యం. అనంతపురం పట్టణం బుక్కరాయ సముద్ర గ్రామం దగ్గర గల చెరువు చరిత్ర ఆధారంగా కట్టమంచి తన కావ్యాన్ని రచించారు. సి.పి. బ్రౌన్ రాసిన అనంతపురం చరిత్రలోంచి కథను తీసుకొని కల్పన చేశారు. ఒకసారి వర్షాలు ఎక్కువగా కురిసి బుక్కరాయ సముద్రం చెరువు నిండిపోయింది. చెరువు కట్ట తెగిపోయే పరిస్థితిలో ఊరిపెద్దలంతా కలిసి పోలేరమ్మకు పొంగళ్ళు పెట్టాలని నిర్ణయించారు. ఊరి ప్రజలంతా చెరువు దగ్గరకు చేసుకొని ఉత్సవం ప్రారంభించారు. అప్పుడు ఆకాశవాణి రైతు బసిరెడ్డి చిన్నకోడలు ముసలమ్మ చెరువుకు బలైపోతే కట్ట తెగదని పలికింది. ముసలమ్మ ఆత్మత్యాగానికి సిద్ధపడిరది. భర్తను, అత్తమామలను ఊరి ప్రజలను ఒప్పించింది. తన కొడుకును భర్తకు అప్పగించింది. ప్రజల ఆమోదం తీసుకొని దేవుని స్మరిస్తూ ముసలమ్మ చెరువులో మునిగిపోయింది. ఇదే సిఆర్ రెడ్డి 'ముసలమ్మ మరణం' ఖండకావ్యం లోని సారాంశం. ఈ కథాంశం ద్వారా ఆనాటి భారతదేశ స్థితి, జాతీయోద్యమాన్ని దృష్టిలో వుంచుకొని ఆలోచిస్తే ఇది స్త్రీ పాత్ర ద్వారా

చెప్పిన సమిష్టి బాధ్యతకు సంబంధించిన కథావస్తువు. ఆధునిక తెలుగు కవిత్వం తొలినాళ్ళ నుంచి ఊరి కోసం, జాతి జనుల కోసం, స్త్రీలే త్యాగం చేయగలరనే విషయాన్ని సి.ఆర్.రెడ్డి తన కావ్యం ద్వారా వ్యక్తం చేశారు.

1912లోనే గురజాడ అప్పారావు 'కన్యాశుల్కం' నాటకం ద్వారా ఆధునిక మహిళ చరిత్రను తిరగ రాయాలని కాంక్షించారు. 1913లో జరిగిన ఆంధ్రమహాసభకు అనుబంధంగా జరిగిన మహిళాసభ స్త్రీ విద్య, ఉద్యోగాల్లో రాజకీయాల్లో ప్రవేశం కోసం చర్చజరిగింది. 'కుటుంబాధికారంపై పితృస్వామిక నీతులపై, సామాజిక స్వభావంపై తిరుగుబాటు చేస్తూ ఆత్మగౌరవ చైతన్యం గల స్త్రీలు చరిత్రను తిరగరాయడం ప్రారంభించారని చలం, కొడవటిగంటి కుటుంబరావులు వారి సాహిత్యం ద్వారా వివరించారు. స్వాతంత్రోద్యమానికి సమాంతరంగా మహిళా సమస్యల మీద వామపక్ష పార్టీలు ఘోషాకు వ్యతిరేకంగా ప్రచారం చేశాయి. మహిళల సమస్యల మీద గ్రామస్థాయి నుంచి చైతన్యాన్ని అభివృద్ధి చేయడానికి స్త్రీలను సమీకరించడానికి మహిళాసంఘాలు కృషి చేశాయి. 1975 సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళ సంవత్సరంగా ప్రకటించడం ఒక చారిత్రక సందర్భంగా పరిణమించింది. మహిళా ఉద్యమం స్త్రీల దృక్పథంతో కొత్తశక్తితో పునరుజ్జీవనం పొందింది. భారతదేశంలో కుటుంబ వ్యవస్థను పటిష్టంగా రూపొందించడంలో స్త్రీ పాత్ర ఎంతో నిర్మాణాత్మకమ యినదిగా పేర్కోవాలి. స్త్రీల అభ్యుదయాన్ని, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొన్న సంస్కరణ ఉద్యమాలు స్త్రీలను ఒక నిర్బంధం నుంచి మరొక నిర్బంధంలోకి నెడుతున్నాయనే విషయాన్ని వివరించే సాహిత్యం కొంత వచ్చింది. ఆధునిక యుగంలో వచ్చిన సాహిత్యోద్యమాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో స్త్రీవాద సాహిత్యానికి దోహదం చేసినవే. తర్వాత కాలంలో వచ్చిన 'స్త్రీవాదం' ఒక సిద్ధాంతంగా రూపొందడానికి మూలం విస్తృతమయిన జీవితానుభవాలు, ఆలోచనలు ప్రపంచం మొత్తం మీద స్త్రీలందరికి సమానంగానే వున్నాయని చెప్పవచ్చు. అయితే వీటిలోని పరిమితుల కారణంగా ఈ ఉద్యమం ప్రత్యేకంగా రావలసిన అవసరం ఏర్పడిరది. సంస్కరణోద్యమంలో ఆచారాల పేరిట స్త్రీలపై జరిగే అణచివేత, స్త్రీల విద్య చర్చినీయాంశాలై, ఆ రచయితల మూఢాచారాలను ఖండిస్తూ రచనలు చేశారు. కాల్పనికోద్యమ సాహిత్యంలో వచ్చిన ముఖ్యమయిన మార్పు స్త్రీని భోగదృష్టితో చూసే సాంప్రదాయానికి స్వస్తి చెప్పడం. స్త్రీ శరీర సౌందర్యం కంటే ఆత్మసౌందర్యానికి విలువనివ్వడం అయితే ఈ ఉద్యమం స్త్రీని ఒక మనిషిగా కాక ఒక ఆదర్శంగా వర్ణించింది.

వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య చరిత్ర నుంచి స్త్రీల నిరసనల, ప్రతిఘటనల, చరిత్ర స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి వీలుగా ప్రతినిధి పాత్రలుగా ప్రాచీన సాహిత్యం నుంచి ఆరుగురు స్త్రీలను ఎంచుకోవడం జరిగిందని కాత్యాయనీ విద్మహే పేర్కొన్నారు. వారు 'ప్రద్వేషిణి, గాంధారి, మాంచాల, నింపుణిక, విశాల, కుటుంబాధికార వ్యవస్థలో తమను బాధపెట్టిన ఏ జీవితకోణం పట్లనో కలిగిన క్రోధంతో తమకు తెలిసన పద్ధతుల్లో నిరసన ప్రకటించారని ఆమె వివరించారు. స్త్రీ పురుష సంబంధాలను చలం సామాజిక, కుటుంబిక లైంగిక స్థాయి బేధాలతో అర్థం చేసుకున్నాడు. సమాజం, కుటుంబం, రాజ్యం పరస్పర సంబంధంలో ఒకే రకమయిన నీతిని, సాంస్కృతిక విలువల్ని వైరుధ్యాలకు తావులేకుండా భిన్న రంగాల నుంచి పరిపోషించే బృహత్ నిర్మాణంలో, ప్రణాళికలో భాగంగా వుండటాన్ని చలం గ్రహించ గలిగాడు. 1921 నుంచి 1947 మధ్యకాలంలో ఈ విధమయిన చైతన్యంతో చలం సాహిత్యం సాగింది. సామాజిక, కుటుంబపరమయిన మానవ సంబంధాల నిశిత పరిశీలన నుంచి వాటిని అభివృద్ధికరంగా మార్చుకోవాలన్న ఆకాంక్షతో రూపొందించే సాహిత్యానికి సామాజిక నిర్మాణంలో ప్రముఖ స్థానం వుంటుంది. 1921–1928 మధ్యకాలంలో చలం 'శశిరేఖ', 'దైవమిచ్చిన భార్య', 'మైదానం', 'వివాహం' నవలలు రాశారు. ఈ నవలల ద్వారా కుటుంబాధికార వ్యవస్థను ధిక్కరించి స్త్రీలు ఆత్మగౌరవానికి, ఆనందానికి, స్వీయ అనుభవానికి, అనుభూతికి ప్రాధాన్యత వున్న లైంగిక సంబంధాలను ఆకాంక్షించి ప్రవర్తించడం చూపించాడు. స్త్రీ పురుష సంబంధాల గురించి చలం సాహిత్యం వ్యాప్తిలోకి తెస్తున్న ఈ నూతన భావజాలాన్ని ఎదుర్కొనడానికి విశ్వనాథ సత్యనారాయణ 1932లో 'చెలియలికట్ట' నవల రాశారు.

కుటుంబాన్ని సనాతన ధర్మానికి ఆలంబనంగాను, స్త్రీ జీవితాన్ని అందుకు అనుబంధంగాను ఆయన చూశాడు. 1935లో రాసిన 'వేయిపడగలు' 'గంగూలీ ప్రేమకథ' మొదలయిన నవలల్లో కుటుంబంలో ఆడపిల్లల పెంపకపు సంస్కృతి, పితృస్వామ్య వ్యవస్థా ధర్మాలకు అవసరమయిన స్త్రీలను తయారు చేయడంగా వుండాలని బలంగా ప్రతిపాదించాడు. సామాజిక, సంప్రదాయక పరిధులు దాటిన లైంగిక సంబంధాలు ప్రళయాన్ని సృష్టిస్తాయని వివరించారు. సంస్కరణోద్యమ ప్రభావాలతోను, చదువుకొనడానికి లభించిన అవకాశాలతోను గురజాడ, చలం మొదలయిన వారి రచనలు చదవడం కారణంగా 1940 నాటికి ఆత్మగౌరవాన్ని ఏదో ఒక రూపంలో అభివ్యక్తీకరించే నూతన తరం స్త్రీలు రూపొందారు. ఈసామాజిక సందర్భానికి అడవిబాపిరాజు నవలలు ప్రాతినిధ్యం వహించాయి. 'తుఫాను' నవలలో హేమకుసుమ సుందరి పాత్ర ద్వారా స్వేచ్ఛ గురించి, హక్కులు, ఆలోచనలు స్త్రీల జీవితంలో తుఫాను రేపుతాయని, వాటి నుంచి బయటపడి తనను తాను రక్షించుకోవడం స్త్రీ చేతిలోని పని అని ఈ నవలలో బాపిరాజు సూచించారు. 1947లో 'ఆడబ్రతుకే మధురం', 1948లో 'ఆడజన్మ' నవల రాసి కొడవటిగంటి కుటుంబరావు మహిళాజీవన సంస్కృతి గురించిన తాత్త్విక దృక్పథాన్ని స్పష్టం చేశారు.

ప్రాచీన సాహిత్యంలో స్త్రీని ఉదాత్తంగాను, చంచల స్వభావురాలిగాను చిత్రీకరించారు. సహనశీలిగా లోపభూయిష్టంగా ఆవిష్కరించారు. వస్తువు, పాత్ర, సన్నివేశం రసనిర్దేశం తప్పనిసరి అయిన ఆ సాహిత్యంలో స్త్రీ స్వభావ చిత్రణకు కొన్ని పరిమితులు ఏర్పడ్డాయి. భారతంలో సత్యవతి, కుంతి, గాంధారి, ద్రౌపతి, శకుంతల, దమయంతి, శర్మిష్ఠ, దేవయాని, కద్రువ, వినత' రామాయణంలో కైకేయి, మంధర, సీత, శూర్పణఖ, తార, మండోదరి' భాగవతంలో రుక్మిణి, సత్యభామ, యశోద' ప్రబంధాల్లో వరూధిని, కలభాషిణి, నిగమశర్మ అక్క, గిరిక, సుగాత్రి మొదలయిన పాత్రలు గుర్తుండిపోయే విలక్షణ పాత్రలు. ఆధునిక యుగానికి వస్తే గురజాడ చిత్రించిన పూర్ణమ్మ, బుచ్చమ్మ, మధురవాణి విభిన్న స్వభావం గల పాత్రలు. భావకవిత్వంలో ఊర్వశి, వత్సల, కిన్నెరసాని, యెంకి ప్రణయభావానికి ప్రతీకలుగా నిలిచిపోయారు. స్వాతంత్రోద్యమ కాలంలో స్త్రీలు తమంత తాముగా అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ప్రయత్నం చేశారు. ఆధునిక కాలంలో నవలల్లో, కథల్లో మాత్రం స్త్రీ స్వభావం సునిశితంగా చిత్రీకరణ జరిగింది. స్త్రీలు పురోభివృద్ధి దిశగా అడుగులు వేయడం కందుకూరి వీరేశలింగం కాలంలోనే మొదలయింది. కాని స్త్రీ స్వభావాన్ని అధ్యయనం చేయడం, వారి అంతరంగంలోకి తొంగి చూడటం చలంతో ప్రారంభమయింది. ఆ నేపథ్యం నుంచి అమీనా, రాజేశ్వరి వంటి స్త్రీ పాత్రలను సృష్టించి స్త్రీ స్వభావాన్ని లైంగిక స్వేచ్ఛ అనే కోణం నుంచి చిత్రించాడు. దీనిని ఖండిస్తూ విశ్వనాథ సత్యనారాయణ స్త్రీ స్వభావాన్ని సంప్రదాయ దృష్టి కోణంతో చిత్రీకరించాడు. అటు చలం, ఇటు విశ్వనాథ సత్యనారాయణ ఇద్దరూ స్త్రీకి పురుషునితో సమానమయిన గౌరవప్రదమయిన స్థానాన్ని కల్పించలేకపోయారని డాక్టర్ పి. సుమతీ నరేంద్ర పేర్కొన్నారు. గోపిచంద్, బుచ్చిబాబులు కూడా పురుషుల మనస్తత్వాలను అధ్యయనం చేసినట్టుగా స్త్రీల మనస్తత్వాన్ని అర్థం చేసుకోలేదని ఆమె వ్యాఖ్యానించారు.

ఉద్యోగ రంగంలో స్త్రీల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే ప్రదేశాల్లో వారు వివిధ రకాలుగా హింసకు గురవుతున్నారు. అనేక అనుభవాలను చవి చూడాల్సి వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్ని నలిగిపోయే స్త్రీల స్వభావాన్ని చిత్రించిన ఘనతను మాలతీచందూర్, వాసిరెడ్డి సీతాదేవి, అరవింద ఆనందారామం మొదలయిన రచయిత్రులకు దక్కుతుంది. మహిళల అంతరంగాన్ని సునిశితంగా ఆవిష్కరించిన ప్రతిభ వీరి సొంతమని చెప్పవచ్చు. 'తెలుగుసాహితీ క్షేత్రంలో సార్వకాలికమయిన సమ్మోహనశక్తితో నిలబడగలిగిన అక్షరాలు రెండే రెండు అవి 'అమ్మ'. నిత్యనైమిత్తికాల్లో మానవుడు అమ్మను ఎన్ని రూపాల్లో తలచుకుంటాడో, స్తుతిస్తాడో చెప్పలేం. 'మాతృదేవో భవ'తో ప్రారంభ మయ్యే బాలకాండ మనిషి బావి జీవితాన్ని తీర్చిదిద్దే పెదబాలశిక్ష!. శిశువుకు పాలివ్వడంతోనే తన కర్తవ్యం పూర్తయిందని తల్లి అనుకోదు. అనుభవాల ఆస్తులు పంచుతుంది. అనురాగాలను వారసత్వంగా అందేజేస్తుంది. అందుకే పోతనామాత్యుడు 'అమ్మలగన్న యమ్మ ముగురమ్మల మూలపుటమ్మ' అన్నారు. అమ్మలో కవులు దేవిని చూశారు. శారదాదేవిని చూశారు. భారతమాతను దర్శించారు, తెలుగుతల్లిని ఆవాహన చేశారని ప్రముఖ సంపాదకులు ఎబికె ప్రసాద్ 'అమ్మ' కవితాసంకలన సమీక్షలో పేర్కొన్నారు.

స్త్రీలు రాస్తున్న కవిత్వాన్ని స్త్రీవాద కవిత్వంగా పరిగణించి విమర్శకు తీసుకెళ్లిన వారు చేకూరి రామారావు. తొలిసారిగా ఆడవారు రాసిన కవిత్వంలో కొన్నింటిని ఏరి వాటిని స్త్రీవాద కవిత్వంగా పరిచయం చేస్తూ తొలిసారి సంకలనంగా అచ్చు వేసిన ప్రచురణకర్త త్రిపురనేని శ్రీనివాస్. ఇక ఏ కవయిత్రి రాసిన కవిత్వానైనా ఫెమినిస్టు కవిత్వంగా మాట్లాడటం ఆనవాయితీ అయింది. స్త్రీవాద దృక్పథం కలిగిన కవిత్వానికీ, స్త్రీల అనుభవాల్నీ మాత్రమే చిత్రించిన కవిత్వానికీ మధ్య తేడా తెలియకుండా పోయింది. స్త్రీ వాద దృక్పథం అనగా స్త్రీల జీవితాల్లోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాలని పురోగామి దిశగా మలుపు తిప్పగల దృక్పథం అని అర్థం. ఈ దృక్పథం కలిగిన సాహిత్య ప్రక్రియ ఏదైనా, స్త్రీవాద సాహిత్యం అవుతుంది. స్త్రీల సాహిత్యంలో వారి జీవితాల్లోని సంక్లిష్టతా, వైరుధ్యాలు వ్యక్తమవుతాయి. బలమయిన కవితా ధోరణితో శక్తివంతమయిన శైలిలో ప్రపంచంలోనే తెలుగు సాహిత్యానికి ఒక ప్రత్యేకతనీ, విశిష్టతనీ కవయిత్రులు తీసుకొచ్చారు. దీనిని తెలుగు సాహిత్య విమర్శ గుర్తించి గౌరవించింది. స్త్రీవాద సాహిత్యం 90వ దశకం నుంచి మొదలయింది. స్త్రీ విముక్తికి సామ్యవాదమే మార్గమని నమ్మినా' స్త్రీ సమస్యలపై వామపక్ష ఉద్యమాలకు సరైన అవగాహన లేదంటూ, ఒకవేళ వున్నా ఆచరణలో విఫలమవు తున్నాయంటూ వచ్చిన ఆరోపణల నుంచి స్త్రీవాద సాహిత్యం మొదలయింది. పెట్టుబడిదారీ విధానం గల పాశ్చాత్య దేశాల్లో అవసరం మేరకు స్త్రీలను ఉత్పత్తిరంగంలోకి తీసుకురావడం వల్ల మహిళల్లో కొంత వికాసం జరిగింది. మన దేశం విషయానికొస్తే 70 శాతం మంది చదువుకోనివారు' 80 శాతం గ్రామాల్లో నివసిస్తున్నవారు కావడం వల్ల మహిళ చైతన్యం నామమాత్రంగానే వుంది.

స్త్రీల పరిస్థితులను, సమస్యలను వివరించడానికి, చర్చించడానికి ఫెమినిస్టులు ఇంగ్లీషు, హిందీలో 'మానుషి', సంఘర్ష్ పత్రికలను, బెంగాలీ భాషలో 'సచేల' మరాఠీలో 'మిలాన్ సర్వాజని' తెలుగులో స్త్రీ స్వేచ్ఛ', 'భూమిక' పత్రికలను ప్రచురిస్తున్నారు. స్త్రీ ఉద్యమానికై, స్త్రీ వాద సాహిత్యానికై భారతీయ పత్రికలు, రేడియో, టివిలు మంచి ప్రచారాన్ని ఇస్తున్నాయి. స్త్రీ ఉద్యమాల ప్రభావం వల్లనో, ప్రచార సాధనాల ప్రభావం వల్లనో ఇటీవల ఆడపిల్లల తల్లిదండ్రుల మనస్తత్వాల్లో కొంతమార్పు కనిపిస్తున్నది. ■

# ప్రభుత్వోద్యోగాల్లో సంస్కరణలు - నూతన యాజమాన్య పద్ధతుల ఆవశ్యకత

అభివృద్ధిచెందిన దేశాల విజయగాథల వెనుక ఉన్న ప్రాథమిక కారణం-పాలనాపరంగా ఉన్నత ప్రమాణాలు పాటించడం...అని తెలిసిన తరువాత ఆ దిశగా కృషి ఎక్కువవుతున్నది. అలాగే ఆర్థిక, సామాజిక ప్రగతిలో భారత్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పడి ఉండడానికి కారణం ప్రభుత్వ విధుల నిర్వహణలో చాలా చౌకబారుగా ఉండడం. అధికార యంత్రాంగంలో అసమర్థత, నిష్క్రియాపరత్వం పేరుకుపోయి ఉండడంవల్ల పాలనా వ్యవస్థను ప్రజలకు చేరువచేసే విధంగా రూపొందించలేకపోయాం. 2008లో రెండవ పాలనా సంస్కరణల సంఘం 10వ నివేదికలో ఇలా అభిప్రాయపడింది. 'సంకుచితత్వం, అనవసరమైన చిక్కుముళ్ళు, కేంద్రీకరణవంటివి హద్దులు దాటడంవల్ల ప్రభుత్వోద్యోగులు సత్ఫలితాలు రాబట్టడంలో సామర్థ్యం మేర పనిచేయలేక పోతున్నారు. దీనికితోడు చట్టాల ఉల్లంఘన, అధికార దుర్వినియోగం, నియంతృత్వ ధోరణులను ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు.

నేడు దేశం ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్టమైన సమస్యల్లో - ప్రభుత్వోద్యోగుల సంస్కరణకూడా ఒకటి. ఈ సమస్య ఇంతగా జటిలం కావడానికి ప్రధాన కారణం-బ్రిటీష్ దొరలనుండి మనం వారసత్వంగా అందుకున్న వెబీరియన్ తరహా అధికార వ్యవస్థ. వెబీరియన్ నమూనా అధికార వ్యవస్థలో ఉద్యోగులకు సీనియారిటీ మీద మాత్రమే ప్రమోషన్ లభిస్తుంది, జీతభత్యాలు స్థిరంగా ఉంటాయి. పింఛన్ హక్కుంటుంది. నిబంధనలను మాత్రం గుడ్డిగా పాటించాల్సి ఉంటుంది. మన అనుభవాలను బేరీజువేసుకుంటే పాత తరహా ఉద్యోగ వ్యవస్థలో ప్రజల అవసరాలకు స్పందించే గుణం ఉండదనీ, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతికి అవకాశం ఉంటుందనీ, సాంప్రదాయ చట్టాలనుంచీ బయటపడదనీ అర్థమవుతుంది. ఇక ఈవేళ పరిస్థితి చూస్తే, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎవియానిక్స్, రంగప్రవేశంచేసి 'సమయం',

**డా. బి.పి. మాథుర్,**
మాజీ డిప్యూటీ కాంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్



'స్థలం' విషయాల్లో సంచలనాత్మక మార్పులు తీసుకు రావడంలో ప్రభుత్వవ్యవస్థల్లో కూడా మార్పు అనివార్యమవుతున్నది. సంక్లిష్టమైన ప్రపంచాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఏర్పడుతున్నది. అలాగే ప్రజలకు అందించే సేవల విషయంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాల్సిన అవసరంకూడా ఏర్పడుతున్నది. అందువల్లే బ్రిటన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్ వంటి కామన్వెల్తు దేశాలు వెబీరియన్ నమూనాకు స్వస్తి చెప్పి కొత్త తరహా యాజమాన్య విధానాలను (ఎన్.పి.ఎం.) రూపొందించుకున్నాయి. దీనితో ప్రజలకు అందించిన సేవల సామర్థ్యం అనూహ్యంగా పెరిగింది. ఈ విధానంలో కీలక అంశాలు ఏమిటంటే.....అధికార వికేంద్రీకరణ, ఖాతాదారుల మీద దృష్టి కేంద్రీకరించడం, పనుల నిర్వహణ బయటివారికి అప్పగించడం.

ఇక మనదేశం విషయానికొస్తే...ఈ రంగంలో మార్పులు తీసుకురావడానికి నిపుణులతో పలు ఉన్నతస్థాయి సంఘాలను, కమీషన్లను నియమించుకున్నాం. అవి మంచి ప్రశంసార్హమైన సిఫార్సులు కూడా చేసాయి. కానీ వీటిలో చాలామటుకు అమలుకు నోచుకోలేదు. దానివల్ల ఇంకా పాత వ్యవస్థనే కొనసాగించాల్సిన అగత్యం తప్పడం లేదు. దీనికి ప్రజలు మాత్రం భారీ మూల్యమే చెల్లించు కుంటున్నారు. ప్రభుత్వ సంస్థల నిర్వహణ అతిపేలవంగా ఉండడానికి ప్రధానకారణాలు - బాధ్యతాయుత ప్రవర్తన లోపించడం, కాలం చెల్లిన చట్టాలు, నిబంధనలు, విధివిధానాలు, కేంద్రీకృత పద్ధతులు ఎక్కువ మోతాదులో

ఉండడం, పని సంస్కృతి లోపించడం, సేవల నిర్వహణలో రాజకీయాలు చొరబడడం. అందువల్ల ఉద్యోగ వ్యవస్థకు కొత్తమార్పులు, విధానాలను తీసుకురావడానికి మౌలిక సంస్కరణలు ప్రవేశపెట్టడానికి ఇప్పటికీ సమయం మించిపోలేదు.

**ప్రభుత్వ ఉద్యోగాలలో బాధ్యతలు గుర్తెరిగేలా చేయడం :**

ప్రభుత్వోద్యోగులు ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించ లేక పోవడానికి చాలా కారణాలున్నా, వాటిలో ముఖ్యమైనది – బాధ్యతాయుత ప్రవర్తన. దీన్ని సరిదిద్దడానికి మూడు ప్రధాన మార్గాలున్నాయి. (ఎ) పని సామర్థ్యాన్ని ప్రమోషన్లు, ఇతరత్రా ఉద్యోగ వృద్ధి అవకాశాలతో ముడిపెట్టడం (బి) సివిల్ సర్వీసుల్లో పోటీ వాతావరణం కల్పించడం (సి) క్రమశిక్షణా చర్యలు, పద్ధతులను కఠినంగా అమలుచేయడం.

**సామర్థ్యానికే పట్టంగట్టాలి :**

ఇప్పుడు ప్రభుత్వోద్యోగుల్లో ఉద్యోగాన్ని సమర్ధంగా నిర్వహించడానికి సంబంధించి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కష్టపడి పనిచేసిన వారికి, ప్రతిభావంతంగా పనిచేసినివారికి ప్రోత్సాహకాలు లేవు. వార్షిక రహస్య నివేదిక మీద ఎక్కువగా ఆధారపడేవిధంగా నిబంధనలను ఎలా రూపొందించారంటే–ప్రతి ఒక్కరికీ వారి వంతు రాగానే ప్రమోషన్ దానంతటఅదే వచ్చేస్తుంది. రెండవ పాలనా సంస్కరణ సంఘం దీనిమీద ఇలా అభిప్రాయపడింది. "పని సామర్థ్యాన్ని లెక్కించడానికి ఇప్పుడున్న పద్ధతి సంతృప్తికరంగా లేదు. పూర్తి పారదర్శకంగా ఉండాలి.పని సామర్థ్యాన్ని మదింపు వేసే విషయంలో సైనికదళాలు, స్వతంత్రమదింపు వ్యవస్థలు అనుసరిస్తున్నట్టుగా అంకెలలో రేటింగ్ ఇవ్వాలి". దీనికి ఒక అధికారిచేసే పని సామర్థ్యాన్ని లోతుగా, సమగ్రంగా అధ్యయనం చేయాలి. ప్రతి అధికారి సర్వీస్ 14 ఏళ్ళు పూర్తయిన వెంటనే తొలి సమీక్ష నిర్వహించాలి. రెండవ సమీక్ష 20 ఏళ్ళు పూర్తయినప్పుడు చేయాలి. దీని తరువాత కూడా సదరు అధికారి ఆ ఉద్యోగానికి పనికిరాడు / రాదు అని తేలితే, వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలి.

అందువల్ల ఒక ప్రభుత్వోద్యోగికి సంబంధించిన ప్రమోషన్ కానీ, కెరీర్ వృద్ధి అవకాశాలను కానీ, ఉద్యోగంలో కొనసాగించే విషయం కానీ.....ఇవన్నీ పని సామర్థ్యంతోనే ముడిపెట్టాలి. చిగురించని చెట్టును తొలంగించాల్సిందే కదా !

**ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో నిపుణులు, పోటీ అవసరం :**

ప్రభుత్వంలో విధాన నిర్ణయాలు తీసుకునే పద్ధతి చాలా క్లిష్టంగా ఉంటుంది. ఇప్పుడున్న ఏర్పాటు ప్రకారం కేంద్ర సచివాలయంలో, క్షేత్ర స్థాయిలోని అత్యున్నత పదవుల భర్తీకి ఐఏఎస్ అధికారులను తీసుకుంటున్నారు.ఎందుకంటే వీరికి 'సకల కళా వల్లభు'లని (అంటే అన్ని విషయాల్లో వీరి పరిజ్ఞానం ఉంటుందని భావించడం) పేరుండడంవల్ల. రెండో ఏఆర్సి ఈ విషయంలో ఏమని వ్యాఖ్యానిం చిందంటే... 'జాయింట్ సెక్రటరీ అంతకంటే పైస్థాయి పదవుల భర్తీకోసం అధికారులజాబితాను తయారుచేసే పద్ధతి లోపభూయిష్టంగా ఉంది. సక్రమంగా లేదు. పారదర్శకత లేదు. ఒక నిర్ణీత పదవికి అవసరమైన నిజమైన అర్హతలు, సామర్థ్యాలు ఉన్నాయా అని చూడడం లేదు'. అందుకని ఎఆర్సి 12 అంశాలను గుర్తించింది. వీటిలో అధికారులకు ప్రావీణ్యత ఉండాలని పేర్కొంది. అఖిల భారత సర్వీసులు, కేంద్ర సివిల్ సర్వీస్ అధికారులందరికీ 13 ఏళ్ల సర్వీస్ పూర్తి కాగానే వారికి ఒక నిర్దిష్ట విభాగాన్ని (లేదా అంశాన్ని) అప్పగించాలి. వీరిలో విజయవంతంగా విధులు నిర్వర్తించి, వారి సామర్థ్యాన్ని రుజువు చేసుకున్నవారికే డిప్యూటీ సెక్రటరీ, డైరక్టర్ వంటి పదవులు కట్టబెట్టాలి. జాయింట్ సెక్రటరీ అంతకంటే పైస్థాయి పదవులకు అన్ని సర్వీసుల అభ్యర్థులను అర్హులుగా ప్రకటించాలి. అప్పుడు పోటీవాతావరణం పెరుగుతుంది. ఇక అంతకంటే బాగా పై స్థాయిలో ఉండే అడిషనల్ సెక్రటరీ, ఆపై ఉద్యోగాల్లో కొన్నింటికిబయట మార్కెట్నుండి కూడా అభ్యర్థులకు అవకాశమివ్వాలి. అధికారులకు నిర్దిష్ట విభాగం అప్పగించే పనినుండి ఇతరత్రా ఇటువంటి పనుల పర్యవేక్షణకు కేంద్ర సివిల్ సర్వీసెస్ సంస్థనొకదానిని ఏర్పాటు చేయాలి.

1969లోనే మొదటి ఎఆర్సి కూడా ఇలా చెప్పింది. 'సీనియర్ స్థాయి పదవుల భర్తీలో ప్రావీణ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలనీ, అన్ని కేంద్ర సర్వీసులవారికి అవకాశం ఉండాలనీ, వీరికి యుపిఎస్సి ద్వారా పరీక్ష, ఇంటర్వ్యూని కూడా నిర్వహించాలనీ సూచించింది. జాయింట్ సెక్రటరీ, ఆపై స్థాయి పదవుల భర్తీకి సదరు విభాగానికి చెందిన విషయ పరిజ్ఞానం, ప్రతిభలనే అర్హతలుగా చూడాలనీ, 2003లో ఏర్పాటయిన సురేంద్రనాథ కమిటీ, 2004లో ఏర్పాటయిన హోతా కమిటీ కూడా నొక్కి చెప్పాయి.

ప్రభుత్వ ఉద్యోగాల్లో నిజమైన ప్రావీణ్యత తీసుకురావాలంటే ప్రభుత్వాన్ని వృత్తి నైపుణ్యంతో నడపాలనుకుంటే కేంద్ర సచివాలయంలోని ఉన్నతోద్యోగులే కాదు, క్షేత్రస్థాయిలోని ఇన్కంటాక్స్ కమీషనర్, సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టర్, అకౌంటెంట్ జనరల్, సిపిడబ్యుడి చీఫ్ ఇంజనీర్, హెల్త్ సర్వీసెస్ డెరక్టర్ వంటి పదవుల భర్తీలోకూడా పోటీ వాతావరణం ప్రవేశ పెట్టడం తప్పనిసరి. దీనికి సివిల్ సర్వీసెస్ అభ్యర్థులనే కాక బయటినుండి నిర్దిష్ట అంశాలలో నిపుణులైన టాక్స్ లాయర్లు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్లు, ఇంజనీర్లు, డాక్టర్ల వంటి వారిని కూడా ఆహ్వానించాలి. చివరగా పారదర్శకత కోసం అభ్యర్థుల ఎంపిక యుపిఎస్సి ద్వారా నిర్వహించాలి. ప్రభుత్వ ఉద్యోగాల నిర్వహణలో కొత్త యాజమాన్య పద్ధతులు పాటిస్తున్న బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలు కూడా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారానే ఈ నియామకాలు జరుపుతున్నాయి. దీనివల్ల చాలా ఉపయోగాలున్నాయి. ప్రధానమైనవి–ప్రభుత్వ పాలనలో నిపుణుల సేవలు నిత్యం అందుబాటులో ఉండడం, వారి నియామకాల ప్రక్రియలో రాజకీయాలు లేకుండా చేయడం.

**క్రమశిక్షణా చర్యలను కఠినతరం చేయడం :**

ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు ఎంత గందరగోళంగా ఉన్నాయంటే తప్పుచేసిన కిందిస్థాయి వారిపై చర్యలు తీసుకోవడం దాదాపు దుర్లభం అని చెప్పవచ్చు. దీనిమీద వ్యంగ్యంగా .....'మేకు తల భాగం విరిగిపోతే...అలాగే ఉంచలేం! అలాగని తీసేయడానికీ కుదరదు కూడా !! ప్రభుత్వోద్యోగి కూడా అంతే !!!' అంటుంటారు. దీనివల్ల చివరకు ఏమవుతుందంటే...పని సంస్కృతి మాయమవుతుంది. అసమర్థత వ్యాపిస్తుంది. క్రమశిక్షణా నిబంధనలు కూడా తప్పు చేసిన వారిని కాపాడేవిధంగా ఉన్నాయి. 2002లో వెంకటాచలయ్య కమిటీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. అందువల్ల 311వ అధికరణను పునఃపరిశీలించాలని కూడా సూచించింది. 2వ ఎఆర్‌సికూడా ఇదే చెబుతూ–ఒక ఉద్యోగికి ఉద్యోగ భద్రతకోసం తెచ్చిన చట్టాలు అవసరానికి మించి భద్రత కల్పించడంతో అసమర్థతకు, తప్పుచేసిన ఉద్యోగి తాను చేసిన తప్పులకు భయపడే పరిస్థితి కూడా లేకుండా పోయిందని వ్యాఖ్యానించింది. **అందువల్ల సహజ న్యాయసూత్రాకు భంగంకలగకుండా క్రమశిక్షణా చర్యల విధానాన్ని పునః నిర్వచించుకోవాల్సి ఉంది.**

**పని సంస్కృతిలో పెను మార్పులు :**

ప్రస్తుతం ప్రభుత్వలో కిందినుండి పైవరకు పని సంస్కృతి చాలా పేలవంగా ఉంది. దానితో ఫలితాలు లేదా ఉత్పాదకశక్తి తక్కువగా ఉంటున్నది. 1997లో ఏర్పాటయిన ఐదో వేతన సంఘం, 2000–01లో కెపి గీతా కృష్ణన్ అధ్యక్షతన ఏర్పాటైన వ్యయ సంస్కరణల సంఘం, ఈ సమస్యను అధ్యయనం చేసి చాలా సిఫార్సులు చేసాయి. వాటిలో ముఖ్యమైనవి– (ఎ) నిర్ణయాలు త్వరితగతిన తీసుకోవాలంటే కిందినుండి పైస్థాయి వరకు ఉండే అధికార యంత్రాంగం దశల సంఖ్యను తగ్గించాలి. (బి) మంత్రిత్వ శాఖలే విధాన నిర్ణాయక వ్యవస్థలయినందువల్ల అక్కడ 'సెక్షన్'ల పద్ధతికి స్వస్తి చెప్పి, 'డెస్క్ ఆఫీసర్' పద్ధతిని ప్రవేశపెట్టాలి. ఫైలు నోటింగ్ ఇక్కడినుంచే ప్రారంభమవుతుంది. (సి) ఇప్పుడు మంత్రిత్వ శాఖల్లో ఉండే ఉద్యోగుల తరగతుల్లో అసిస్టెంట్, యుడిసి, ఎల్‌డిసి, పిఎ ఉన్నాయి. వీటి స్థానంలో ప్రావీణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న 'ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్' ఉద్యోగాలను ప్రవేశపెట్టాలి. (డి) ప్రభుత్వ కార్యాలయాలను ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు వాడే విధంగా ఆధునికీకరించాలి. పనిచేసే వాతావరణం కల్పించాలి. చాలామంది ఉద్యోగులు మంచి పరిజ్ఞానం, ప్రతిభ ఉన్న వారైనప్పటికీ పైస్థాయి అధికారి నిర్ణయాలతో విభేదించరు. వీరిని గుర్తించి వారికి నిర్ణయాధికారాలు ఇవ్వాలి. కాలం చెల్లిన దొరల పాలనకు స్వస్తి చెప్పి ఆధునికీకరణ ద్వారా తక్కువ సంఖ్యలో అవసరమైన మేరకే ఉద్యోగులతో సమర్థవంతమైన, పారదర్శకమైన పాలనను అందించాల్సిన అవసరముంది.

**నిబంధనలు, విధి విధానాల క్రమబద్ధీకరణ :**

పౌరులకూ, ప్రభుత్వానికీ మధ్య అనునిత్యం సంబంధాలకు అవకాశం ఉండే పాస్‌పోర్ట్‌ల జారీ, ఆస్తుల రిజిస్ట్రేషన్, ఇళ్లనిర్మాణానికి, కొత్త వ్యాపారానికి అనుమతులు, ఫ్యాక్టరీల పర్యవేక్షణవంటి అంశాల విషయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలు ఎక్కువ జాప్యం చేయడానికి, వేధింపులకు గురిచేయడానికి అవకాశం ఇచ్చే విధంగాఉన్నాయి. వీటిని సరళీకరించాలి. ఆధునికీకరించాలి. ఉద్యోగుల విచక్షణాధికారాలను తొలగించాలి.

ప్రభుత్వకార్యాలయం పనితీరు ఎక్కువగా ఉద్యోగులు, ఆర్థిక వ్యవహారాలు, సేకరణ యాజమాన్యం వంటి వాటిపై ఆధారపడి ఉంది. ఉద్యోగుల యాజమాన్య నిబంధనలు కాలం చెల్లినవి కావడంతో స్థానిక అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వం పని సామర్థ్యాన్ని కనబరిచే అవకాశాలు తగ్గిపోతుంటాయి. బడ్జెట్ కేటాయింపులనుండి పెట్టే ఖర్చుకూడా భారీ ఎత్తున దుబారాకు అవకాశం ఇస్తున్నది. ముఖ్యంగా వీటిలో రెండు రకాలు–అంటే అత్యవసర పనులకు పెట్టే ఖర్చుకోసం కేటాయించినవి, ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా ఖర్చుచేసి తీరాల్సినవి. వీటిలోనే ఎక్కువ దుబారా ఖర్చవుతున్నది. మన బడ్జెట్ విధానం ప్రకారం ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఖర్చుచేయకపోతే అవి మురిగిపోతాయి. అయితే ఇటువంటి పరిస్థితిని అధిగమించడానికి బ్రిటన్ వంటి చాలా దేశాలు బడ్జెట్ కాలపరిమితిని ఒక సంవత్సరం కాకుండా మూడేళ్లుగా మార్చడంతో నిధులుమురిగిపోతాయనే సమస్య ఉత్పన్నం కాదు. అలాగే తక్కువ రేటు చెప్పినవారికే టెండర్ కేటాయించి తీరాలన్న పద్ధతివల్ల నాణ్యత ఆవిరయిపోతున్నది. మనం పెట్టే ఖర్చుకు తగిన ఫలితం రాబట్టాలంటే విచక్షణకు అవకాశం ఇచ్చే విధంగా నిబంధనలు సవరించాలి. **మనకు ఇప్పుడున్న వ్యవస్థ అంతా 'అపనమ్మకం' ఆధారంగా ఏర్పడినది. దీని స్థానంలో ప్రభుత్వోద్యోగులపట్ల నమ్మకం ప్రకటించేవిధంగా మార్పులు జరగాలి.**

**ప్రైవేటీకరణ :**

పని సామర్థ్యాన్ని పెంచడానికి, ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రభుత్వం ఇప్పుడు స్వయంగా చేపట్టిన చర్యలలో చాలా వాటిని ప్రైవేటురంగానికయినా అప్పగించాలి లేదా బయటి వ్యక్తుల సేవలనయినా ఉపయోగించుకోవాలి. రోడ్ల శుభ్రం చేయడం, చెత్త తొలగింపు, సెక్యూరిటీ సేవలు, విద్యుచ్ఛక్తి పంపిణీ, నగరాల్లో రవాణా వంటివి ప్రైవేట్‌కు అప్పగించడం మేలు. ప్రభుత్వానికి భారీ నష్టాలు తెచ్చిపెడుతున్న హోటల్, టూరిజం, ఇంజనీరింగ్, జౌళివంటి రంగాలనుంచి ప్రభుత్వ సంస్థలను ఉపసంహరించడం, సరళీకరణ విధానాల దృష్ట్యా సమర్థనీయమే అవుతుంది. ఎయిర్‌లైన్స్, టెలికం వంటి భారీ డిమాండ్ ఉన్న కొన్ని రంగాలను ప్రైవేట్‌కు అప్పగించి నట్లయితే పోటీ వాతావరణంలో ఖర్చులు తగ్గి సేవా ప్రమాణాలు పెరిగే అవకాశముంది.

*తరువాయి 23వ పేజీలో...*

# సివిల్ సర్వీసులు మున్ముందు ఎలా ఉండాలి ?

ఇండియన్ సివిల్ సర్వీసెస్ కు ఎటువంటి అభ్యర్థులను ఎంపిక చేయాలనే విషయంలో ఇప్పుడు ఎదురవుతున్న చిక్కుముళ్లు, వివాదాలు చాలాకాలంనుంచే ఉన్నాయి. పోటీ పరీక్ష బహిరంగంంగా నిర్వహిం చాలని 1854లో నిర్ణయం వెలువడిన వెంటనే విశ్వవిద్యాలయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఈ పరీక్షల్లో గణాంకాలవంటివి ఎక్కువగా గుర్తుపెట్టుకోవాల్సి ఉంటుంది. అంటే కేవలం వివేకం, విచక్షణ, తెలివితేటలకంటే కేవలం జ్ఞాపకశక్తి ఆధారంగానే ఈ పరీక్షలు జరుగుతాయి. కేవలం పరీక్షను గట్టెక్కించడానికి రుబ్బురోళ్లతో రుబ్బించే విద్యాసంస్థల ముందు, విషయ ప్రధానంగా బోధన జరిగే విశ్వవిద్యాలయాలు నిలవలేవంటూ వారు ఆందోళన వ్యక్తంచేశారు. సర్ ఛార్లెస్ ఐచిసన్ అధ్యక్షతన ఏర్పడిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1886లో ప్రావెన్షియల్ సివిల్ సర్వీసెస్ ఏర్పాటు చేసింది. అంతటితో ఆగకుండా ఈపరీక్షకు భారతీయులుకూడా అర్హులేనని ప్రకటించింది. ఈ నిర్ణయంతో విస్తుపోయిన వైస్రాయ్ కౌన్సిల్ సభ్యుడొకరు 'యువ భారతీయులు పరీక్షల్లో ఐరోపావారి కంటే చాలా చురుగ్గా ఉంటారు. ఇక ఈ సర్వీస్‌లో సగంమంది బెంగాలీలే ఉండే రోజు ఎంతో దూరంలో లేదు' అంటూ హెచ్చరించాడు. ఇక స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన సివిల్ సర్వీసెస్ వ్యవస్థనంతా బ్రిటన్ నమూనాల ఆధారంగానే రూపొందించుకున్నా, కాలానికి తగ్గట్టు కొన్ని మార్పులు కూడా చేసుకున్నాం. ప్రత్యామ్నాయ మార్గాలు బలహీనంగా ఉండడంతో అత్యుత్తమ అభ్యర్థులు ఈ సర్వీస్‌లకు ఎంపికవుతూ వచ్చారు. అయితే మారిన భారత్‌కు అనుగుణంగా మనం దీని నియామకాల్లోగానీ, ప్రమోషన్లలోగానీ, సంక్షోభ నివారణా సామర్థ్యాలలో గానీ విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సి ఉంది.

ఐసిఎస్‌లో ఇప్పుడు జరుగుతున్న రిక్రూట్‌మెంట్ విధానంలో ఎంట్రీలెవల్ చాలా బాగా ఉంది. యుపిఎస్‌సి దీనిని చక్కగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నది. అయితే ఏ సంస్థకైనా ఒకటే ప్రవేశమార్గం ఉండి, దాని నిర్వహణ సరిగా లేకపోతే సంక్షోభాలను తట్టుకునే సామర్థ్యాన్ని కోల్పోయి కుళ్లు వాసన వేస్తుంది. అందువల్ల సీనియర్ పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో మరో మార్గం తెరవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం

**మనీష్ సబర్వాల్**
చైర్మన్, టీంలీజ్ సర్వీసెస్

ప్రతి ఒక్కరూ అనాయాసంగా జాయింట్ సెక్రటరీ స్థాయి వరకు చేరుకోగలుగుతున్నారు. ఆపై పదవులకు వీరిని యాంత్రికంగా పంపకుండా ఇక్కడ ఒక అడ్డుకట్ట వేయాలి. ఇక్కడ మిగిలిన సర్వీసులనుంచీ, ప్రైవేట్‌రంగంనుంచీ, పౌరసమాజంనుంచీ అభ్యర్థులను పిలిచి వీరిపై పోటీకి నిలపాలి. అక్కడ ఎటువంటి మినహాయింపులు వీరికివ్వకూడదు. ఇది అంత సులభం కాకపోయినా ఈ పనిని కూడా యుపిఎస్‌సికి అప్పగించాలి. క్రమేణా దీనిపైస్థాయిలో మెట్టుపై మెట్టు ఎక్కాలంటే సైనిక దళాలు అనుసరిస్తున్నట్లు ' పైకి లేదా బయటికి' విధానాలను అమలుచేయాలి. సైనిక దళాల్లో అన్ని స్థాయిలవారికి పదవీ విరమణ వయస్సు ఒకటే ఉండదు. దీనివల్ల ఉన్నతస్థాయిలో కూడా ప్రతిభాపాటవాలు చాలా చురుగ్గా, సమర్ధవంతంగా పనిచేస్తుంటాయి.

సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో సంస్కరణల దృష్ట్యా ముఖ్యంగా చూడాల్సింది–పని సామర్థ్యం. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం 'బ్యాచ్' ప్రాతిపదికన ప్రమోషన్లు జరుగుతున్నాయి. వారి పని సామర్థ్యాన్ని లెక్కగట్టే పద్ధతి చాలా లోపభూయిష్టంగా ఉంది. 90% మంది అత్యున్నత గ్రేడ్‌లో వచ్చేస్తున్నారు. సమర్థులు, అసమర్థుల లెక్క దీనితో తేలడం లేదు. ఇక ఉన్నత లేదా అత్యున్నత పదవులు 58 ఏళ్ల వయసులో ఉద్యోగం చివరి దశలో ఇచ్చే పద్ధతి కాకుండా 45 ఏళ్లకే ఇచ్చే విధంగా సంస్కరణలు ఉండాలి. అది సివిల్ సర్వీసెస్ కానీ, ప్రైవేట్‌రంగం కానీ మొదటి ఐదేళ్లు ఒకటే రొటీన్ పని. ఇప్పుడు ప్రైవేట్ రంగంలో నా పని...మీటింగుల్లో మినిట్స్ తయారుచేయడం, కాపీలు తీయడం, అమ్మకాలకు సంబంధించిన పనులు చూడడం, బ్యాలెన్స్ షీట్‌లు వేయడం కాగా...సివిల్ సర్వీసుల్లో నా వయస్సువారు జిల్లా ఇన్‌చార్జ్‌లుగా భారీ ఎత్తున నిధులు ఖర్చుచేస్తూ, శాంతి భద్రతలు చూస్తూ గడిపేస్తున్నారు. అదే ఐదేళ్ల తరువాత ఒకే వయస్సున్న వాళ్లలో ప్రైవేట్‌రంగంలో సంక్షోభ నివారణ చర్యల్లో ఆరితేరి తమ పనులు విజయవంతంగా ముగిస్తుంటారు. అదే సివిల్ సర్వీసుల్లో పురోగతి ఉండేది ప్రమోషన్ల రూపంలోనే..సంక్షోభ నివారణ సామర్థ్యం మాత్రం తగ్గిపోతుంటుంది. అంటే ఇక్కడ కావలసింది తెలివితేటలు కాదు, సాహసం. కానీ ఇటువంటి నైపుణ్యాలను లెక్కించడం కుదరదు. అందుకని మొత్తం సివిల్ సర్వీస్ ఉన్నతోద్యోగాలకు 25% మాత్రమే తీసుకుంటే సరిపోతుంది. అందరూ సగటు కంటే ఎక్కువ ఎలా వస్తారు? అలాగే ప్రభుత్వంలో ఇప్పుడు సమర్థులైన ఉన్నతోద్యోగులకు వారి

పనితనానికి తగ్గట్టు పరిహారం లేదు. కింది స్థాయిలో అర్హతకు మించి జీతాలు చెల్లిస్తున్నారు. తర్వాత వచ్చే వేతన సంఘాలు ఈ విషయాన్ని పరిశీలించి ఉన్నతోద్యోగాల్లో సమర్థులకు తగిన న్యాయం జరిగేటట్టు చూడాలి.

ఇప్పుడు చెప్పినవన్నీ సివిల్ సర్వీసెస్ సంస్కరణల్లో తీసుకు రాదగినవే. ముఖ్యంగా కొత్తదనాన్ని అన్వేషించడం, సంక్షోభ నివారణకు సాహసించడం వంటివి. భారత్ ఎదుర్కొంటున్న సమస్యలు కేన్సర్ లాగానో, వాతావరణంలాగానో దైవాధీనాలు కావు. సంకల్పం, శ్రద్ధ ఉంటే అవే దారికొస్తాయి. సంక్షోభ నివారణకు సివిల్ సర్వీస్ ఉద్యోగులు సాహసించకపోవడానికి చాలా కారణాలున్నాయి. బాగా విస్తరించి ఉండే ప్రభుత్వ యంత్రాంగంలో అది అంత తేలికయిన పనికాదుకూడా. ఎక్కడివాటిని అక్కడ వదిలేస్తే కాలమే దానిని పరిష్కరిస్తుందన్న భావనతో నిబంధనలకు, చట్టాలకు, అమల్లో ఉన్న ప్రక్రియలకు కట్టుబడిపోతారు. ఇప్పుడు ఏడు సంస్థలవల్ల-సిబిఐ, సివిసి, సిఎజి, మీడియా, ఎన్‌జిఒ, న్యాయవ్యవస్థ దీనికి కూడా చిక్కులెదురవుతున్నాయి. చిక్కంతా ఏమిటంటే.. ఈ ఏడు వ్యవస్థలుకూడా అవినీతికీ, అసమర్థతకూ, దురదృష్టానికీ తేడా చూపడం లేదు. ఇక కొత్తగా వస్తున్న యువరక్తం సాహసించి కొత్తదనానికి పట్టంగడుతూ, కొంత సాహసోపేతంగా ఉంటున్నది. 45వ పడిలోఉన్న అధికారులు, రొటీన్ విధులు నిర్వహించడానికి వీలుగా ఉండే వంటి సంస్థలకు వెళ్ళాలను కోవడం లేదు. సామర్థ్యాన్ని రుజువు చేసుకోవడానికి పనికొచ్చే వాటివైపు చూస్తున్నారు. కొత్తగా నియామకమయి ఇంకా చాలాకాలం సర్వీస్ ఉన్న అధికారులు విభిన్న అంశాలను చేపట్టాలని చూస్తున్నారు. కానీ విభిన్నంగా వాటిని నిర్వహించాలని చూడడంలేదు.

హార్వర్డ్ కెనడీ విశ్వవిద్యాలయానికి చెందిన లాంట్ ప్రిట్‌చెట్ రెండు పరస్పర విరుద్ధ అంశాలను ప్రస్తావించారు. 'మొదటి ప్రయత్నంలో విజయవంతం కాకపోతే మళ్లీ మళ్లీ ప్రయత్నించు' అనీ, 'విభిన్న ఫలితాల కోసం ఒకటే పనిని పదేపదే చేయడం వెర్రితనం' అని ప్రస్తావిస్తూ, అవి ఎలా ఉండాలంటే...'మొదటి ప్రయత్నంలో సఫలం కాకపోతే వేరేవిధంగా ప్రయత్నించి చూడు' అని సూచించాడు. ముందు చెప్పిన ఏడు వ్యవస్థలు అవినీతి, అసమర్థత, దురదృష్టం... వీటిమధ్య తేడా చూపకపోవడంవల్ల విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడం, అమలుపరచడం, దారుణంగా దెబ్బతింటున్నాయి. ఇప్పుడు దేశాన్ని రాజకీయ నాయకులు పాలించడం లేదు. సివిల్ సర్వీస్ అధికారులు అమలు చేయడం లేదు. తత్ఫలితంగా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడంలేదు.

ఇప్పుడున్న వ్యవస్థలో ఒక సివిల్ సర్వీస్ అధికారివల్ల ఒక తప్పుజరిగితే (సాధారణంగా జరగవు), వారికి ఏ శిక్షా ఉండదు. అలాగే ఏదయినా ఒక వినూత్న చర్య తీసుకుని(సాధారణ విధులకు భిన్నంగా) విజయవంతమయినా ఎలాంటి గుర్తింపుండదు. అయితే ఆ చర్య దుష్ఫలితాలు ఇస్తే మాత్రం వారిని సమర్థించేవారు అతి తక్కువగా మాత్రమే ఉంటారు. వైఫల్యాలు, వ్యర్థాలతో నిండివున్న వ్యవస్థలో కొత్తదనానికి, వినూత్న అన్వేషణలకు గుర్తింపెలా వస్తుంది ?


**యోజన**

**ఏప్రిల్ 2014** సంచిక **"కేంద్ర బడ్జెట్ మరియు భారతీయ ఆర్థిక వ్యవస్థ"** అనే ప్రత్యేకాంశంతో వెలువడనుంది.

**మే 2014** ప్రత్యేక సంచిక **" ఇంధన భద్రత "** అనే ప్రత్యేకాంశంతో వెలువడనుంది.

యోజన పత్రికలో తమ వ్యాసాలు ప్రచురించగోరువారు 'పేజిమేకర్ 6.5/ అనుఫాంట్ 6.0'లో చేసి ఇ-మెయిల్ లేదా సిడి ద్వారా మరియు సాఫ్ట్‌కాపీ పంపాలి. తప్పనిసరిగా వ్యాసంతోపాటు హామీ పత్రాన్ని జతచేయడం మరిచిపోవద్దు.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక చేరకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై సంబంధిత వ్యక్తితో నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాలకోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

**- సీనియర్ ఎడిటర్**


ఒకసారి ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ తన విద్యార్థులకు ఒక పరీక్ష పెట్టాడు. వారిలో ఒక విద్యార్థిలేచి 'సర్ ! ఈ పేపర్‌లో ఇచ్చిన ప్రశ్నలన్నీ నిరుడిచ్చినవే కదా !!' అని అడిగాడు. దానికాయన ' దాన్ని గురించి అట్టే బాధపడకు. ఈ ఏడాది జవాబులు వేరుగా ఉంటాయి' అన్నాడు. ఈ ఉదాహరణ మన దేశానికీ, మన సివిల్ సర్వీస్ వ్యవస్థకూ ఖచ్చితంగా అతికినట్టు సరిపోతుంది. స్వాతంత్ర్యం వచ్చిన రోజున మనం ఎదుర్కొన్న ప్రశ్నలే ఈ రోజుకూడా అలాగే ఎదుర్కొంటున్నాం. అవి (1) దేశ పునర్నిర్మాణం ఎలా ఉండాలి? (2) సామాజిక న్యాయం ఎలా అందించాలి? (3) పేదరికాన్ని ఎలా తొలగించాలి? ప్రశ్నలయితే అవే...కానీ కారణాలు ఏవయినా జవాబులు మాత్రం ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. మన స్వాతంత్ర్య సమర సేనానులు రాజకీయ వ్యవస్థను, రాజ్యాంగాన్ని మనకిచ్చారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్నట్లు దేశం ముక్కలు చెక్కలవుతుందనే భయం కొద్దీ ఎప్పటికప్పుడు మనం 'సామాజిక న్యాయం' నినాదాన్ని జపిస్తూనే ఉంటాం. అలాగే మొదట్నించీ ఉంటూ...ఇప్పటికీ, రాబోయే మరో రెండు దశాబ్దాలకు కూడా తాజాగా ఉండే సమస్య-పేదరిక నిర్మూలన. నేను చదువు కోవడానికి అమెరికా వెళ్ళినప్పుడు అక్కడ సమాజాన్ని చూసి ఆశ్చర్యం వేసింది. మనకంటే తెలివితేటల్లో ఏ మాత్రం ఎక్కువగా లేని అమెరికా దేశస్థులు మనకంటే సంపన్నంగా ఎలా ఉన్నారనిపించింది. గత రెండు దశాబ్దాల్లో జనాభా నియంత్రణ పాటించి అద్భుత ఫలితాలు సాధించాం. దానికోసం మనం ఎవరినీ చంపుకుంటూ పోలేదుకదా !!! మరి పేదరికం విషయంలో అలా ఎందుకు చేయలేకపోతున్నాం! ప్రభుత్వం, పౌరసమాజం, ప్రైవేట్‌రంగం..ఉమ్మడిగా కృషి చేస్తే ఇది సాధ్యమే. ముఖ్యంగా లక్ష్యాలతో ఉత్తేజితమైన, సమర్థవంతమైన సివిల్ సర్వీస్ వ్యవస్థ పేదరిక నిర్మూలనకు చాలా కీలకం. ఆ పని ఇప్పుడే మొదలెడదాం...

**అనువాదం : ఎం. సరోజ**

# భారత దేశంలో సుపరిపాలన కృషి - పాలన సంస్కరణల స్వరూప ఆవిష్కరణ

భారతదేశానికి 1947లో వలస పాలననుంచి స్వాతంత్ర్యం లభించిన తర్వాత 1950లో గణతంత్ర రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చుకున్నాం. మారిన పరిస్థితులకు, స్వతంత్ర దేశంలో ప్రజాకాంక్షలకు అనుగుణంగా ఆనాటినుంచే సుపరిపాలన దిశగా పాలన వ్యవస్థ నిర్మాణంలో సంస్కరణలకు అవిరామ కృషి సాగుతోంది. వలస పాలకులు అడపాదడపా సంస్కరణలు చేపట్టినా అవన్నీ తమ ప్రభుత్వాన్ని బలోపేతం చేసుకోవడానికి ఉద్దేశించినవే. స్వాతంత్ర్యానంతరం 1950లో గోర్వాలా కమిటీ నివేదిక నుంచి 1953, 57 సంవత్సరాల్లో యాపిల్‌బీ నివేదికలదాకా పాలన సంస్కరణల వెల్లువ కొనసాగింది. ఈ పరిణామాలవల్ల 1964లో ఉన్నతస్థాయి "ప్రథమ పాలన సంస్కరణల కమిషన్" ఏర్పాటైంది. పాలన, విధానాలకు సంబంధించి అనేక అంశాలపై ఇది 20 నివేదికలిచ్చింది. వీటిలోని సిఫారసుల అమలు ద్వారా "మాయలేడి" వంటి సుపరిపాలన లక్ష్యం కోసం భారత ప్రభుత్వం నేటికీ అన్వేషిస్తూనే ఉంది. ఇందుకు కారణాలనేకం. ప్రధానంగా 1970, 80 దశకాల్లో రాజకీయ అనిశ్చితివల్ల పాలన సంస్కరణలు అంత చురుగ్గా సాగలేదు. తదనంతర కాలంలో ప్రజా పాలన సైద్ధాంతిక, ఆచరణాత్మక మార్పులకు లోనవడంతోపాటు "నూతన ప్రజా పాలన" (ఎన్‌పీఏ) భావన ఆవిష్కారం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇవన్నీ కలగలసి డాక్టర్ వీరప్ప మొయిలీ నేతృత్వాన "ద్వితీయ పాలన సంస్కరణల కమిషన్" 2005లో ఏర్పాటు కాగా, 2007లో నివేదిక సమర్పించింది. మొత్తం మీద ఈ పరిణామాలన్నీ దేశంలో పరిపాలనను ప్రభావితం చేశాయి.

**నూతన ప్రజా నిర్వహణ (ఎన్‌పీఎం) నమూనా–భారతదేశంలో పరిపాలన**

నూతన ప్రజా నిర్వహణ (ఎన్‌పీఎం)గా ప్రాచుర్యంలోకి వచ్చిన ఓ కొత్త ప్రజా పరిపాలన నిర్వహణ విధానం 1990 దశాబ్దం తొలినాళ్లలో అమెరికాసహా పారిశ్రామిక దేశాలలో వేళ్లూనుకోవడం ప్రారంభించింది. ప్రజా పరిపాలన ప్రపంచీకరణ ఫలితంగా ఎన్‌పీఎం భావన, దాని అనుబంధ సంస్కరణలు వర్ధమాన దేశాలకూ విస్తరించాయి. ఆ విధంగా పారదర్శక, ప్రజా సంక్షేమ దృష్టిగల' నిబద్ధత, జవాబుదారీతనం, ప్రతిస్పందన, సమగ్రతలతో కూడిన శ్రద్ధాపూర్వక ప్రభుత్వాన్ని ఎన్‌పీఎం నమూనా అందించింది.


**డా. ఆర్.బి. జైన్**

సామాజిక శాస్త్ర విభాగం, మాజీ డీన్, ఢిల్లీ విశ్వవిద్యాలయం


**భారత పాలన రంగంలో ఎన్‌పీఎం భావన ప్రవేశం**

అభివృద్ధి చెందిన దేశాలలో పరిణామాల ప్రభావం 1990 దశకం చివరలో భారతదేశం మీద కూడా పడింది. పరిపాలన వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు పునర్నిర్వచించడం అవసరమని ప్రభుత్వం భావించింది. ఆ మేరకు ప్రజా పరిపాలన దిశగా ఓ సూత్రప్రాయ ఉత్తమ నిర్వహణ విధాన నమూనాను అనుసరించాలని నిర్ణయించుకుంది... అది (అ) మరింత వ్యూహాత్మకంగా, ఫలితాలు లక్ష్యంగా (సామర్థ్యం, ప్రభావం, సేవా నాణ్యత)గల, నిర్ణయాత్మకతతో పాటు (ఆ) ప్రభుత్వ సంస్థల, కార్యాలయాల పనితీరులో నాణ్యతను మెరుగుపరిచేలా ఉండాలని నిశ్చయించుకుంది. పారదర్శకత, ప్రతిస్పందన తత్వం, జవాబుదారీతనం, భాగస్వామ్యం, పౌరహిత నిర్వహణ వంటి ఆదర్శాలను ఇముడ్చుకున్న – సరికొత్త పని సంస్కృతిని ప్రతిబింబించే – పరిపాలన మార్పులను ఆకాంక్షించింది. అలాగే (ఇ) మారుతున్న ధోరణులు, ప్రవర్తన, వైఖరిపరంగా అధికార యంత్రాంగ పునర్నవీకరణకు నిర్ణయించింది. యథాతథ స్థితిని సమర్థించడం కాకుండా ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణల ప్రవేశానికి అనుగుణంగా తాను పోషించాల్సిన కీలకమైన ఉత్ప్రేరక పాత్రను గుర్తించేలా అది రూపొందాలని కోరుకుంది. అంతేకాకుండా పని సంస్కృతిలో సంప్రదాయ విలువలు, నిబంధనలలో మార్పులతోపాటు విస్తృత సామూహిక సామాజిక లక్ష్యాల దిశగా కొత్త సాంకేతిక

ఆవిష్కరణలు, విజయాల విలువ, పోటీతత్వం, నిష్పాక్షికత, సమానత్వం తదితరాలను ఆమోదించేందుకు సిద్ధంగా ఉండాలని భావించింది.

**21వ శతాబ్దం ముంగిట పాలన, నిర్వహణాభివృద్ధిలో భారత్ అనుభవాలు**

రచయిత ఓ చోట నొక్కి చెప్పినట్లు ప్రభుత్వ వైఫల్యాలకు దాని నిర్మాణంలోని కొన్ని అంశాలను నిందించడం పొరపాటు. గడచిన 65 ఏళ్లకుపైగా కాలంలో ప్రభుత్వ, పాలన వ్యవస్థ సౌధం అక్కడక్కడ నెర్రెలివ్వడం, రంగు వెలసిపోవడం సర్వసాధారణం. కానీ, వర్ధమాన ప్రపంచంలో అనేక ఇతర దేశాల పాలన సౌధాలు కుప్పకూలిన లెక్కలేనన్ని ఉదాహరణలను పరిశీలిస్తే - భారత పాలన వ్యవస్థ మొత్తంమీద గట్టిగా నిలబడటమే కాదు... కాలానుగుణంగా ఎదురైన ఒడుదొడుకులను ప్రశంసనీయంగా తట్టుకుంటూ మనగలిగిందనే చెప్పవచ్చు.

అయితే, అలా మనుగడ సాగించడంతోపాటు గడచిన సుదీర్ఘ కాలంలో వ్యవస్థలోకి పాకిన అనేక తీవ్ర అక్రమాలు 'రాజ్యాంగాన్ని అమలు చేయడంకన్నా దాన్ని రచించడమే సులభం" అన్న వుడ్రో విల్సన్ సూక్తిని నిజం చేశాయి. దేశంలో పాలన వ్యవస్థను నడపాల్సిన మౌలిక బాధ్యతగల రాజకీయ, కార్యనిర్వాహక మేధావుల ద్వంద్వ విలువలే ఈ ఉల్లంఘనలకు అత్యంత ప్రాథమిక, ప్రధానమైన కారణం. ఇక రెండోది... దేశంలోని అన్ని వర్గాలవారి మధ్య రాజ్యాంగ హక్కులు, పాలనాధికారాల కోసం ఉత్సాహపూరిత పోటీ పెరుగుతూ వచ్చింది. కానీ, వాటికి అనుబంధంగా ఉండాల్సిన కర్తవ్య నిష్ఠమీద మాత్రం ఎవరూ శ్రద్ధ చూపలేదు. ఇక గణతంత్ర దేశంగా అవతరించిన తర్వాత తొలి రెండు దశాబ్దాల్లో ప్రజల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైఖరిలోని ప్రధాన లక్షణమైన సహనం కాస్తా అధికారం కోసం పోరాటంలో ఎక్కడో ఓ చోట మాయమైంది. మూడోది... అటు ప్రజా ప్రతినిధులలో, ఇటు పాలన యంత్రాంగంలో జవాబుదారీతనం, ప్రతిస్పందన తత్వం పూర్తిగా మృగ్యమై బాధ్యతాయుత ప్రభుత్వ లక్షణాన్ని నీరుగార్చాయి. రాజకీయ చాణక్య ప్రదర్శన, పరస్పర విమర్శలే తప్ప ప్రజల అవసరాలు, ఆకాంక్షలు తీర్చడంలో సాధించిన విజయం అతి స్వల్పమే. గొప్ప గొప్ప విధానాలు (పాలసీ), ప్రణాళికలు (ప్లాన్), కార్యక్రమాలు (ప్రోగ్రామ్), పథకాలు (ప్రాజెక్ట్) లెక్కకుమిక్కిలిగా తయారు చేయడమంటే మనకు మంచినీళ్ల ప్రాయం. కానీ, ఈ నాలుగు 'పి' లను చక్కగా ఆచరణలో పెట్టే ప్రణాళిక, చిత్తశుద్ధి లోపించింది. ఫలితం... 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అనే పరిస్థితి ఏర్పడింది. కాకపోతే అప్పుడప్పుడూ ప్రగతి రథం కొద్దిగా కదిలి స్వల్ప వృద్ధి నమోదు చేసిందంతే! ఇది చాలదన్నట్లు భారత్‌లో ప్రజల ఫిర్యాదులు, సమస్యలపై అధికార యంత్రాంగం చాలా నెమ్మదిగా, మందకొడిగా, కొన్ని సందర్భాల్లో అమానుషంగా కూడా స్పందిస్తుంది. ప్రపంచంలోని అధికార యంత్రాంగాల్లో అత్యంత అవినీతిమయమైనదిగా పేరుపడటం అన్నిటికన్నా దారుణమైన విషయం. నాలుగోది... దేశంలో పేదలు మరింత పేదలవుతూ వారి సంఖ్య పెరిగింది. అడ్డూఆపూ లేని జనాభా పెరుగుదల ఆర్థిక ప్రగతిని దాదాపు తుడిచిపెట్టేసింది. మన దేశానికి ఆర్థికంగా బలమైన మధ్యతరగతి వర్గం, శక్తిమంతమైన సాఫ్ట్‌వేర్ పరిశ్రమ, అణు సామర్థ్యం ఉన్నాయి. కానీ, భారతపౌరులు భారీ సంఖ్యలో ఇంకా పేదరికంలో మగ్గుతూ, అవకాశాల లేమితో కుంగిపోతూ పూట గడవాలంటే నానా కష్టాలూ పడక తప్పడంలేదు. ప్రభుత్వ సామర్థ్యం నేటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు. పెట్టుబడులకు, అభివృద్ధికి ప్రభుత్వపరంగా వనరుల కొరత తీవ్రంగానే ఉంది. స్థానిక స్వపరిపాలన సంస్థలు నిధుల లేమితో అల్లాడుతున్నాయి. కీలకమైన విద్య, ఆరోగ్యం, సంక్షేమం, మౌలిక సదుపాయాలు... అన్నిటినీ మించి ప్రజలకు అత్యంత అవసరమైన రక్షిత మంచినీరు వంటి ప్రాథమిక అవసరాలు తీరడమన్నది నేటికీ కలగానే ఉంది. దశాబ్దం కిందటితో పోల్చితే అనేకమంది పేదలు ప్రస్తుతం మరింత దుస్థితిలో కూరుకుపోయారు. పరిస్థితులు ఇలా ఉన్నప్పుడు 'ఐక్యరాజ్య సమితి ప్రగతి కార్యక్రమం' (యూఎన్‌డీపీ) రూపొందించే వార్షిక 'మానవాభివృద్ధి నివేదిక' భారతదేశం అట్టడుగు స్థానంలోనే ఉంటోందని పేర్కొనడంలో ఆశ్చర్యం ఏముంటుంది?

**సుపరిపాలనకు అవసరమైన వ్యూహాలు**

ఈ పరిణామాల నేపథ్యంలో సుస్థిర ప్రగతి దిశగా దేశానికి తోడ్పడగల విధానాలు, వ్యూహాలు ఏమిటన్న ప్రాథమిక ప్రశ్న తలెత్తడం సహజం. సుపరిపాలన వ్యవస్థకు అవసరమైన నిర్మాణాత్మక, వ్యవస్థాగత ఆవిష్కరణలతోపాటు అవినీతిరహిత సుస్థిర ప్రగతికి "నైతిక దృఢ నిశ్చయం" చాలా ముఖ్యం (ద్వివేది-1967' 607-9, 2001). పాలనలో ఆ దృఢ నిశ్చయాన్ని గుర్తించడం ద్వారా: సమాజ సేవకు నిజమైన అర్థం చెప్పేవిధంగా, సర్వేజనా సుఖినోభవంతు అన్న సూక్తికి అనుగుణంగా తమ కృషిని మళ్లించడం సాధ్యమవుతుంది. ఆ దిశగా సాగుతూ సర్వజన శ్రేయం సాధించాలంటే ప్రతి వ్యక్తి నైతిక బాధ్యత, జవాబుదారీతనం, త్యాగనిరతి, సహానుభూతి, సామాజిక న్యాయం, నిజాయతీలతో కూడిన కృషికి అంకితం కావాల్సి ఉంది. ఒక్కమాటలో చెబితే ఈ నైతిక దృఢ నిశ్చయమే సుపరిపాలన, అవినీతిరహిత సుస్థిర ప్రగతికి పునాది.

**నిర్ణాయక సుపరిపాలన నమూనా స్వీకారం**

ప్రస్తుత పరిస్థితుల రీత్యా మంచి నిర్వహణ విధానానికి అనువైన నిర్ణాయక నమూనాను స్వీకరించడం మనకిప్పుడు తక్షణావసరం. ఆ నమూనాలో రాజకీయ-నిర్వహణాత్మక, సుపరిపాలన నైతిక కోణాలను పొందుపరచాలి. అవేమిటంటే... (అ) నిర్ణయాధికారం దిశగా మరింత వ్యూహాత్మక లేదా ఫలితాలే లక్ష్యంగా (సామర్థ్యం, ప్రభావం, సేవా

నాణ్యతలతో) సాగడం' (ఆ) అత్యంత కేంద్రీకృత వ్యవస్థాగత నిర్మాణాన్ని తొలగించి – వనరుల కేటాయింపు, లక్షిత వర్గాలకు సేవలందించడం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకోగలిగే సరికొత్త గ్రామీణ, పట్టణ, పురపాలక అంగాలతో కూడిన వికేంద్రీకృత నిర్వహణ వ్యవస్థను ప్రవేశపెట్టాలి' (ఇ) తక్కువ వ్యయంతో అమలుచేయగల విధానాలద్వారా లభించే ఫలితాలను ప్రజలకు నేరుగా అందించగలిగే ప్రత్యామ్నాయాల అన్వేషణకు సౌలభ్యం ఉండాలి' (ఈ) పనితీరు మెరుగుకు కీలక అధికారాలు – బాధ్యతల మేళవింపుపై దృష్టి నిలపాలి. సమర్థ సేవలందించే యంత్రాంగపు ఒప్పందాలు అందులో భాగంగా ఉండాలి' (ఉ) ప్రజలకు ప్రభుత్వ సేవలందించే వ్యవస్థల మధ్యనే కాకుండా అంతర్గతంగానూ పోటీ వాతావరణాన్ని సృష్టించాలి' (ఊ) కేంద్ర స్థాయిలో వ్యూహాత్మక సామర్థ్యాలను బలోపేతం చేయాలి. బహిర్గత మార్పులు, భిన్న ప్రయోజనాలకు తగినవిధంగా, వేగంగా, తక్కువ వ్యయంతో ప్రభుత్వం స్పందించేందుకు అవి అనువుగా ఉండాలి' (ఎ) ఫలితాలు, వాటి సంపూర్ణ వ్యయ నివేదికల రూపకల్పనకు అవసరమైన జవాబుదారీతనం, పారదర్శకత ఉన్నతస్థాయిలో ఉండాలి' (ఏ) ఈ మార్పులన్నిటికీ మద్దతు, ప్రోత్సాహం ఇవ్వగల సేవలవారీ వ్యయ అంచనాల రూపకల్పన, నిర్వహణ వ్యవస్థలు ఏర్పాటు కావాలి' (ఐ) సరికొత్త ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు స్వీకరించడంతోపాటు రాజకీయ, పాలన వ్యవస్థల స్థాయిలో అవినీతి నిర్మూలనకు తగిన యంత్రాంగాన్ని రూపుదిద్దడం, ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలను బలోపేతం చేయడం' (ఒ) పురాతన అధికార యంత్రాంగపు పద్ధతుల స్థానే అత్యాధునిక పాలన విధానాన్ని అమలులోకి తెచ్చి, సేవా వ్యవస్థలను మెరుగుపరచడం ముఖ్యం. ఇందుకోసం నూతన ప్రజా నిర్వహణ (ఎన్‌పీఎం) సిద్ధాంతంలో అనువైన సూత్రాలను భాగం చేసుకోవాలి' (ఓ) ప్రభుత్వ వ్యవస్థలు, కార్యాలయాల పని వాతావరణాన్ని మెరుగుపరచాలి. సరికొత్త పని సంస్కృతిని, మారిన పాలన భాగస్వాముల ప్రవర్తనను ఇది ప్రతిబింబించాలి. అలాగే పారదర్శకత, ప్రతిస్పందనాత్మకత, జవాబుదారీతనం, భాగస్వామ్య తత్వం, పౌరహిత నిర్వహణ సూత్రాలను అందులో పొందుపరచాలి.

**ప్రభుత్వ – ప్రైవేట్ రంగాల సహోత్తేజం**

ప్రపంచీకరణ, తదనుగుణంగా చోటు చేసుకున్న వేగవంతమైన ఆర్థిక, సాంకేతిక మార్పులు ఆధునిక పాలన పద్ధతులను గణనీయంగా ప్రభావితం చేశాయనడంలో సందేహం లేదు. అంతర్జాతీయాకరణ పరిస్థితులలో పరిపాలన వాస్తవ నమూనాను ప్రభుత్వ– ప్రైవేట్ పాత్రధారుల పాలన సామర్థ్యంతో పోల్చి చూడవచ్చునన్న వాదన ఉంది. అలాగే అది ప్రజా శ్రేయస్సుకు మూలమైన సామూహిక వ్యూహంతో అనుసంధానమై ఉంటుందని మేధావులు అంటారు. అయితే, ఇక్కడో కీలక ప్రశ్న ఉద్భవిస్తుంది: ప్రైవేట్ పాలన కార్యకలాపాలు విస్తృత సామాజిక ప్రయోజనాలకు ప్రతిస్పందించేలా వినియోగించుకోగలమన్న హామీ ఎలా సాధ్యం? అందువల్ల జవాబుదారీతనం అన్నది కీలకమవుతుంది. దాంతోపాటు ఈ రోజుల్లో 'మంచి ప్రభుత్వం' ఒక అంశంగా 'ప్రభుత్వ–ప్రైవేటు సామాజిక భాగస్వామ్యం' అనే ఓ కొత్త నమూనాపైనా చర్చ సాగుతోంది. ఇందులో లాభార్జన దృష్టికి అతీతంగా ఇటు ప్రైవేట్ భాగస్వామ్య సంస్థలు, అటు ప్రభుత్వం సమాజ శ్రేయస్సు కోసం ఉమ్మడిగా కృషి చేస్తాయి. భారత్ వంటి అనేక వర్ధమాన దేశాల్లో ఈ నమూనాను అమలు చేస్తూ, విజయాలు సాధిస్తున్న ఉదాహరణలు కూడా ఉన్నాయి. లాభార్జన ధ్యేయం నుంచి లక్ష్యసాధన దిశగా దృష్టి మళ్లించిన కారణంగా అభివృద్ధి ప్రక్రియకు ఇది ప్రధానంగా దోహదం చేస్తుంది. ఇలాంటి లాభార్జన దృష్టిలేని సంస్థలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ప్రయోజనాలకు వారధిగా నిలుస్తాయి. తద్వారా అభివృద్ధిలో పారిశ్రామిక రంగ ప్రమేయం పెరిగేలా నిర్దిష్ట ప్రోత్సాహక, ఆర్థిక అడ్డంకులను అధిగమించేందుకు తోడ్పడతాయి. ఇందులో భాగంగా అనేకరకాల ప్రజోపయోగ ఉత్పత్తులతోపాటు సురక్షిత, ప్రభావవంతమైన ఔషధ ఆవిష్కరణకూ సహాయకారులవుతాయి.

**సుపరిపాలనకు ప్రాథమిక అవసరం జవాబుదారీతనం**

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ప్రజా సంబంధ కార్యక్రమాల్లో పాలుపంచుకునే ప్రభుత్వోద్యోగులు, ఇతరుల ప్రతిస్పందనాత్మకతకు జవాబుదారీతనం భావనను కొలమానంగా పరిగణిస్తే– విభిన్న సంస్థాగత ఏర్పాట్లు భిన్నతరహాల ప్రతిస్పందనాత్మకతకు సానుకూలమవుతాయా? అన్న ప్రశ్న ఉద్భవిస్తుంది. అయితే, దీన్ని అంచనా వేసేందుకు వివిధ కోణాల సమాహారమైన పద్ధతులను అనుసరించాల్సి ఉంటుంది. సంప్రదాయ విధానాలపై ఆధారపడిన లేదా ఎగువనుంచి దిగువకు సాగే చర్యలు జవాబుదారీతనం సంస్కృతిపై ఏకమొత్తం మార్గదర్శకంగా నిలవబోవు. సేవలందించే వ్యవస్థలు/ఏజెన్సీల వంటి మరింత సంక్లిష్ట రూపాల దిశగా వెళుతున్నందువల్ల ఇతర స్థాయిలలో జవాబుదారీతనం అంచనాకు గతిశీల ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుంది. పరిణామం, అనుసరణ, కొన్ని సందర్భాల్లో సంక్షోభాలు వంటివి కూడా ఈ ప్రక్రియలో భాగమవుతాయి. ఈ అన్ని సందర్భాల్లోనూ సంస్థాగత అభివృద్ధి వాటిలో ఇమిడి ఉండాలి. బలమైన పార్లమెంటరీ కమిటీలు, పరిష్కర్తల వ్యవస్థ బలమైన పాత్ర పోషించడంద్వారా ఎగువనుంచి దిగువకు పాలన సౌధం మరింత శక్తిమంతం అవుతుంది. ఫలితాలే ధ్యేయంగాగల, సంయుక్త పద్ధతులను అనుసరించే వ్యవస్థలలో సమర్థ సమాంతర జవాబుదారీతనానికి ఉపకరణాలు భిన్నంగా ఉండాలి. ఈ రెండు విషయాల్లోనూ తక్షణ ప్రతిస్పందన సమాచారం లేదా సృజనాత్మకతలపై దృష్టి సారిస్తే సంస్థాగత ప్రక్రియ పునఃపరిశీలనకు ఓ మార్గంగా ఉపయోగపడతాయి. అదే సమయంలో పునఃనియంత్రణ ప్రతికూలతలకు తావుండదు. ఇలాంటి సరికొత్త జవాబుదారీతనం

తనదైన చర్యలు, ప్రమాణాలు, నిబంధనల వ్యవస్థను రూపొందించుకునేందుకు కొంత సమయం తీసుకుంటుంది. బహుముఖ జవాబుదారీతనం అంటే... బహుళ చర్యలు, కొత్త నిర్దేశకాలతో (కాంస్పిడెన్-2002, 21-40) కూడిన ప్రధానమైన దశ కావచ్చు.

**ఈ సుపరిపాలన భావన, సమాచార సాంకేతికత**

సమాచార సాంకేతికత (ఐటీ-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) విప్లవంతో సుపరిపాలనకు దాన్నో సాధనంగా స్వీకరించడంపై దృష్టి సారించారు. ప్రపంచమంతా ఇప్పుడు దీన్ని గురించే చర్చించుకుంటోంది. ప్రభుత్వం-పౌరుల మధ్య ఈ-పరిపాలన సున్నిత, సజావైన సంబంధాలను నెలకొల్పుతుంది. మానవ ప్రమేయంతో సాగే పాలనకు ఇది పూర్తి ప్రత్యామ్నాయం కాకపోయినా దాన్ని పరిమితంగా అమలు చేయడం కూడా దైనందిన కార్యకలాపాలు చక్కగా సాగిపోయేందుకు తోడ్పడుతుంది. స్థూలంగా ప్రభుత్వం-పౌరుల మధ్య సాగే నాలుగు సాధారణ లావాదేవీల్లో సంతృప్తికర పాత్ర పోషిస్తుంది: అవేమిటంటే... (1) బిల్లులు, పన్నులు, వినియోగ రుసుములు తదితరాల చెల్లింపు (2) ఆస్తుల క్రయవిక్రయాలు, జనన-మరణ నమోదు, వాహనచోదక అనుమతి (ఉదాహరణకు తమిళనాడు రాష్ట్రంలో 72 రకాల దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) వగైరా... (3) సమాచారం కోరడం (4) ఫిర్యాదులు దాఖలు చేయడం. ఈ-పరిపాలన వల్ల పట్టణాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య దూరం తరిగిపోతుంది. సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవచ్చు. వ్యయాన్ని పరిమితం చేయవచ్చు. పాలన వ్యవస్థలో లోపాలను అరికట్టవచ్చు. కార్యాలయాల్లో సిబ్బంది నిరంకుశత్వం బెడద ఉండదు. కౌంటర్ల దగ్గర బారులుతీరాల్సిన బాధ ఉండదు. అయితే, ఈ-పాలన అన్నది సుపరిపాలనకు ఒక ఉపకరణం మాత్రమేగానీ, ప్రతిస్పందించే అధికారులకు ప్రత్యామ్నాయం కాజాలదన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. అంతేకాదు.. రాజకీయ వ్యవస్థ దీన్ని ఆమోదించగలగాలి. లేకపోతే అది అధికారయంత్రాంగం చేతిలో ఆటబొమ్మగా మారే ప్రమాదం ఉంది. అయితే, అత్యధిక జనాభా నిరక్షరాస్యులుగా ఉన్న భారత్‌వంటి దేశంలో సరికొత్త ఆవిష్కరణలను వినియోగంలోకి తేవడంపై ఆసక్తిగలవారికి ఈ కొత్త విధానంలో పాలన సౌధం పునర్నిర్మాణం ఒక సవాలే.

**పౌర ప్రాధాన్యంగల సుపరిపాలన భావన**

ఈ కార్పొరేట్ సహస్రాబ్ది వాటాదారుల... అంటే పౌరుల ప్రయోజనాలు ప్రధానంగాగల ఓ కొత్త పరిపాలన భావనను మన దృష్టిలోకి తెచ్చింది. పారదర్శకత, జవాబుదారీతనం, ప్రతిభ పునాదులుగా నిర్వహణ, 'ఇతరుల కోసం తాపత్రయపడే' నైతికత, నీతిసూత్రాల పాత్రను ఇది సూచిస్తుంది. ఒక నైతిక సంస్థ, అందునా ప్రభుత్వం కొన్ని విలువలతో ప్రజల పక్షాన నిలవడమే కాదు... ఓ సానుకూల దృక్పథంతో నడుస్తుంది. తద్వారా సంస్థలో ప్రతి సభ్యుడు అంతర్గతంగా సొంత భావనను, విశ్వసనీయతను పాటించే సంస్కృతిని సృష్టిస్తుంది. ఆచరణాత్మక విధానాల్లో విలువలతో విధులు నిర్వహించే దిశగా అన్ని విస్తృత స్థాయిలలో చర్చకు నాయకులు బాధ్యత తీసుకునేలా చూస్తుంది. ప్రభుత్వం, ప్రజా పాలనలో ఆధునికీకరణ ప్రభుత్వ బాధ్యతలను పునర్నిర్వచిస్తుంది. ఈ 21వ శతాబ్దపు ఐటీ/ఈ-రాజ్య వ్యవస్థ ప్రభుత్వ, వాణిజ్య, సామాజిక రంగాల మధ్య విధులు, బాధ్యతలను పునర్విభజిస్తుంది. ఇందుకోసం నాణ్యత నియంత్రణ, బడ్జెట్/వ్యయ లబ్ధి విశ్లేషణల వంటి ఆధునిక నిర్వహణ మెలకువలను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. భవిష్యత్తులో ప్రభుత్వాధికార యంత్రాంగాలు ప్రజలకు సేవలందించడంలో ఫలితాలు లక్ష్యంగా పనిచేస్తాయి. ప్రజా పాలనలో ప్రాథమిక మార్పులు తేవడానికి ఆధునిక నిర్వహణ, ఈ-ప్రభుత్వం రెండు కేంద్రకాలుగా తమవంతు పాత్ర పోషిస్తాయి. అంటే స్వల్ప వ్యయంతో అధిక ఫలం లక్ష్యంగాగల పరిపాలన అన్నమాట. ఈ- ప్రభుత్వ పథకాలన్నవి ప్రభుత్వాంగాలను, యంత్రాంగాలను ఆధునికీకరించేవి మాత్రమే కాదు... ప్రజానీకానికి ప్రభుత్వ విధానాలను మరింత పారదర్శకంగా అందుబాటులోకి తెచ్చేవిగా ఉంటాయి. దీంతోపాటు సిబ్బంది మరింత జవాబుదారీగా ఉండాలని డిమాండ్ చేసేలా వారిలో చైతన్యం తెస్తాయి.

**సుపరిపాలన కోసం అవినీతిపై పోరాటం**

ఇప్పటిదాకా మనం చర్చించుకున్న దాన్నిబట్టి నాణ్యతమైన పరిపాలన అన్నది అవినీతిరహిత పాలన వ్యవస్థద్వారా మాత్రమే సాధ్యమని స్పష్టమవుతోంది. సుస్థిర అభివృద్ధి కోసం అవినీతిపై పోరాటానికి ఏం కావాలంటే... (అ) అవినీతి వర్తనులకు అవకాశాలు తగ్గించడం, ప్రోత్సాహకాలు నిలిపివేయడంతోపాటు ప్రభుత్వాధికారులలో జవాబుదారీతనం భావనను ప్రోది చేయడం (ఆ) తప్పుచేసిన వారిపై నిర్దిష్ట వ్యవధిలో సత్వర విచారణ, తగిన శిక్ష పడేవిధంగా అవినీతి నిరోధక చర్యలను ప్రభావవంతంగా అమలు చేయడం. దాంతోపాటు అవినీతి నిరోధక చర్యల అమలుకు ఓ గట్టి రాజకీయ సంకల్పం, ప్రణాళికల అమలుకు కట్టుబాటు కలిగి ఉండటం' న్యాయ, పాలన చర్యల అమలులో కిందిస్థాయి నుంచి ప్రజా భాగస్వామ్యం కల్పించడం' తద్వారా ప్రజా జీవనంలో అవినీతికి వ్యతిరేకంగా జనాన్ని చైతన్యపరచడం అవసరం. ఈ ప్రాథమిక పరిస్థితుల కల్పనతోపాటు అవినీతిపై పోరాటనికి... (అ) జాతీయ స్థాయిలో సమన్వయ సంస్థ ఏర్పాటు' అవినీతి వ్యతిరేక వ్యూహం, దాని అమలు పర్యవేక్షణ దీని బాధ్యతలుగా ఉండాలి. ఈ సంస్థ పనితీరును పరిశీలించే అధికారాలుగల పౌర పర్యవేక్షక వ్యవస్థ ఉండాలి' (ఆ) అవినీతి కేసుల పరిశోధన, దర్యాప్తు కోసం ఉన్నతస్థాయి, స్వతంత్ర విచారణ సంస్థ ఏర్పాటు కావాలి' (ఇ) ఇటువంటి కేసులను త్వరగా తేల్చేవిధంగా

ఏకబిగిన విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు' (ఈ) ఎన్నికల చట్టాలు, ఆర్థిక నియంత్రణల పూర్తిస్థాయి ప్రక్షాళన, సంస్కరణలు తేవాలి. అవినీతికి పాల్పడితే కఠిన దండన తప్పదన్న సంకేతాలతో అలాంటి ఆలోచన కలగకుండా చూడటం' (ఉ) కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో మంత్రిత్వ శాఖలు, విభాగాల సంఖ్యను వీలైనంత తగ్గించడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశించడాన్ని నిరుత్సాహపరచడం' (ఊ) అవినీతి నిరోధక వ్యవస్థలకు ప్రత్యేక సాంకేతిక తోడ్పాటు అందించడం... అవినీతి నిరోధంపై ఉన్నత స్థాయిలో సదస్సుల నిర్వహణ లేదా వ్యూహాత్మక సంప్రదింపులు లేదా విదేశాల్లో దాచిన నల్లధనం వెలికితీతకు అంతర్జాతీయ పరిశోధన సంస్థల సేవల స్వీకరణ.. కావాలి.

**నల్లధనం వెలికితీత – పన్ను సంస్కరణల అవసరం**

నల్లధనం వెలికితీతవైపు భారత్ ఇప్పుడు శరసంధానం చేసింది. పన్నుల ఎగవేతదారులు దాచిన నల్లధనంపై ప్రభుత్వం 2012 మే 21న పార్లమెంటుకు శ్వేతపత్రం సమర్పించింది. దీంతోపాటు విదేశాల్లో భారతీయ కుబేరులు దాచిన ధనరాశులపై స్వతంత్ర సంస్థల అంచనాలను కూడా వెల్లడిరచడంద్వారా అవినీతి నిర్మూలన దిశగా తొలి అడుగు వేసింది. నల్లబజారుకు కారణమయ్యే కొరతల గురించి ఎట్టకేలకు దేశ విధాన నిర్ణేతలు బహిరంగంగానే ఆత్మశోధన చేసుకుంటున్నారు. వనరులను మూలకు నెట్టేసే నియంత్రణ యంత్రాంగం, అప్రమత్తత లోపించిన పోలీసు వ్యవస్థ, దేశంలో సమాంతర ఆర్థిక వ్యవస్థ ఎల్లలేకుండా పెరిగేందుకు కారణమవుతోంది. ఈ పరిస్థితుల్లో నల్లధనం నిరోధానికి ఇతరత్రా చర్యలతోపాటు గణక నిపుణుల జవాబుదారీతనాన్ని పెంచడం, అవినీతిపై పోరాడేవారికి రక్షణ కల్పించడం, సామాజిక విలువలను ప్రోదిచేయడం వంటి చర్యల గురించి శ్వేతపత్రంలో చర్చించారు.

**ద్రవ్యోల్బణం అదుపు– ధరల పెరుగుదల నియంత్రణ**

ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరంగా చేయాల్సిన పని ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం. అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతూ ప్రజలను ఆర్థిక ఒత్తిడిలోకి నెట్టేస్తున్న దుష్టశక్తి ఇదే. ఈ విషయంలో తాత్కాలిక ఉపశమన చర్యలకన్నా నిర్దిష్ట విధానం చేపట్టడం తక్షణావసరం.

ఉపసంహారం

పాలనలో నైతిక నిబద్ధత, స్వచ్ఛతకు హామీ ఇవ్వాలంటే అవినీతికి తావుండరాదు. ప్రజా జీవితానికి సంబంధించి ప్రతి అంశంలో ప్రభావవంతమైన చట్టాలు, నియమ నిబంధనలు ఉండటం ఎంత ముఖ్యమో – వాటిని సజావుగా, కచ్చితంగా అమలు చేయడం అంతే ప్రధానం. ప్రభుత్వ వ్యయంలో కోత, ఉద్యోగుల సంఖ్య తగ్గింపు, వ్యవస్థాగత విలువల్లో మార్పువంటి తన లక్ష్యాల నుంచి ఉద్భవించిన కొన్ని నైతికపరమైన సమస్యలను నూతన ప్రజా నిర్వహణ (ఎన్‌పీఎం) ఉద్యమం ఎత్తిచూపింది. ప్రైవేటీకరణ గురించి ఎన్‌పీఎం నొక్కి చెబుతున్నా, రాజ్యానికి అంతిమంగా నిర్వాహక బాధ్యత ఉంటుందన్న వాస్తవాన్ని అది మార్చజాలదు. అన్ని రాజకీయ, పాలన ప్రక్రియలను రాజ్యం పర్యవేక్షించాల్సి ఉంటుంది. పౌరుల సంతృప్తితోపాటు సమర్థత, ప్రభావశీల, జవాబుదారీతనాలను ఆచరించడంపైనా దృష్టి పెట్టాల్సి ఉంది. ఎన్‌పీఎం భావన ప్రభుత్వ పారదర్శకతను, వినియోగదారు ప్రధాన యోచనను ప్రోత్సహిస్తుంది. ప్రజా సేవలను కాంట్రాక్టుకు ఇవ్వడం, వెలుపలి మార్గాల్లో అందించడం వంటి వినూత్న రూపాలకు ప్రాధాన్యమిస్తుంది. రాజ్యం తరఫున ప్రజలకు సేవలందించడంలో పౌర ఉద్యోగులతోపాటు ప్రైవేటు, బయటి సంస్థల కొత్త విధి నిర్వహణదారుల నైతిక నిబద్ధతపై దృష్టి పెడుతుంది. భారత పాలన వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తెచ్చేదిశగా ఇటీవల వరుస సంస్కరణలు చేపట్టడంతోపాటు అనేక వ్యూహాలు రచించారు (జైన్–2006, పిపి 539–65). అవేమిటంటే... (అ) ప్రభుత్వ విభాగాల్లో పౌర సేవాపత్రం ఏర్పాటు (ఆ) సమాచార హక్కు చట్టం–2005 (ఇ) క్షేత్రస్థాయిదాకా ఈ–పరిపాలన. వీటితోపాటు పరిపాలనలో నైతికతపై రెండో పరిపాలన సంస్కరణల కమిషన్ సిఫారసు (2007)లను కూడా అమలు చేసే అవకాశాలున్నాయి. ఈ మేరకు ప్రతిపాదిత ప్రజా సేవల బిల్లు, మేల్కొలుపు (విజిల్ బ్లోయింగ్) చట్టం, లోక్‌పాల్ చట్టం తేనున్నారు. తద్వారా అవినీతిపై పోరాడే ధీరుల రక్షణకు కట్టుబడతామని, ప్రభుత్వంలో ఎంత ఉన్నతస్థాయిలోని వారైనా అవినీతి అధికారుల ఆటకట్టుకు సిద్ధమని చాటుకోనున్నారు. ప్రజా ప్రతినిధులలో, న్యాయ వ్యవస్థలో, స్వచ్ఛంద సంస్థలలో, నైతిక విలువల ప్రోదికి చర్యలు తీసుకోనున్నారు. సంక్లిష్ట పార్లమెంటరీ ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగమైన చట్టసభ ఆరు దశాబ్దాల ఉజ్వల మనుగడను పూర్తి చేసుకున్న నేపథ్యంలో “మాయ లేడి” వంటి మెరుగైన పాలనను ఈ నమూనా పట్టి తేగలదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ ప్రక్రియలకు పునరుత్తేజం ఇచ్చేందుకు భారత్ చేపట్టాల్సిన రాజకీయ, ఆర్థిక సంస్కరణలు ఎలా ఉండాలంటే... “స్వేచ్ఛ, సమానత్వం, త్యాగం వంటి మన వ్యవస్థాపక ఆదర్శాలను పునఃశోధించి, ఇతర దేశాల్లోనూ వాటిని ప్రతిబింబింపజేయాలి. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య ప్రక్రియలు, సుపరిపాలనను ప్రోత్సహించే దిశగా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), అంతర్జాతీయ ఎన్నికల వ్యవస్థల సంస్థ 2012 మే 17న ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం అత్యంత బలంగా చెప్పిందేమిటంటే... “వర్ధమాన ప్రజాస్వామ్యాలకు భారత్ ఒక విశిష్ట నమూనా కాగలదు. ప్రపంచవ్యాప్తంగాగల ఎన్నికల నిర్వహణ వ్యవస్థల మధ్య చర్చలకు వేదికగా నిలుస్తూ ప్రజాస్వామ్య విలువలకు, ఎన్నికల నిర్వహణ నైపుణ్యానికి కీలక నిధిలా సేవలందించగలదు.

***అనువాదం : ఇమ్మానేని కృష్ణమోహన్***

*17వ పేజీ తరువాయి...*

## ప్రభుత్వోద్యోగాల్లో సంస్కరణలు - నూతన యాజమాన్య పద్ధతుల ఆవశ్యకత

**ప్రభుత్వోద్యోగులపట్ల నమ్మకం-నిర్వహణా సంస్థల సాయం :**

**ఇప్పుడున్న పద్ధతిలో ప్రభుత్వ పనితీరు అంతా మంత్రిత్వ శాఖలు, శాఖాధిపతుల వద్ద కేంద్రీకృతమయి ఉంది. ఈ పద్ధతి మార్చి, క్షేత్రస్థాయిలో పథకాలు, కార్యక్రమాల అమలులో పనిచేసే సిబ్బందికి ఫలితాలను రాబట్టడానికి అవసరమయిన స్వేచ్ఛ కల్పించాలి.**

బ్రిటన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జపాన్, అమెరికావంటి చాలా అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసి పని నిర్వహణలో మంచి సామర్థ్యం కనబరిచే హామీతో ముందుకొచ్చే ప్రైవేట్ సంస్థలకు పలు ప్రభుత్వ కార్యక్రమాలు అప్పగిస్తున్నారు. ఈ విషయంలో బ్రిటన్ మంచి ఫలితాలను సాధిస్తున్నది. 'ఇటీవలి దశాబ్దాల్లో బాగా విజయవంతమైన ఏకైక సంస్కరణ' అని బ్రిటన్ ప్రభుత్వ, పౌరసేవల పార్లమెంటరీ కమిటీకూడా ప్రశంసించింది. ఇతర దేశాల అనుభవాలను బాగా అధ్యయనం చేసి భారత్‌కూడా ఇటువంటి చర్యలు చేపట్టాలి. దీనివల్ల ప్రభుత్వం పౌరులకు అందించే సేవల్లో ప్రమాణాలు, సామర్థ్యం పెరగడమేకాక, భారీ ఎత్తున ప్రభుత్వ నిధులుకూడా ఆదా అవుతాయి. దీనితో వృత్తినైపుణ్యం ఉన్న కొత్త యాజమాన్య విధానాలకు ప్రభుత్వం తెరదీసినట్లవుతుంది.

**అసలు సవాల్ :**

ప్రభుత్వోద్యోగ వ్యవస్థను సంస్కరించడం ప్రభుత్వానికి అంత తేలికయిన పని కాదు. మొట్టమొదటి గండం ఉద్యోగులనుండే ఎదురవుతుంది. స్వార్థ ప్రయోజనాలు ఎక్కడ దెబ్బతింటాయోననే భయంతో సామర్థ్యం పెంపు, బాధ్యతల పెంపువంటి సంస్కరణలకు వారు ససేమిరా అంగీకరించరు. అసమర్థ, అవినీతిమయమైన సివిల్ సర్వీసెస్ వ్యవస్థకూడా అధికారంలో తమ మాటవినే రాజకీయ నాయకుడినే కోరుకుంటుంది. **అందుకే నోబెల్ బహుమతి గ్రహీత గున్నార్ వార్డల్ భారత్ దేశాన్ని 'సాఫ్ట్ స్టేట్'గా (మృదువైన భారత్)గా అభివర్ణించాడు. ఎవరినీ ఇబ్బందిపెట్టే నిర్ణయాలు, కఠిన నిర్ణయాలను భారత్ నాయకులు తీసుకోలేరంటూ ఈ వ్యాఖ్య చేసారు.** అందువల్ల ప్రభుత్వ యంత్రాంగంలో అర్థవంతమైన సంస్కరణలు కావాలంటే అత్యున్నత స్థాయి రాజకీయ వ్యవస్థలోకూడా సంకల్పం అంత బలంగా ఉండాలి. పేదరికం, నిరక్షరాస్యత, పోషకాహారలోపంవంటి రుగ్మతలు లేకుండా భారతదేశం ఆరోగ్యంగా ఆనందంగా ఐశ్వర్యంతో ఉండాలంటే ప్రభుత్వ ఉద్యోగవ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రభుత్వం గుర్తించాల్సిన సమయమిది.

*అనువాదం : ములుగు రాజేశ్వరరావు*

## మీకు తెలుసా ?

**లండన్ ఇంటర్ బ్యాంక్ ఆఫ్ రైరేట్ (ఎల్.ఐ.బి.ఓ.ఆర్) :**

లండన్ అంతర్ బ్యాంకుల వడ్డీరేటు అనే పడికట్టును మొదటి సారిగా 1986లో అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీల్లో ఉపయోగించారు. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకుల మధ్య జరిగే లావాదేవీల వడ్డీరేట్లలో ఈ ఎల్ఐబిఓఆర్ అత్యంత ప్రామాణికమైనది. అంతర్జాతీయ బ్యాంకుల విపణిలో ప్రస్తుతం దాదాపు 350 ట్రియన్ డాలర్ల మేర రేటు చలామణిలో వుంది.

బ్రిటీషు బ్యాంకర్ల అసోసియేషన్ ఈ రేటును ప్రతిరోజూ నిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత నమ్మదగిన బ్యాంకుల అంతర లావాదేవీల ఆధారంగా ఈ రేటు నిర్ణయిస్తారు. అమెరికా, కెనడా, స్విట్జర్లాండ్, బ్రిటీష్ వంటి అనేక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ లావాదేవీలకోసం ఈ రేట్లపై ప్రధానంగా ఆధారపడుతున్నాయి.

అయితే ఆధునిక ప్రపంచంలో కాదేదీ స్కాములకనర్హం" అన్నట్లుగా అమెరికన్, యూరోపియన్ బ్యాంకులు తమకు అనుకూలంగా ఈవడ్డీ రేటునుమార్చినట్లు 2012వ సంవత్సరంలో అనేక ఆరోపణలువచ్చాయి. ఈ ఆరోపణలపై ప్రపంచ వ్యాప్తంగా చేసిన పరిశీలనలో వర్తకులు, బ్రోకర్లు ప్రామాణికతను (benchmark) మార్చినట్లు వెల్లడయింది.

**భౌగోళిక సూచికలు**

ఏదైనా ఒక ప్రత్యేక ప్రాంతం నుండి వచ్చిన ఉత్పత్తికి ఈ సూచికలను వాడతారు. ఆయా ఉత్పత్తుల లక్షణాలు ప్రయోజనాలు వంటివి తెలుసుకోవడానికి ఈ సూచిక ఉపయోగపడుతుంది. అనగా మన రాష్ట్రంలో బందరు లడ్డు కొండపల్లి బొమ్మలు, కాకినాడ కాజ, వెంకటగిరి చీరలు వంటివి అన్నమాట! ఈ సూచికతో ఆయా ఉత్పత్తుల నాణ్యత, పనితనాలపై మినిమమ్ గ్యారంటీ ఉంటుంది. పారిశ్రామిక ఉత్పత్తుల రక్షణ సమావేశం పారిస్ వారి తీర్మానం ఆర్టికల్ 1(2) మరియు 10 ప్రకారం ఈ సూచికలు మేధోసంపత్తి హక్కుల (ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్)లో భాగం అంతేకాదు, ట్రిప్స్ (మేధోసంపత్తి హక్కులకు సంబంధించిన వాణిజ్య అంశాలు) ఒప్పందంలోని 22,24 ఆర్టికల్స్ క్రింద ఈ భౌగోళిక సూచికలకు రక్షణ ఉంది. అంటే గ్యాట్ ఒప్పందం పరిధిలో ఉంటాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఓ సభ్యదేశంగా మన దేశం ఈ సూచికలకు సంబంధించి 1999లో జాగ్రఫికల్ ఇండికేషన్స్ ఆఫ్ గూడ్స్ (రిజిస్ట్రేషన్ & ప్రొటెక్షన్) చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం సెప్టెంబరు 15,2003 నుండి అమలులోకి వచ్చింది. అంటే ' ఆచట పుట్టిన చివురు కొమ్మయినా చేవకలదే' అన్న నానుడికి నేటి భారతం చట్టపరమైన రక్షణ కల్పించిందన్నమాట! ఈచట్టం వల్ల నిర్దేశిత ప్రాంతం వారు తప్ప మిగిలిన ప్రాంతాలవారు ఈ సూచికను ఉపయోగించరాదు. ఇంకా వివరంగా చెప్పాలంటే ఒంగోలులో తయారైన లడ్డూను బందరు లడ్డుగా చెలామణి చేయరాదు. 2004-05లో ఈ చట్టం క్రింద రక్షణపొందిన మొట్టమొదటి ఉత్పత్తి డార్జిలింగ్ టీ, కాలక్రమేణా చందేరీ దుస్తులు, కాంచీపురం సిల్క్‌వంటి 192కు పైగా ఉత్పత్తులు ఈచట్టం క్రింద నమోదు చేసుకున్నాయి. *యోజన సంపాదకవర్గం*

Civils - 2014
APPSC
VRO/VRA
SSC, RRB
IBPS (PO)
CWC Exams,




# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. భారత రాజ్యాంగంలో ఖైదీల క్షమాభిక్ష గురించి తెలియచేసే అధికరణాలు (ఆర్టికల్స్) ఏవి?
(ఎ) ఆర్టికల్ 72 & 161 (బి) ఆర్టికల్ 13
(సి) ఆర్టికల్ 14 (డి) ఆర్టికల్ 3
2. డిపాజిటర్ ఎడ్యుకేషన్ & ఎవేర్‌నెస్ ఫండ్‌ని ఎవరు ప్రారంభించదలిచారు?
(ఎ) ఆర్‌బిఐ (బి) ఎస్‌ఇబిఐ
(సి) ఐఆర్‌డిఎ (డి) యుటిఐ
3. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఫెడరేషన్ కప్ : ఫుట్‌బాల్ (ఇండియాలో)
(బి) డేవిస్ కప్ : టెన్నిస్
(సి) రంజీట్రోఫీ : క్రికెట్ (డి) పైవన్నీ
4. 900 MHz & 1800 MHz బ్యాండ్‌ల స్పెక్ట్రం వేలం ద్వారా కేంద్రానికి సుమారు ఎంత ఆదాయం లభించనున్నది?(కోట్ల రూపాయల్లో)
(ఎ) రూ. 54,600పైగా (బి) రూ. 32,000
(సి) రూ. 20,000 (డి) రూ. 30,000
5. మార్చ్ 2014 ఆఖరుకి భారతీయ బ్యాంకుల నాన్ ఫెర్‌ఫార్మింగ్ ఎస్సెట్స్ (ఎన్‌పిఎ) రేషియో ఎంతకు పెరగనున్నది?
(ఎ)7.6% (బి) 4.4% (సి) 3% (డి) 5%
6. సెంట్రల్ ఆఫ్రికా రిపబ్లిక్ (సిఎఆర్) దేశ రాజధాని ఏది?
(ఎ) హోమ్స్ (బి) బాంగుయ్
(సి) మొగడిషూ (డి) హరారే
7. 'రూథ్' తుఫాన్ ఏ దేశాన్ని తాకింది?
(ఎ) ఇంగ్లాండ్ (బి) రష్యా
(సి) ఉక్రెయిన్ (డి) థాయ్‌లాండ్
8. ఏవి వైట్ లేబుల్ ఎటిఎంలను ఏర్పాటుచేశాయి?
(ఎ) టాటా కమ్యూనికేషన్స్ పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్ (బి) ప్రిజం పేమెంట్ సర్వీసెస్ ప్రై.లి. (సి) ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ & వక్రాంజీ లిమిటెడ్(డి) పై నాలుగు
9. 2014 వింటర్ ఒలింపిక్ క్రీడలు ఎక్కడ నిర్వహించారు?
(ఎ) సోఛి , రష్యా (బి) కెనడా
(సి) లండన్ (డి) బ్రెజిల్
10. 2014 వింటర్ ఒలింపిక్ క్రీడల చిహ్నం ఏది?
(ఎ) పోలా (ధృవప్రాంతపు) ఎలుగుబంటి
(బి) ఏనుగు (సి) గుర్రం (డి) జిరాఫీ
11. భారతదేశం నుండి ఎవరు, 2014 వింటర్ ఒలింపిక్ క్రీడలలో పాల్గొన్నారు?
(ఎ) శివకేశవన్ (బి) నదీం ఇక్బాల్
(సి) హిమాంశుఠాకూర్ (డి) పైవన్నీ
12. వీర్‌సావర్కర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఎక్కడుంది?
(ఎ) పోర్ట్ బ్లెయిర్ (బి) మాల్దీవులు
(సి) లక్ష్యద్వీప్ (డి) చండీఘర్
13. అండమాన్ & నికోబార్ దీవులలో యాత్రా ప్రదేశాలేవి ?
(ఎ) హావ్‌లాక్ (బి) రాస్ ఐలాండ్
(సి) వాందూర్ బీచ్ (డి) పైవన్నీ
14. లుంబోక్ స్ట్రెయిట్ (జలసంధి) ఏదేశానికి దగ్గరుంది?
(ఎ) హిందూ మహాసముద్రంలో, ఇండోనేషియా దేశానికి దగ్గరగా (బి) జపాన్
(సి) చైనా (డి) థాయ్‌లాండ్
15. గల్ఫ్ ఆఫ్ ఏడెన్ ఏ సముద్రంలో భాగం?
(ఎ) హిందూ మహా సముద్రం (బి) పసిఫిక్ మహా సముద్రం (సి) అట్లాంటిక్ మహా సముద్రం (డి) మధ్యధరా సముద్రం
16. పెంటావలెంట్ టీకామందులో ఏవేవి ఉంటాయి?
(ఎ) డిఫ్తీరియా – టెటానస్ – పెర్టుసిస్ (డిటిపి)
(బి) హెపాటిటిస్ బి
(సి) హోమోఫీలియస్ ఇన్‌ఫ్లుయెంజాటైప్ బి
(డి) పైవన్నీ రాకుండా మందులు
17. మొహంజోదారో (మృతులదిబ్బ) ఏ దేశంలో వుంది?
(ఎ) పాకిస్తాన్ (బి) ఇరాన్
(సి) ఇరాక్ (డి) సిరియా
18. లఖ్‌వార్ – వ్యాసి (Lakhwar - Vyasi) హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ఎక్కడుంది?
(ఎ) ఎగువ యమునా నది బేసిన్, డెహ్రాడూన్
(బి) పంజాబ్ (సి) హర్యానా (డి) ఢిల్లీ
19. మార్చ్ 1, 2014 – నుండి ఏ దేశాల నుండి భారత్‌కు వచ్చే యాత్రికులు ఓరల్ పోలియో టీకా మందు వేయించుకుని రావాలి?
(ఎ) ఆఫ్ఘనిస్తాన్, నైజీరియా, పాకిస్తాన్
(బి) ఇథియోపియా, కీన్యా
(సి) సోమాలియా, సిరియా (డి) పైవన్నీ
20. 'ఫిష్ట్' ఒలింపిక్ స్టేడియం ఎక్కడుంది?
(ఎ) ఏథెన్స్, గ్రీస్ (బి) సోఛి, రష్యా
(సి) లండన్ (డి) బీజింగ్
21. బిసిఐఎం కారిడార్ ప్లాన్ ఏ దేశాలు అమలు చేయదలిచాయి?
(ఎ) బంగ్లాదేశ్ (బి) చైనా
(సి) లండన్ (డి) బీజింగ్
22. 26-1-2014 రిపబ్లిక్ దినోత్సవంలో ఎవరు ముఖ్య అతిథి?
(ఎ) షింజో అబే (జపాన్ ప్రధాన మంత్రి)
(బి) ఏంజెలా మెర్కెల్ (సి) క్లైజర్ జింగ్మేవాంగ్ చుక్ (డి) వ్లాడిమార్ పుతిన్
23. 1, జనవరి, 2014 నుండి అనుసంధానించిన సదరన్ గ్రిడ్, ఎంత విద్యుఛ్ఛక్తిని పంపించ గలదు? (మెగావాట్లలో)
(ఎ) 5,000 (బి) 1,500
(సి) 2,000 (డి) 3,000
24. 2013-14లో భారత దేశ జిడిపి వృద్ధిరేటుని ఏ సంస్థ ఎంతగా ప్రకటించింది?
(ఎ) సిఎస్‌ఓ – 4.9% (బి) ఆర్‌బిఐ : 5%
(సి) ప్లానింగ్ కమీషన్ : 5.3% (డి) పైవన్నీ
25. ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్‌లో ప్రభుత్వ వాటా ఎంతశాతం అమ్మి రూ. 500కోట్లు తెచ్చుకో దలిచారు?
(ఎ) 10% (బి) 20% (సి) 30% (డి) 5%
26. ఎన్.బి.ఎఫ్.సి. – ఎం.ఎఫ్.ఐల వడ్డీరేట్లు దేన్నిబట్టి నిర్ధారించదలిచారు?
(ఎ) 5 1అతిపెద్ద వాణిజ్య బ్యాంకుల బేస్‌రేట్
(బి) కాస్ట్ ఆఫ్ ఫండ్స్ + మార్జిన్
(సి) 5 అతిపెద్ద వాణిజ్య బ్యాంకుల బేస్ రేట్ బై ఎస్సెట్స్ × 2.75 (డి) పైవాటిల్లో ఏది తక్కువైతే అది (ఆర్‌బిఐ చెప్పింది)
27. భారతదేశంలో ప్రతి నిముషం ఎంత మంది శిశువులు జన్మిస్తున్నారు?
(ఎ) 51 (బి) 40 (సి) 20 (డి) 30
28. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) బ్యాంక్ రేట్ : 9% (బి) రిపోరేట్ : 8%
(సి) రివర్స్‌రిపోరేట్ : 7% (డి) పైవన్నీ (ఆర్‌బిఐ నిర్ధారిస్తుంది)
29. మొరాకో దేశం నుండి భారతదేశం 4 లక్షల టన్నులు దేని దిగుమతి చేసుకుంటుంది?
(ఎ) ఫాస్ఫోరిక్ యాసిడ్ (బి) యూరియా
(సి) నైట్రిక్ యాసిడ్ (డి) హైడ్రోక్లోరిక్ ఆమ్లం
30. డై –అమ్మోనియం ఫాస్ఫేట్ (డిఏపి) ఏదేశం నుండి భారతదేశం దిగుమతి చేసుకుంటుంది?
(ఎ) ట్యూనీషియా (బి) ఈజిప్ట్
(సి) దక్షిణాఫ్రికా (డి) కెనడా
31. ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభకి ఎన్నికైనదెవరు?
(ఎ) టి. సీతామాహాలక్ష్మి – జి.మోహన్‌రావు
(బి) టి. సుబ్బిరామిరెడ్డి, ఎం.ఎ.ఖాన్
(సి) కె. కేశవ రావు (డి) పై అందరూ
32. భారతదేశంలో ఉన్న 634 గ్రామీణ జిల్లాల్లో (అనగా 6545 బ్లాకులలో) ప్రారంభించదలచిన పథకం ఏది?
(ఎ) రాజీవ్ గాంధీ ఖేల్ అభియాన్
(బి) రూ. 12,808కోట్ల అంచనా వ్యయం
(సి) క్రీడల సదుపాయాలు ఏర్పాటు చేస్తారు
(డి) పైవన్నీ

33. ఉత్తరాఖండ్ క్రొత్త ముఖ్యమంత్రి ఎవరు?
(ఎ) హరీష్ రావత్ (బి) విజయబహుగుణ
(సి) వీరభద్రసింగ్ (డి) అశోక్ గెహ్లోట్

34. 11వ పార్టీలతో ఏర్పడిన రాజకీయ బ్లాక్‌లో ఉన్న ప్రధాన పార్టీలు ఏవి?
(ఎ) AIADMK, JD-U, JD-S (బి) CPI(M), SP, CPI (సి) అస్సాం గణపరిషత్, బిజెపి, జార్ఖండ్ వికాస్ మోర్చ (డి) పైవన్నీ

35. 28వ సూరజ్‌కుండ్ ఇంటర్నేషనల్ క్రాఫ్ట్ మేళా ఏ రాష్ట్రంలో నిర్వహించారు?
(ఎ) హర్యానా (బి) బీహార్
(సి) యుపి (డి) పశ్చిమబెంగాల్

36. రూ. 450 మిలియన్ల ఖర్చుతో సింధ్ ఫెస్టివల్ ఎక్కడ నిర్వహించారు?
(ఎ) ఇరాన్ (బి) మొహెంజోదారో ః
(సి) ఇరాక్ (డి) కిలిమంజారో

37. సిల్వరైన్ స్వెర్ (లేక) కోంగ్ సిల్ ఏ రాష్ట్రానికి చెందిన సంఘ సేవకర్త?
(ఎ) మేఘాలయ (బి) ఒడిషా
(సి) బీహార్ (డి) చత్తీస్‌ఘర్

38. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ మీద ఉన్న సినాబంగ్ పర్వతం ఏ దేశంలో ఉంది?
(ఎ) ఇండోనేషియా (బి) ఫిలిప్పైన్స్
(సి) థాయ్‌లాండ్ (డి) సింగపూర్

39. విక్టర్ యనుకోవిఛ్ ఏ దేశ అధ్యక్షుడు?
(ఎ) ఉక్రెయిన్ (బి) జార్జియా
(సి) కిర్గిస్తాన్ (డి) సిరియా

40. ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఏ రాష్ట్రాల నుండి రాజ్యసభకు ఎన్నికలు జరిపారు?
(ఎ) పశ్చిమబెంగాల్ (బి) ఒడిషా
(సి) అస్సాం (డి) పైవన్నీ

41. భారతదేశంలో ఎంతమందిఓటర్లు ఉన్నారు?(కోట్లలో)
(ఎ) 78 (బి) 1.27 (సి) 40 (డి) 50

42. వియన్నాకన్వెన్షన్ ఆన్ కాన్సులార్ రిలేషన్స్ (విసిసిఆర్) దేనికి సంబంధించినది?
(ఎ) విదేశాలలో పనిచేసే దౌత్యవేత్తల పరిరక్షణ
(బి) న్యూక్లియర్ పవర్
(సి) అంతరిక్షపరిశోధన (డి) క్షిపణులు

43. పాంబన్ రైల్వే బ్రిడ్జ్ కట్టివంద సంవత్సరాలైన సందర్భంగా గుర్తుంచుకోవాల్సిన అంశాలేవి?
(ఎ) భారతదేశపు తొలి కాంటిలివర్ బ్రిడ్జ్
(బి) దీనికి రోలింగ్ సెంట్రల్ లిఫ్ట్ ఉంది, ఓడలు ప్రయాణించటానికి (సి) షెర్జర్, జర్మన్ ఇంజినీర్, రోలింగ్ సెంట్రల్ లిఫ్ట్‌ని డిజైన్ చేశాడు (డి)పైవన్నీ

44. 31-12-2013న ప్రారంభించబడిన నేషనల్ వక్ఫ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (NAWADCO) చేపట్టబోయే కార్యక్రమాలేవి?
(ఎ) దేశవ్యాప్తంగా సుమారు 6లక్షల ఎకరాల భూమి వక్ఫ్ ఆధీనంలో ఉంది (బి) షరియా న్యాయం ప్రకారం, వక్ఫ్ భూముల అభివృద్ధి కోసం నిధులు సేకరిస్తారు (సి) వక్ఫ్ ఆస్తుల నుండి వచ్చే ఆదాయంతో ముస్లిం కమ్యూనిటీని అభివృద్ధి చేస్తారు (డి)పైవన్నీ

45.జోచింగాక్ ఏ దేశ అధ్యక్షుడు?
(ఎ) ఇటలీ (బి) జర్మనీ
(సి) టర్కీ (డి) స్లోవేకియా

46. లోక్‌సభలో ఏ రాష్ట్రానికి ఎంతమంది ఎంపిలున్నారు?
(ఎ) యుపి : 80 (బి) తమిళనాడు : 39
(సి) పశ్చిమ బెంగాల్ : 42 (డి) పైవన్నీ

47. 900 (MHz)లో రేడియో సిగ్నల్లు సెకనుకి ఎన్ని తరంగాలు ఉత్పత్తి చేస్తాయి?
(ఎ) 90 కోట్లు (బి) 80కోట్లు
(సి) 40కోట్లు (డి) 30 కోట్లు

48. GAVIలో ఏ సంస్థలకు సభ్యత్వం ఉంది??
(ఎ) WHO (బి) UNICEF (సి) వరల్డ్ బ్యాంక్ : బిల్ & మెలిండాగేట్స్ (డి) పైవన్నీ ( ఈసంస్థ ఫౌండేషన్ పేద దేశాలలో వ్యాధి నిరోధక టీకాలను వేస్తుంది)

49. 2014లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు ఎక్కడ నిర్వహించారు?
(ఎ) కోల్‌కత (బి) జమ్ము
(సి) చెన్నయ్ (డి) త్రివేండ్రం

50. అంటార్కిటికాలో ఉన్న భారత పరిశోధనా శాలలు ఏవి?
(ఎ) దక్షిణ గంగోత్రి (1983) (బి) మైత్రి (1989) (సి) భారత్ (2012) (డి) పైవన్నీ

51. ఏ విదేశీ ఖండానికి వెళ్లటానికి 'వీసా' అవసరం లేదు?
(ఎ) అంటార్కిటికా (బి) యుఎస్ఎ
(సి) ఫ్రాన్స్ (డి) ఇంగ్లాండ్

52. ప్రపంచ చిత్తడి నేలల రోజు ఎప్పుడు?
(ఎ) అక్టోబర్ 2 (బి) ఫిబ్రవరి 2
(సి) మార్చి 8 (డి) మార్చి 21

53. యుఎన్ ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ ఫ్యామిలీ ఫార్మింగ్ (అంతర్జాతీయ కుటుంబ వ్యవసాయ సంవత్సరం) ఎప్పుడు?
(ఎ) 2014 (బి) 2011
(సి) 2009 (డి) 2012

54. 'ది ఇన్‌స్పైరింగ్ జర్నీ ఆఫ్ ఎ హీరో... లెర్నింగ్ ఫ్రంది లైఫ్‌ఆఫ్ ఓపిముంజాల్ రచయిత ఎవరు?
(ఎ) ప్రియకుమార్ (బి) డేవిడ్ గ్రాబర్
(సి) హరూన్ కె. ఉల్లా (డి) హేమంత్ మిశ్ర

55. ఆస్ట్రేలియా ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యుఎస్ ఓపెన్‌లను ఒక సంవత్సరంలో వరుసగా గెలిసిన వాళ్ళను ఏమంటారు?
(ఎ) గ్రాండ్ స్లాం విన్నర్ (బి) సీడెడ్ ప్లేయర్
(సి) అన్‌సీడెడ్ ప్లేయర్ (డి) ఇవేవికావు

56. ఈ క్రింది వాటిల్లో ఏదికరెక్ట్?
(ఎ) 'దిపాంథర్ : నెల్సన్ డామిల్లీ
(బి) 'ది ఆల్మండ్ ట్రీ' : మిషెల్లీ కోహెన్ కొరశాంటి (సి) ది ఎడ్జ్ ఆఫ్ పవర్ మహిన్ ఎ సిన్హా (డి) పైవన్నీ

57. భారతదేశపు తలసరి ఆదాయం 2012-13లో (ప్రస్తుత ధరలలో) ఎంత?
(ఎ) రూ. 67,839 (బి)రూ. 61,855
(సి) రూ. 38,856 (డి) రూ. 40,000

58. 2012-13లో ప్రస్తుత ధరలలో భారతదేశ గ్రాస్ నేషనల్ ఇన్‌కం (స్థూల జాతీయ ఆదాయం) ఎంత? (లక్షల కోట్ల రూపాయలలో)
(ఎ) రూ. 92.70 (బి) రూ.83.10
(సి) రూ. 50.00 (డి) రూ. 40,000

59. ప్రైమరీ సెక్టార్ క్రింద వచ్చే పనులేవి?
(ఎ) వ్యవసాయం (బి) చేపలు, పశుపోషణ
(సి) వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు
(డి) పైవన్నీ

60. 2013-14లో (ఏప్రియల్ నుండి డిసెంబర్ వరకు) భారతదేశ ఫిస్కల్ డెఫిసిటీ (ప్రజస్కల్ లోటు) ఎంత(లక్షల కోట్ల రూపాయలలో)
(ఎ) 5.16 (బి) 5.42
(సి) 4.00 (డి) 4.50

61. వేటిని కోర్ సెక్టార్ పరిశ్రమలంటారు?
(ఎ) కోల్ (బొగ్గు), క్రూడాయిల్, నేచురల్ గ్యాస్
(బి) రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు
(సి) స్టీల్, సిమెంట్, విద్యుఛ్ఛక్తి
(డి) పై 8 రంగాలని

62. డిసెంబర్, 2013 నెలలో భారతదేశ కోర్ సెక్టార్ వృద్ధిరేటు ఎంత?
(ఎ) 2.1 (బి) 7.5 (సి) 2.5 (డి) 6.8

63. డిసెంబర్ 2013లో ఫుడ్ ఇన్‌ఫ్లేషన్ (ఆహారద్రవ్యోల్బణం) ఎంత?
(ఎ) 16.17% (బి) 11.49%
(సి) 13.53% (డి) 11.17%

64. భారతదేశంలో నిరక్షరాస్యులు ఎంతమంది ఉన్నారు, యునెస్కో ఎడ్యుకేషన్ ఫ్ ఆల్ గ్లోబల్ మానిటరింగ్ రిపోర్ట్ ప్రకారం? (మిలియన్లలో)
(ఎ) 287 (బి) 150 (సి) 200 (డి) 175

65. రైసినాహిల్స్ ఎక్కడున్నాయి?
(ఎ) ముంబాయి (బి) న్యూఢిల్లీ
(సి) జైపూర్ (డి) జమ్మూ

66. దేశవ్యాప్తంగా 2648 గ్రామాల్లో ప్రారంభిం చిన లీగ్ సర్వీసెస్ క్లినిక్‌లు, ఏ సహాయం చేస్తాయి?
(ఎ) బిలోపావర్టీ లెవల్ కార్డులు, ఎలక్టోరల్ ఐడెంటిటి కార్డులు (బి) ఆధార్ కార్డులు
(సి) గ్యాస్ కనెక్షన్లు, పెన్షన్లు (డి) పైవన్నీ

67. ఆంధ్రప్రదేశ్‌లో 24.1.2014 నాటికి ఎంతమంది ఓటర్లున్నారు?
(ఎ) 6,24,06,081 (బి) 5,81,43,670
(సి) మూడు కోట్లు (డి) రెండుకోట్ల ఆరు వేలు

68. 24-1-2014 నాటికి రంగారెడ్డి జిల్లాలో 50,10,024 మంది ఓటర్లుండగా, ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువగా 16,86,174 మంది ఓటర్లు ఏ జిల్లాలో ఉన్నారు?
(ఎ) విజయనగరం (బి) నిజామాబాద్
(సి) తూర్పుగోదావరి (డి) గుంటూరు

69. జాతీయ ఓటర్ల రోజు ఎప్పుడు?
(ఎ) జనవరి 9 (బి) జనవరి 25
(సి) జనవరి 12 (డి) మార్చి 22

70. 7వ సెంట్రల్ పే కమీషన్ చైర్మన్ ఎవరు?
(ఎ) అశోక్‌కుమార్ మాథుర్ (బి) వివేరే
(సి) రతిన్ రాయ్ (డి) జస్టిస్ శ్రీకృష్ణ

71. 2014 ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేత ఎవరు?
(ఎ) స్టానిస్లాస్ వావ్ రింకా (బి) ఎరాఫెల్ నాదాల్
(సి) డిజెకోవిక్ (డి) టోమిరోబ్రెడో

72. నేపాల్ దేశ నూతన ప్రధానమంత్రి ఎవరుకానున్నారు?
(ఎ) షేర్ బహదూర్ దేవ్‌బా
(బి) సుశీల్ కొయిరాలా
(సి) రామచంద్రపౌడెల్ (డి) వీరెవరుకాదు

73. 65వ రిపబ్లిక్ డే సందర్భంగా అశోకచక్ర ఎవరికి ఇచ్చారు?
(ఎ) కె. ప్రసాద్‌బాబు (బి) మితాలిమధుమతి
(సి) జగ్తార్‌సింగ్ (డి) పూర్ణాలింబూ

74. రిఖ:పద జానపదనృత్యం ఏ ప్రాంతానిది?
(ఎ) గుజరాత్ (బి) ఈశాన్య రాష్ట్రాలు
(సి) మధ్యప్రదేశ్ (డి) జార్ఖండ్

75. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) టర్కిష్ : లీరా (బి) దక్షిణాఫ్రికా : రాండ్
(సి) రష్యా : రూబుల్ (డి) పైవన్నీ

76. అతిపెద్ద పోలియో వైరస్ రిజర్వాయర్ ఎక్కడుంది?
(ఎ) పెషావర్, పాకిస్తాన్ (బి) కాబూల్
(సి) ఇస్తాన్‌బుల్ (డి) అంకారా

77. ఏ దేశానిది అతిక్రొత్త రాజ్యాంగం?
(ఎ) ట్యునీషియా (బి) ఇరాన్
(సి) ఉజ్‌బెకిస్తాన్ (డి) టర్కీ

78. 56వ గ్రామీణ అవార్డ్ ఫంక్షన్‌లో దేనికి ఆల్బం ఆఫ్ ది ఇయర్ బహుమతి ఇచ్చారు?
(ఎ) రాండం యాక్సెస్ మెమోరీస్
(బి) ఆన్ ఆర్డో డాక్స్ జ్యూక్ బాక్స్
(సి) డ్రంక్ ఇన్ లవ్ (డి) హైవేమాన్

79. ఆ-స్ట్రేలియా డే ఎప్పుడు?
(ఎ) జూలై 4 (బి) జనవరి 26
(సి) జూలై 14 (డి) ఆగస్ట్ 14

80. ముంబయ్‌లో తొలిసారిఆ మోనోరైల్ ఏ స్టేషన్ల మధ్య నడుస్తుంది?
(ఎ) వడాలా - బెంబూర్ (19.17 కిమీ.దూరం)
(బి) పూనె - చెంబూర్
(సి) థానీ - చెంబూర్ (డి) ఇవేవీ కాదు

81. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) "ఫిలోమినాస్ జర్నీ : మేరియా అరోరా కాటో (బి) 'క్రోఫాల్' : శాంతాగోఖలే (సి) 'దిదెడ్ డోంట్ కన్‌ఫెస్ : కెన్‌కాల్ఫస్ (డి) పైవన్నీ

82. ఆపరేషన్ బ్లూస్టార్ ఏ సంవత్సరంలో నిర్వహించారు?
(ఎ) 1971 (బి) 1984
(సి) 1947 (డి) 1948

83. భారతరత్న అవార్డులు ఎప్పటి నుండి ప్రదానం చేస్తున్నారు?
(ఎ) 1954 (బి) 1947
(సి) 1950 (డి) 1952

84. భారతరత్న అవార్డ్ అందుకున్న శాస్త్రవేత్తలు ఎవరు?
(ఎ) సివిరామన్ (బి) ఎపిజె అబ్దుల్ కలాం
(సి)సిఎన్ఆర్ రావు (డి) పై అందరూ

85. 65వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో వేటిని ప్రదర్శించారు?
(ఎ) ఎల్‌సిఎ - తేజాస్ (బి) ఎంబిటి అర్జున్ ఎంకె-2 (డిజర్ట్ ఫెరారి) (సి) టిప్పుసుల్తాన్ వంటి వీరుల జీవిత విశేషాల వాహనాలు పైవన్నీ (డి) పైవన్నీ

86. క్రాస్ - ఎల్ఓసి ట్రేడ్', జి & కెలో వేటి గుండా నిర్వహిస్తారు?
(ఎ) యూరి (బి) తీత్వాల్
(సి) ఛకన్‌దాభాగ్ (డి) పైవన్నీ

87. 'లెజిం' అనే జానపదనృత్యం ఏ రాష్ట్రంలో చేస్తారు?
(ఎ) కేరళ (బి) మహారాష్ట్ర
(సి) తమిళనాడు (డి) పంజాబ్

88. ఈ లాగాంధీ, (మహాత్మాగాంధీ మనుమరాలు)కి దక్షిణాఫ్రికా ఇచ్చిన బహుమతి ఏది?
(ఎ) ఉంఖోంటో విసిజ్వే (దేశపు శూలం)
(బి) విక్టోరియా క్రాస్
(సి) యూనియన్ జాక్ (డి) ఇవేవీకావు

89. తిలైయాప్రాజెక్టు ఏ రాష్ట్రంలో వస్తుంది?
(ఎ) పంజాబ్ (బి) జార్ఖండ్
(సి) జె & కె (డి) హిమాచల్ ప్రదేశ్

90. ఇజ్రాయిల్‌లో ఎవర్ని 'బుల్‌డోజర్' అన్నారు?
(ఎ) గోల్డామీర్ (బి) ఏరియల్ షెరాన్
(సి) యాసర్ ఆరాఫత్ (డి) కోఫీ అన్నన్

91. ఇటీవల పద్మవిభూషణ్ ఎవరికిచ్చారు?
(ఎ) బికెఎస్ అయ్యంగార్ & ఆర్.ఎ. మషేల్కర్
(బి) రస్కిన్‌బాండ్ (సి) పర్వీన్ సుల్తానా
(డి) లియాండర్ పేస్

92. ఇటీవల పద్మభూషణ్ ఎవరికిచ్చారు?
(ఎ) పుల్లెల గోపీచంద్ (బి) కమలహాసన్
(సి) వైరముత్తు (డి) పై అందరికీ

93. ఇటీవల పద్మశ్రీ ఎవరికిచ్చారు?
(ఎ) రామారావు అనుమోలు
(బి) రవికుమార్ నర్రా
(సి) ప్రొ. కొలకలూరి ఇనాక్ (డి) పైఅందరికీ

94. 'మాథ్-1' అనే జన్యువుని కనిపెట్టడానికి ఎవరి కృషి ప్రాతిపదిక అయ్యింది?
(ఎ) హుడాజోగ్బీ (బి) ఛార్లెస్ డార్విన్
(సి) వాట్సన్ (డి) క్రిక్

95. ఆస్ట్రేలియా ఓపెన్ మహిళా సింగిల్స్ విజేత ఎవరు?
(ఎ) లినా (బి) డొమినికాసుబుల్కోవా
(సి) మరియాషెరపోవా
(డి) ఆగ్నేస్కార్వాడ్వాన్‌స్కా

96.నేషనల్ కమ్యూనల్ హార్మోనీ అవార్డ్ ఎవరికిచ్చారు?
(ఎ) సెంటర్‌ఫర్ స్టడీ ఆఫ్ సొసైటీ & సెక్యులరిజం, ముంబయ్ (బి) షాబ్నా ఆజ్మీ
(సి) జావేద్ అక్తర్ (డి) గుల్జార్

97. మహారాజ ఎక్స్‌ప్రెస్ వివరాలేవి?
(ఎ) ఐఆర్‌సిటిసి నడిపిస్తుంది (బి) 88 మంది ప్రయాణించవచ్చు (సి) విలాసవంతమైన రైలు ప్రయాణం చేయవచ్చును. (డి) పైవన్నీ

98. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఎ) నూతన అధ్యక్షుడు ఎవరు?
(ఎ) ఎన్. రామచంద్రన్
(బి) వీరేంద్రనానావతి
(సి) జనార్ధన్‌సింగ్ గెహ్లాట్
(డి) బీరేంద్ర ప్రసాద్ బైష్య్

99. ఔలునది (OULU) (మంచుతో కప్పబడిన) ఏ దేశంలో వుంది?
(ఎ) ఫిన్లాండ్ (బి) స్పెయిన్
(సి) పోర్చుగల్ (డి) నెదర్లాండ్స్

100. పురుష నృత్య కళాకారులు ఎవరు?
(ఎ) ఉదయ్‌శంకర్ (బి) రాంగోపాల్
(సి) బిర్జూమహరాజ్, కెలూచరణ్ మహాపాత్ర
(డి) పై అందరూ

101. 'వజ్రం' నాణ్యత దేనితో గుర్తిస్తారు?
(ఎ) కట్, క్లారిటి (బి) కలర్
(సి) కారట్ బరువు (డి) పై నాలుగింటితో

102. వజ్రాలు ఏ దేశాలలో దొరుకుతాయి?
(ఎ) దక్షిణాఫ్రికా (బి) ఆస్ట్రేలియా
(సి) కెనడా, రష్యా (డి) పై అన్ని దేశాలలో

**జవాబులు (మార్చి 2014)**

| | | | |
|---|---|---|---|
| 1 - ఎ | 27 - ఎ | 53 - ఎ | 78 - ఎ |
| 2 - ఎ | 28 - డి | 54 - ఎ | 79 - బి |
| 3 - డి | 29 - ఎ | 55 - ఎ | 80 - ఎ |
| 4 - ఎ | 30 - ఎ | 56 - డి | 81 - డి |
| 5 - బి | 31 - డి | 57 - ఎ | 82 - బి |
| 6 - బి | 32 - డి | 58 - ఎ | 83 - ఎ |
| 7 - ఎ | 33 - ఎ | 59 - డి | 84 - డి |
| 8 - డి | 34 - డి | 60 - ఎ | 85 - డి |
| 9 - ఎ | 35 - ఎ | 61 - డి | 86 - డి |
| 10 - ఎ | 36 - బి | 62 - ఎ | 87- బి |
| 11 - డి | 37 - ఎ | 63 - బి | 88 - ఎ |
| 12 - ఎ | 38 - ఎ | 64 - ఎ | 89 - ఎ |
| 13 - డి | 39 - ఎ | 65 - బి | 90 - బి |
| 14 - ఎ | 40 - డి | 66 - డి | 91 - ఎ |
| 15 - ఎ | 41 - ఎ | 67 - ఎ | 92 - డి |
| 16 - డి | 42 - ఎ | 68 - బి | 93 - డి |
| 17 - ఎ | 43 - డి | 69 - బి | 94 - ఎ |
| 18 - ఎ | 44 - డి | 70 - ఎ | 95 - ఎ |
| 19 - డి | 45 - బి | 71 - ఎ | 96 - ఎ |
| 20 - బి | 46 - డి | 72 - బి | 97 - డి |
| 21 - డి | 47 - ఎ | 73 - ఎ | 98 - ఎ |
| 22 - ఎ | 48 - డి | 74 - బి | 99 - ఎ |
| 23 - ఎ | 49 - బి | 75 - డి | 100-డి |
| 24 - డి | 50 - డి | 76 - ఎ | 101-డి |
| 25 - ఎ | 51 - ఎ | 77 - ఎ | 102-డి |
| 26 - డి | 52 - బి | | |

# గ్రామీణ రుణ వ్యవస్థ బలోపేతానికి మార్గాలు

భారతీయ బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ రుణ వితరణ అనేది ఒక ప్రధాన భాగమనడంలో సందేహంలేదు. దశాబ్దాలుగా ఈ రుణ వితరణ విస్తరిస్తున్నది కూడా! అయితే ఈ పరిస్థితి ఏమైనా గిట్టుబాటుగా ఉందా అంటే లేదని చెప్పాల్సి రావడం విచారకరం.

దేశం మొత్తం మీద స్థూల దేశీయోత్పత్తిలో రుణ వితరణ నిష్పత్తి 70శాతం మాత్రమే అందునా గ్రామీణ రుణాలు 36శాతం మాత్రమే. విధానాలు పకడ్బందీగా ఉన్నప్పటికీ లోప ఆచరణలోనే కనపడుతున్నది. దీనితో గ్రామీణ ప్రాంత రైతులకు రుణభారం ఇంకా భారీగానే ఉన్నది. వివరంగా చెప్పాలంటే కేవలం 14శాతం మధ్యతరహా రైతులు అనగా ఒక హెక్టారుకన్నా తక్కువ భూమి ఉన్నవారు మాత్రమే సంస్థాగత రుణాలు పొందుతున్నట్లు 2009లో రికార్డయింది. మిగిలిన వారందరూ ప్రైవేటు రుణభారంలో మునిగి ఉన్నట్లే! సంస్థాగత గ్రామీణ రుణ సౌకర్యాలలో తీవ్రమైన ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. దేశంలో అత్యంత తక్కువ జిడిపి ఉన్న బీహారురాష్ట్రంలో రుణ వితరణ కేవలం 16శాతం మాత్రమే! 2007-12 సంవత్సరాల మధ్యకాలంలో దక్షిణ్యాది రాష్ట్రాలు కేవలం 20శాతం లో సాగుభూమితో (జాతీయ స్థాయితో పోలిస్తే), 38శాతం వ్యవసాయ రుణాలు పొందాయి. దాదాపు అంతే వైశాల్యం సాగు భూమితో తూర్పు ఈశాన్య రాష్ట్రాలు 8శాతం మాత్రమే పొందాయి. మధ్య భారతం 27శాతం సాగుభూమితో కేవలం 13శాతం రుణాన్ని మాత్రమే పొందింది. ఈ రుణాలు కూడా పంటల విధానానికి అనుగుణంగా లేవు. అధిక శాతం రుణ వితరణ ఖరీఫ్ (జూన్, జూలై, సెప్టెంబరు) మరియు రబీ (డిసెంబరు, జనవరి) సీజన్లలో అవసరమైతే 25శాతం రుణ కేటాయింపులు మార్చి నెలలో పంపిణీ జరుగుతున్నాయి. ఈ రుణాల ప్రతిఫలం కనీస స్థాయిలో మాత్రమే ఉండటానికి 5శాతం వరకు నిరర్థకమైన ఆస్తులు, అనగా ఇతర రంగాలకన్నా రెట్టింపు స్థాయిలో ఉండటం చిన్నకారు రైతులు రుణ పంపిణీ వ్యయం 30శాతం నికి చేరడం వంటి అనేక సమస్యలు కారణమవుతున్నాయి.

**నచికేత్ మోర్, దీప్తి జార్జ్**

సం

పూర్తిస్థాయి సేవలు అందించే జాతీయ బ్యాంకులు భారతదేశంలో గ్రామీణ రుణ పంపిణీకి నేతృత్వం వహిస్తున్నాయి. అనేక సంవత్సరాలుగా పరిశీలించిన మీదుట చిన్న మొత్తాల రుణాలు, ప్రాధాన్యతా రంగ రుణాలు ఇవ్వడంలో జాతీయ బ్యాంకుల శాఖలు విధానం ప్రస్తుత రూపంలో సరిపోదని తెలుస్తుంది. తక్కువ మొత్తం రుణాల సెగ్మెంట్‌లో నిర్వహణా ఖర్చులు(వడ్డీ ఖర్చులను మినహాయించి) అధికంగా అంటే 30 శాతం, నిరర్థక ఆస్తులు 10 శాతం వరకు ఉన్నాయి. అయినప్పటికీ తక్కువ పారదర్శకత కలిగిన బ్యాంకుల బ్యాలెన్స్ షీట్ల విధానం ఉన్న ప్రస్తుత తరుణంలో ఖర్చులు, నష్టభయం ఎక్కువ ఉన్నప్పటికీ, అది తక్షణ ప్రాధాన్యంగా చూడకుండా ప్రాధానత్య రంగ రుణాల(పిఎస్ఎల్) లక్ష్యాలను చేరుకునేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. అంతర్జాతీయంగా, భారతదేశ స్థాయిలో ఉత్తమ విధానాల ప్రకారం జాతీయ బ్యాంకులు మరింత ప్రభావవంతంగా నడిచేందుకు గ్రామీణ రుణ పంపిణీకి ప్రత్యేకమైన సబ్సిడరీలను (శాఖలను) ప్రారంభించాలి. అలాగే కేంద్రీకృత పద్ధతిలో కాకుండా సిబ్బంది నేరుగా రుణగ్రహీతలతో సంభాషించి రుణ మంజూరుపై నిర్ణయం తీసుకునేలా ఉండాలి. లేదా ప్రత్యామ్నాయంగా స్వతంత్ర సంస్థలుగా ఉన్న ప్రాంతీయ బ్యాంకులు, ఆర్‌బిఐ నియంత్రిత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు(ఎన్‌బిఎఫ్‌సి)లతో భాగస్వామ్యం ఏర్పరుచుకోవడం ద్వారా ఆ బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్లు, లాభాలు పణంగా పెట్టకుండానే రుణ పంపిణీ లక్ష్యాలను సాధించవచ్చు. ఇలాంటి వ్యవస్థలకు సంబంధించి భారతదేశంలో, ప్రపంచంలో మంచి ఉదాహరణలు ఉన్నాయి. జాతీయస్థాయిలో ముఖ్యమైన బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లలో ఎక్కువ ధర కలిగిన ఆస్తులు ఒక్కసారిగా రావు. నష్టాలు, ఖర్చుల నిర్వహణలో ప్రోత్సాహకాలు, సెగ్మెంట్ స్థాయిల్లో వివరణాత్మకమైన నివేదికల ద్వారా బ్యాలెన్స్ షీట్లలో పారదర్శకత, వార్షిక నివేదికలు ప్రజలకు అందించడం వంటి చర్యల ద్వారా సాధ్యమవుతుంది. భారతదేశంలో ప్రాంతీయ బ్యాంకులు, ప్రత్యేకించి సహకార రంగంలో ఉన్న వాటికి ఖర్చు, నష్టాలు, ప్రభావశీలంగా అందుబాటులో ఉండడం వంటి మూడు అంశాలలో అనేక సానుకూలతలు ఉన్నాయి. అయితే చారిత్రాత్మకంగా అవి నిర్వహణ

సమస్యలు, ప్రాంతీయ స్థాయిలో విధానపరమైన ప్రమాదాలు అంటే వర్షపాత హెచ్చు తగ్గులు, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో మార్పులు వంటి వాటితో ఇబ్బంది పడుతుంటాయి. భారతీయ సహకార వ్యవస్థలో అనేక సంవత్సరాల అనుభవం నేపథ్యంలో మరో రెండు అంశాల్లో కూడా వైఫల్యాలు కానవస్తాయి. ప్రభుత్వం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంకు(నాబార్డు), ఆర్‌బిఐ సమిష్టి ఆలోచనతో నిలదొక్కుకున్న కొన్ని సహకార సంస్థల్లో ఈ సమస్యల పరిష్కారానికి కొంత కృషి సాగుతున్నది. కాని ఇంతకుముందు ప్రస్తావించిన సంస్థాగత అంశాలు మరింత సంక్లిష్టమైనవి. వాటి పరిష్కారానికి ప్రాంతీయ బ్యాంకులు, నాబార్డు కొత్త సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నది. అంతే కాకుండా విపత్తు బీమా వంటి నష్ట నిర్వహణ ఉత్పత్తులను అభివృద్ధి చేయాలి. కొత్తగా పెద్ద సంఖ్యలో ప్రాంతీయ బ్యాంకులను ఏర్పాటు చేయడం అటుంచి, ఇప్పటికే పెద్ద సంఖ్యలో పని చేస్తున్న ప్రాంతీయ / స్థానిక బ్యాంకుల బలోపేతంపై దృష్టి సారించి వాటి నష్ట నిర్వహణ సమస్యకు మెరుగైన పరిష్కారం కోసం కృషిచేయాలి.

ప్రాంతీయ బ్యాంకుల తరహాలోనే ఆర్‌బిఐ నియంత్రిత ప్రత్యేక ఎన్‌బిఎఫ్‌సిలకు కూడా ఖర్చు, నష్టం, ప్రభావం వంటి అంశాలలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ సంస్థలు ప్రజల నుండి డిపాజిట్ల ద్వారా కాకుండా ఎక్కువగా క్యాపిటల్ మార్కెట్‌లు, బ్యాంకుల ద్వారా అవసరమైన రుణాలను సేకరిస్తాయి. ఫలితంగా ప్రాంతీయ బ్యాంకుల మాదిరిగా కాకుండా వీటిలో అత్యున్నత, ప్రత్యేకత కలిగిన రుణదాతలు ఉంటారు. నిరంతరం ఈ సంస్థల నిర్వహణను పరిశీలిస్తూ, పనితీరు బాగా లేకపోతే ఇచ్చే రుణాలను తగ్గిస్తుంటారు. కాని అంత అభివృద్ధి చెందని క్యాపిటల్ మార్కెట్‌లు, బ్యాంకుల ఆధ్వర్యంలో గట్టి నియంత్రణ, ప్రభుత్వ రుణ పంపిణీ చట్టాలు వంటి కారణాల చేత ఈ రంగం చాలా చిన్నగా ఉన్నది. ఈ సంస్థలకు సాధారణ(రిటైల్) డిపాజిట్‌ల స్వీకరణకు అవకాశం లేకుండా ప్రత్యేకమైన హోల్ సేల్ బ్యాంకుల స్థాయి కల్పించడం ద్వారా సరైన రీతిలో వృద్ధి చెందే క్రమంలో ఎదురయ్యే ఆటంకాలను తొలగించవచ్చు. అంతేకాకుండా వాటి ప్రధానమైన లక్ష్యాన్ని సవరించకుండా క్రమానుగతంగా స్థిరత్వాన్ని పెంచాలి.

ప్రస్తుతం రుణ పంపిణీ వ్యవస్థలో ఉన్న కఠినమైన, యాంత్రిక విధానం గ్రామీణ రుణ పంపిణీ వ్యవస్థ వృద్ధికి ప్రధాన ఆటంకంగా ఉన్నది. ఇవే కాకుండా నాణ్యత, పరిమాణం, గ్రామీణ రుణాల వడ్డీపై నిర్ణయం, వివిధ రుణ వనరుల వంటి అంశాలలో అనేక మార్పులు తీసుకురావాల్సి ఉన్నది.

ఇంతకుముందు చెప్పుకున్నట్లు భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారతీయ బ్యాంకింగ్ రంగ పరిమాణం చాలా చిన్నది కావడమనేది ప్రధాన సమస్యల్లో ఒకటి. వీటి సంఖ్య తక్కువగా ఉండడంతో పాటు, అవి సేకరించిన వనరుల్లో పెద్ద మొత్తం ప్రభుత్వ బాండ్లు, ఆహార రుణాలకు ఇవ్వడంలోనే సరిపోతాయి. భారత క్యాపిటల్ మార్కెట్‌లలో అటు నాన్–బ్యాంకింగ్ అవసరాలు, ఇటు గ్రామీణ రుణ అవసరాలు తీర్చేందుకు సరిపడ అవకాశం ఉన్నది. అంతే కాకుండా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న బ్యాంకులు తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇవ్వాల్సి రావడంతో పాటు, ప్రభుత్వం వడ్డీపై ఇచ్చే అదనపు సబ్సిడీనీ కూడా భరించాలి. దీంతో వ్యవసాయ రుణ విధానం పెద్ద ఎత్తున చిందరవందరగా మారి, చిన్న రైతులకు, భూమి లేని పేదలకు రుణాలను నిరాకరించే పరిస్థితి ఏర్పడుతోంది. ఇలా కాకుండా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు, నష్టావకాశాలకు అనుగుణంగా బ్యాంకులకే వడ్డీ రేటు నిర్ణయాధికారం కల్పించడం, ఒకవేళ ప్రభుత్వం వడ్డీ రాయితీ, రుణమాఫీ వంటివి ప్రకటిస్తే, వాటిని రుణ వ్యవస్థల నుండి కాకుండా నేరుగా రైతులకే చెల్లించడం వంటి ఏర్పాటు చేయాలి. రుణ ఎగవేత సమస్యల నుండి బైటపడేందుకు మంచి పనితీరు ప్రదర్శించే గ్రామీణ రుణ పంపిణీ వ్యవస్థలు, ఇతర రుణ పంపిణీ వ్యవస్థల మధ్య ఎస్‌హెచ్‌జి రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు, సాధారణ క్రెడిట్ కార్డు సహా అన్ని రుణాలకు సంబంధించి సమాచారాన్ని సార్వజనీకరణ చేయడం ద్వారా ఎగవేతలను నివారించవచ్చు. ఆర్‌బిఐ నియంత్రిత సూక్ష్మ రుణ సంస్థల విషయంలో ఇది విజయవంతమైంది కూడా!

ప్రాధాన్యతా రంగాలకు రుణ పంపిణీ విషయంలో ఒకే విధానం అమలు విషయంలో కూడా బ్యాంకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఎపిఎస్ఎల్(అడ్జెస్టెడ్ ప్రియారిటీ సెక్టార్ లెండింగ్) మెకానిజమ్‌లో అత్యంత క్లిష్టమైన రంగాలు, జిల్లాలకు రుణాలు ఇవ్వడంలో ఎక్కువ ప్రాధానత్య ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకు నిర్దేశించిన బ్యాంకు ప్రధానంగా ఒకటి లేదా కొన్ని రంగాలు లేదా ప్రాంతాలను ఎంపిక చేసుకొని దృష్టి సారించాల్సి ఉంటుంది. అదే సమయంలో బ్యాంకింగ్ వ్యవస్థ నిర్దేశించిన ప్రాధాన్యతా రంగాల రుణ లక్ష్యాలను కూడా చేరాల్సి ఉంటుంది. ఈ పథకంలో జిల్లా స్థాయిలో క్రైసి ఇన్‌క్లూసిక్స్ ఆధారంగా రుణ ప్రాధాన్యతలను నిర్ణయిస్తారు. ఈ విధానంలో జిల్లా స్థాయి ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ఇండెక్స్, సెక్టోరల్ వెయిటేజ్ ఆధారంగా మొత్తం వ్యవస్థలో వెనుకబడిన ఒక రంగాన్ని గుర్తిస్తారు. బ్యాంకులు 40శాతం పిఎస్ఎల్ లక్ష్యాలకు సమానంగా ఎపిఎస్ఎల్‌కు 50శాతం లక్ష్యం నిర్దేశించాలి. సమయానుసారం రుణాలు అవసరం, పంపిణీలో తేడాలు, 40 శాతం పిఎస్ఎల్ రుణ లక్ష్యం (లేదా 50శాతం ఎపిఎస్ఎల్ లక్ష్యం) వంటి సమస్య పరిష్కారానికి బ్యాలెన్స్‌షీట్లలో రుణ పంపిణీ తేదీ వేయాలే తప్ప మార్చి నెలాఖరుకు మొత్తంగా ఎంత పంపిణీ చేశారో వేయవద్దు. అలాగే పిఎల్ఎల్ విధానంలో రుణ పంపిణీ విషయంలో ఉన్న పక్షపాత ధోరణిని మొత్తంగా, ప్రత్యేకించి భూమి లేని పేదల విషయంలో పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలి.

*తరువాయి 33వ పేజీలో...*

# అవాంతరాలను అధిగమిస్తూ - అనంత వేగంతో

18ఏళ్ళ రాకేష్ తన ఆస్ట్రేలియా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో తలమునకలుగా ఉన్నాడు. అదే సమయంలో ఈ టూర్‌కు సంబంధించిన అనేక ప్రశ్నలకు ఓపిగ్గా జవాబులిస్తున్నాడు. అతని జవాబులలో వెలువడతున్న స్థిత ప్రజ్ఞత అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకంటే అతను జమ్మూ ప్రాంతం నుండి మొట్టమొదటిసారి స్పెషల్ ఒలింపిక్స్‌కు ఎంపికయిన ప్రత్యేక ప్రతిభావంతుడు మరి!

డౌన్స్ సిండ్రోమ్ వ్యాధితో బాధపడుతున్న రాకేష్ లలిత్‌కుమార్, డా. అశ్వని వంటి సహృదయులతోడ్పాటు, చేయూత లేకుంటే సాధారణ మానసిక వ్యాధిగ్రస్తునిగా మిగిలిపోయేవాడు.

జమ్ము సమీపంలోని ఆర్.ఎస్.పురకు చెందిన ప్రేరణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ & రిహాబిలిటేషన్ సెంటర్ - పి.ఐ.ఆర్. వారు రాకేష్‌లాంటి మరో 70 మంది నవ యువకులకు శిక్షణ ఇస్తున్నారు. దీనితో వేరు గణిత శాస్త్ర సమస్యలనేకాదు, తమ జీవిత సమస్యలను కూడా పరిష్కరించుకోగలుగుతున్నారు. ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణతో ఇది సాధ్యపడింది.

12ఏళ్ళ వయసు వరకు రాకేష్ ఇంట్లోనే ఉండేవాడు. దుడుకు స్వభావికాకపోయినా ఎప్పుడూ ఎవరో ఒక కుటుంబ సభ్యుడు అతనిని వెన్నంటి ఉండేవారు. సైన్యంలో పనిచేస్తున్న అతని తండ్రికి ఎక్కువ సమయం అతనితో గడిపేందుకు వీలయ్యేదికాదు. అందువలన బాధ్యత ఎక్కువగా తల్లి కాంతాదేవి మీదనే ఉండేది. పుత్రినికి దక్కిన అవకాశం ఆమె ముఖాన్ని వెలిగిస్తున్నది. నా కుమారుడు స్పెషల్ ఒలింపిక్స్‌కు ఎంపికయ్యాడు. త్వరలోనే ఆస్ట్రేలియా వెళ్తున్నాడు అని మురిసి పోతున్నది.

పైన చెప్పినట్లుగా 'పేరణ' సంస్థవారి సహకారంతో మరో 70 కుటుంబాలు ఇలాగే ఆనంద సాగరంలో మునిగి తేలుతున్నాయి. ఈ ప్రేరణ సంస్థను 'సహయోగి ఇండియా' అనే ఒక లాభాపేక్షలేని స్వచ్ఛంధ సంస్థ నిర్వహిస్తున్నది. సహయోగివారి అవిరళకృషి ఎందరో జీవితాలలో వెలుగును నింపుతున్నది. ఈ ప్రత్యేక ఒలింపిక్స్‌కు రాష్ట్ర స్థాయి శిక్షకురాలు కమల్‌జిత్‌కౌర్ ఈ సంస్థ నుండి మొత్తం ఆరుగురు



పిల్లలు ఈ ప్రత్యేక ఒలింపిక్స్‌కు ఎంపికయ్యారు. అయితే ఒక్కొక్కరికీ రూ.80,000/-లు ఖర్చు చేయగలిగిన స్థోమతలేనందువల్ల ఒక్కరినే ఆస్ట్రేలియా పంపగలుగుతున్నట్లు చెప్పారు. అదికూడ సెలక్షన్‌లు జమ్మూలోనే కావడంవల్లనే వీలయిందని అన్నారు.

ఒకస్థానిక సామాజిక కార్యకర్త లలిత్‌కుమార్ తన ఒరవడిలో ఈ మానసిక లోపం కల పిల్లలకు ప్రేరణతో కూడిన శిక్షణనిచ్చారు. లలిత్ అక్క కూడా ఇలాంటి బాధితురాలే! అందువల్లనే వారి హృదయానికి దగ్గరకాగలిగాడు. సమాజంలో ఎక్కువ హింసకు గురయ్యే అవకాశమున్న ఇలాంటి బాలికలకు లలిత్ ప్రత్యేక శిక్షణనిచ్చేవాడు. నాపుస్తక పరిజ్ఞానం కొద్దిపాటి శిక్షణతో ఇలాంటి దురదృష్టవంతులైన బాలబాలికలకు మంచి జీవితాన్ని ఇవ్వవచ్చని తెలిపింది. దానితో ప్రత్యేక ఒలింపిక్స్‌పై దృష్టి పెట్టాను అంటారు లలిత్.

సంబా జిల్లాలోని రెండు పంచాయితీల్లో జరిపిన సర్వేలో ఈ ప్రాంతంలో దాదాపు 672మంది ఇటువంటి మానసిక లోపం ఉన్న పిల్లలు ఉన్నారనీ వీరిలో కేవలం ఎనిమిదిమందికే పెన్షన్ లభిస్తోందనీ, కేవలం 70మందికి వికలాంగ సర్టిఫికెట్స్ అందినట్లు తెలుస్తున్నది. వీరికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయము లేదు. అదే సమయంలో ఇలాంటి బాధ్యతల పునరావాస కేంద్రాలు కూడా అత్యల్పంగా ఉన్నట్లుమాకు తెలుసు. అందువలన మా వంతు ప్రయత్నంగా ఒక సమగ్రమైన పునరావాస కేంద్రాన్ని 400 మంది పిల్లలకు పునరావాస సంకల్పించే విధంగా ఏర్పాటు చేయాలని కృషి చేస్తున్నామని అశ్వని తెలియచేశారు.

**అనువాదం : విజయకుమార్**

**సంజయ్ ఘోష్**
చరఖా ఫీచర్స్

# వర్తమాన సమాజంలో ఉద్యోగి స్వామ్యం

ఆధునిక రాజ్యము వ్యక్తి శ్రేయోవాద రాజ్యము (Laissez Faire) కాదు. అది సంక్షేమ రాజ్యము., రాజ్యము వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంతమును అనుసరించినపుడు అదే కేవలము పరిమితము (ఉదా : దేశంలో శాంతి భద్రతలను కాపాడటం, పన్నుల వసూలు, దేశ సరిహద్దుల రక్షించటం, న్యాయపాలన వంటి) విధులను మాత్రమే నిర్వహించేది. ఆ తరువాత శాస్త్ర, సాంకేతిక రంగాలలో సాధించబడినటు వంటి ప్రగతిని రాజ్యము నిర్వర్తించవలసిన విధులు అన్ని రంగాలలోనూ అసంఖ్యాకముగా పెరిగినాయి. దీనితోపాటు ఆధునిక రాజ్యాలు సంక్షేమ "రాజ్యస్థాపనే" తమ ప్రధాన ధ్యేయంగా పెట్టుకొనటం వలన మానవ జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలోనూ ప్రభుత్వ జోక్యము పెరిగింది. ఈనాడు ఒక వ్యక్తి పుట్టినది మొదలు అతడు మరణించేంతవరకు, వివిధ దశలలో పౌరుడు ప్రత్యక్షముగా గానీ లేదా పరోక్షముగాగానీ రాజ్యనియంత్రణకు, పర్యవేక్షణకు లోనవుచున్నాడు. అయితే ప్రభుత్వము ఆయా కార్యకలాపాలన్నింటినీ నైపుణ్యము మరియు శిక్షణపొంది, శాశ్వత ప్రాతిపదికపై నియమించబడినటువంటి వృత్తి ఉద్యోగుల సముదాయము ద్వారా మాత్రమే నెరవేరుస్తుంది. దీనిని "సివిల్ సర్వీసు" అంటారు. రాజ్యము నిర్వర్తించవలసిన కార్యకలాపాలు విస్తరించటంతో సివిల్ సర్వీసు పాత్ర కూడా ఎంతో పెరిగింది. ఈనాడు ఒకదేశము పురోగతి మరియు అభివృద్ధిలో సివిల్ సర్వీసు కీలకమై పాత్రను నిర్వహించవలసివుంది. అయితే సివిల్ సర్వీసు ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించుటకు అన్ని ప్రజాస్వామిక రాజ్యాలలోను వారికి అనేక రాజ్యాంగ పరమైన, శాసనపరమైన చట్టబద్ధమైన రక్షణలు కల్పించబడినాయి.

ఆధునిక రాజ్యాములలోని సివిల్ సర్వీసు దేశ వ్యవస్థకు సంబంధించిన పరిధిలోనే పనిచేయవలసి ఉంటుంది. ఉదాహరణకు దేశ రాజకీయ వ్యవస్థలో మార్పులు వచ్చినట్లయితే ఆ మార్పుల కనుగుణంగానే పాలనా వ్యవస్థ పనిచేయవలసి ఉంటుంది. ఆధునిక రాజ్యము ప్రజాస్వామ్యము, సంక్షేమ రాజ్యము అనే భావనలపై ఎక్కువగా ఆధారపడి ఉన్నది. అందువలన ఇటువంటి పరిస్థితులలో సివిల్ సర్వీసు నిర్వర్తించవలసిన విధులలో అనేక విప్లవాత్మకమైన మార్పులు వచ్చినవి.


**మార్క కిరణ్**

రీసెర్చ్ స్కాలర్, కాకతీయ విశ్వ విద్యాలయం, వరంగల్


భారత దేశానికి స్వాతంత్ర్యము రాక పూర్వము సివిల్ సర్వీసు పనిచేసే తీరు తెన్నులు బ్రిటీషువారి ప్రయోజనాలను పరిరక్షించే విధముగా తీర్చిదిద్దబడినాయి. ఫలితంగా అది కేవలము శాంతి భద్రతలను కాపాడుట, పన్నులను వసూలుచేయుట వంటి పరిమితమైన విధులను మాత్రమే నిర్వర్తించే వారు. కానీ స్వాతంత్ర్యానంతరము ప్రజాస్వామ్యము, శ్రేయోరాజ్య భావనలు పెరుగుటతో సివిల్ సర్వీసు పాత్ర పూర్తిగా మారిపోయినది. అభివృద్ధి చెందుతున్న సమాజంలో సవిల్ సర్వీసు పాత్రను క్రింది వివిధ కోణాల నుండి పరిశీలించవచ్చును.

**(1) రాజకీయ పాత్ర (Political Role) :** మనదేశంలో రాజకీయ వ్యవస్థ పార్లమెంటరీ ప్రజాస్వామ్య, సమాఖ్య విధానముపై ఆధారపడి ఉన్నది. వాస్తవానికి సివిల్ సర్వీసు రాజకీయ వ్యవస్థలోనే ఒక ఉపవ్యవస్థ కావున మన దేశంలోని సివిల్ సర్వీసు కేవలము రాజకీయ నాయకత్వము రూపొందించిన విధానాలను అమలు పరచుటలోనే ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తుంది. కొన్ని సందర్భాలలో విధానాలను అమలు పరచుటలో తన పరిధిని మించి కూడా వ్యవహరించుటకు అవకాశము కలదు. ఎందుచేతనంటే విధానాలను అమలు పరచేటప్పుడు అనేక సమస్యలు ఉత్పన్నమవుతూ ఉంటాయి. సివిల్ సర్వీసు సిబ్బంది అటువంటి విషయాలను రాజకీయ నాయకులకు సూచిస్తారు. సివిల్ సర్వీసు సూచించిన విషయాల ఆధారముగా రాజకీయ నాయకులు తమ విధానాలను పునఃపరిశీలించిన వాటిలో తగిన మార్పులు, చేర్పులు చేస్తారు. అంతేగాక ఈనాడు సివిల్ ఉద్యోగులు కేవలము విధానాలను అమలుచేయుటమే గాక ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా విధానాలను రూపొందించుటలో కూడా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. ఉదా : ఈనాడు ఒక మంత్రి విధానమును (Policy) రూపొందించుట కవసరమైన సమాచారము మరియు సలహాల కొరకు, ఆ విషయంలో నిష్ణాతుడు మరియు పరిపూర్ణుడైన ఆ శాఖా కార్యదర్శిపై ఎక్కువగా ఆధారపడుతున్నాడు. అంతేగాక శాసన నిర్మాణ శాఖలో ప్రవేశ పెట్టబోయే బిల్లుల ముసాయిదా (Draft) దశనుంచి అవి పార్లమెంటు ఆమోదము పొందేంతవరకున్నటువంటి వివిధ దశల్లో ఉద్యోగులు కీలకమైన పాత్ర వహించుచున్నారు. అంతేగాక పార్లమెంటు లోపల బయట వివిధ సభ్యులడిగిన ప్రశ్నలకు అవసరమైన సమాచారమును అందించేది, బిల్లులను పార్లమెంటు ఆమోదించిన తరువాత దాని కవసరమైన వివరాలను, నియమ నిబంధనలను రూపొందించేది కూడా సివిల్ ఉద్యోగులే.

**2. ఆర్థిక పాత్ర (Economic Role) :** ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పటంలో సివిల్ సర్వీసు నేడు చాలా కీలకమైనపాత్రను నిర్వహిస్తోంది. ఉత్పత్తి, పంపిణీ,వినియోగములను నియంత్రణ చేయడం ద్వారా ఆర్థిక ప్రజాస్వామ్యమును సాధించుకోడానికి భారతదేశము నిర్ణయించుకొన్నది. ఈ లక్ష్యసాధనలో భాగముగా భూసంస్కరణలు అమలు, పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితులు, బ్యాంకులను, ఇతర కీలకమైన సంస్థలను జాతీయము చేసి ఏకస్వామ్య ధోరణులను అరికట్టటం మొదలైన ఎన్నో సంస్కరణలను ప్రభుత్వము చేస్తుంది. అంతేగాక ప్రభుత్వము కార్పొరేషనులు, కంపెనీలు మొదలగు వాటి రూపములో ఎన్నో వర్తక, వ్యాపార, వాణిజ్య రంగాలలో ప్రవేశించినది. ఈ విధముగా సోషలిస్టు సమాజ స్థాపనా ధ్యేయముతో ప్రభుత్వ పాలన ముందుకు సాగిపోతున్నది. ఇటువంటి పరిస్థితులలో ఆర్థిక కార్యకలాపములలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రత్యేకీకరణ సాధించవలసిన ఆవశ్యకత పెరుగుతున్నది. అంతేగాక దేశాభివృద్ధికి ప్రణాళికా పద్ధతిని అనుసరించి దేశములోని వనరులను అంచనావేసి, ప్రాధాన్యతలను (Priorities) నిర్ణయించి ప్రణాళికలను రూపొందించుట, వాటిని సక్రమముగా అమలు చేయుట, ఫలితాలను మదింపు చేయుట వంటి బాధ్యతలను సివిల్ సర్వీసు చేపడుతున్నది. అదే విధముగా వివిధ స్థాయిలలో బడ్జెట్‌ను తయారుతో తమ అభిప్రాయాలు తెలియజేసినవి. పట్టణ ప్రాంతాలలోని అభ్యర్థులు మరియు ఉన్నత కులాలవారు గ్రామీణ ప్రాంతాలలోని అభ్యర్థులకంటే సివిల్ సర్వీసులోని ఉన్నతోద్యోగాలలో ఎక్కువ ప్రాతినిధ్యము సంపాదించుచున్నారని ప్రధానముగా వెల్లడైనది. అంటే భారతదేశంలోని ఉన్నత సివిల్ సర్వీసు పట్టణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులచే ప్రభావితము చేయబడుతుంది. అటువంటప్పుడు వారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై ప్రత్యేకమైన శ్రద్ధ వహించరు. ఈ సందర్భముగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఛైర్మన్‌ల సమావేశములో అన్న మాటలు ఎంతైనా గమనించదగినవి. ఉన్నత సర్వీసులలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే బాలబాలికలకు ఎక్కువ ప్రాతినిధ్యము కల్పించాలని ఆమె అభిప్రాయపడ్డారు. సమాజములోని సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు ఉద్యోగులు పనితీరుతెన్నులను నిర్ణయిస్తాయి.

ఇతర విషయాలలో పాత్ర: సివిల్ సర్వీసు పైన చెప్పిన రంగాలోనేగాక అనేక ఇతర విషయాలలో కూడా చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహించవలసి ఉన్నది. ఉదా : మన దేశమునకు జనాభా పెరుగుదల ఒక ముఖ్య అవరోధమైనది. జనాభా విధానము రాజకీయాలకు, మతమునకు ఒక ముఖ్య బాధితురాలైనది. అంతేగాక సివిల్ సర్వీసు మారుతున్న పరిస్థితులకు, విధానాల కనుగుణముగా, వ్యవహరించవలసి వుంది. సాధారణ పరిస్థితులో కంటే సంక్షోభ పరిస్థితులలో సివిల్ సర్వీసు ఒక ప్రత్యేకమైన పాత్రను నిర్వహించవలసి వుంది. అంతేగాక అగ్ని ప్రమాదము, తుఫానులు, వరదలు, క్షామము మొదలు పరిస్థితులను ఎదుర్కోడానికి సివిల్ సర్వీసు వేగవంతముగా పనిచేయవలసి ఉంటుంది.

**ముగింపు :** సివిల్ సర్వీసు ముఖ్యోద్దేశ్యము అత్యధిక ప్రజల సంతోషము. ఈ లక్ష్యసాధనకు గాను సివిల్ సర్వీసు ఎటువంటి పక్షపాతము,

*30వ పేజీ తరువాయి...*

## గ్రామీణ రుణ వ్యవస్థ బలోపేతానికి మార్గాలు

దీర్ఘకాలంలో పేదరిక నిర్మూలనలో వివిధ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగా ప్రాధాన్యతా రంగ నిర్వచనాన్ని పున:పరిశీలించాల్సిన అవసరం ఉంది. అందులో ఎపిఎస్ఎల్ లక్ష్యాలను నిర్దేశించడంలో ప్రాంతీయ, జిడిపిలో రంగాల వారీగా రుణాలు, తదితర అంశాలను ఉపయోగించాలి. అయితే, దీనంతటికి ప్రణాళిక సంఘం దేశంలోని ప్రతి జిల్లాకు అధికారికంగా జిడిపి సిరీస్‌ను ముద్రించాలి. అందులో జిల్లాల్లో ప్రాధాన్యతా రంగాల వివరాలను పేర్కొనాలి. అంతే కాకుండా అందులో ఆర్‌బిఐకి ఉపయోగపడే సరైన రుణ వివరాలు,విశ్లేషణల సమాచారం కూడా అందుబాటులో ఉంచాలి.

అనేక కారణాల్లో భాగంగా పిఎస్ఎల్ లక్ష్యాల సాధన, బ్యాంకు బ్యాలెన్స్ షీట్ల సరైన నిర్వహణతోపాటు ఫైనాన్షియల్ మార్కెట్లలో భాగస్వాముల మధ్య ఆస్తులు, నష్టాలు వంటివి చురుకుగా మార్పిడి చేసుకునేందుకు అవకాశం ఉండడం అవసరం. ఇలాంటి మార్కెట్‌లలో వివిధ సంస్థల మధ్య పిఎస్ఎల్(మరియు ఇతర) ఆస్తుల క్రయ, విక్రయాలు పూర్తి నాణ్యత ఆధారంగా, సంస్థాగత బేధాల రహితంగా జరుగుతాయి. ప్రస్తుతం అలాంటి మార్కెట్‌లు లేని ఫలితంగా బ్యాంకులు పిఎస్ఎల్ లక్ష్యాలు చేరుకోకపోవడంతో అధిక జరిమానాలను చెల్లించాల్సి వస్తున్నది. ఇలాంటి రిస్క్-ట్రాన్స్‌ఫర్ మార్కెట్‌లలో బహుళ, ప్రత్యేక సంస్థలు(బ్యాంకింగ్, బ్యాంకింగేతర), స్పెషలిస్టుల మధ్య భాగస్వామ్యాల అభివృద్ధికి మార్గం సుగమం అవడంతో పాటు, రుణ, మౌలిక సదుపాయాలు పెరిగి చివరి గ్రామీణ గృహస్థు వరకు తక్కువ వడ్డీకి, తక్కువ రిస్క్‌తో రుణం అందుబాటులో ఉంటుంది. దీనిని సాధించేందుకు పూచికత్తు వాహకాలకు పన్ను రాయితీ హోదాను పునరుద్ధరించడం ద్వారా నష్ట బదిలీకి కీలక మలుపునివ్వాలి. తుది రుణసేకర్తకు అన్ని రకాల వడ్డీలు కలిపి పర్చేజింగ్ బ్యాంకు నుండి ఏటా 8 శాతానికి మించి బేస్ రేట్ ఉండరాదు. అలాగే బ్యాంకులు డాక్యుమెంట్లతో సంబంధం లేకుండా రుణాలకు పూచికత్తు ఉండే ఆస్తులు, బాండ్లు, లేదా ప్రాథమిక లేదా సెకెండరీ మార్కెట్‌లలో పొందిన ఆస్తులను మెచ్యూరిటీ విలువ ఆధారమని ప్రకటించాలి. దీనికి అవకాశం కల్పించేందుకు నాబార్డ్, నేషనల్ హౌజింగ్ బ్యాంక్(ఎన్‌హెచ్‌బి), చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్(సిడ్బి)లు మరింత మార్కెట్ అనుకూలంగా మారాలి. వినియోగ దారుల సమచారం (క్రెడిట్ బ్యూరోలు, ప్రత్యామ్నాయ సమాచార భండాగారం) అభివృద్ధి పరచడం, గిడ్డంగులు, ప్రత్యేకించి చిన్న రైతులకు అందుబాటులో ఉండే ఎలక్ట్రానిక్ వేర్‌హౌజింగ్ రిసీట్‌లు, భూ రిజిస్ట్రీలు, వాతావరణ కేంద్రాలు, మూవబుల్ కొల్లేటరల్ రిజిస్టరీలు, సెకెండ్ హ్యాండ్ ఆస్తుల మార్కెట్ల అభివృద్ధి చేసుకోవడం వంటి అంశాలు గ్రామీణ రుణ పంపిణీ వ్యవస్థ బలోపేతంలో ఎంతో కీలకమైనవి.



శాసనపరమైన, చట్టబద్ధమైన అనేక రక్షణలు కల్పించబడినాయి. స్వేచ్ఛా విధానము నుంచి శ్రేయోరాజ్య విధానములుగా రాజ్యములు మారుటతో సివిల్ సర్వీసు పాత్రలో గణనీయమైన మార్పులు వచ్చినాయి. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, పరిపాలనా పరంగా, ఇతర

# ఆంధ్రప్రదేశ్ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ 2014-15

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2014-15 సంవత్సరం వార్షిక ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఆనం రామానాయణ రెడ్డి 2014 ఫిబ్రవరి 10న శాసనసభలో ప్రతిపాదించారు. ఆర్థిక సంవత్సరం మొత్తం వ్యయం 1,83,129కోట్ల రూపాయలుగా ప్రతిపాదిస్తూ, ప్రణాళికా వ్యయాన్ని 67,950 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ప్రణాళికేతర వ్యయం 1,15,179 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. 2013-14 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన 1,61,348కోట్ల రూపాయలతో వార్షిక వ్యయంతో పోలిస్తే తాజా బడ్జెట్ వ్యయం 21,781 కోట్ల రూపాయలు అధికంగా ఉంది. 2014-15 సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్‌లో రెవెన్యూ మిగులు 474కోట్ల రూపాయలుగా ఉంటుందని అంచనావేయగా, ద్రవ్యలోటు 25,402 కోట్ల రూపాయలుగా అంచనావేశారు. ఇది గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్ (జిఎస్‌డిపి)లో 2.60శాతంగా ఉంటుందని వివరించారు. ఇది ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ & బడ్జెట్ మేనేజ్‌మెంట్ చట్టం నిర్దేశించిన పరిమితిలోనే ఉంటుందని ప్రకటించారు.

2013-14 సంవత్సరానికి రెవెన్యూ మిగులు 1023 కోట్ల రూపాయలని సవరించిన అంచనాలు వెల్లడించగా, ద్రవ్యలోటు 24,487 కోట్ల రూపాయలుగా ఉంటుందని తేలింది. 2012-13 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన తుది లెక్కల ప్రకారం రెవెన్యూ మిగులు 1128కోట్ల రూపాయలుగా ఉన్నదని, అలాగే ద్రవ్యలోటు 17,508 కోట్ల రూపాయలని తేలింది.

రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రతిపాదించేందుకు వీలుకాలేదు. ఎన్నికల తర్వాత ఏర్పడే ప్రభుత్వం తన ప్రాధాన్యతలను అనుసరించి ఏ రంగానికి ఎంతమేరకు కేటాయింపులు చేయాలో నిర్ణయిస్తుంది. 2013-14 సంవత్సరంతో పోలిస్తే 2014-15 సంవత్సరానికి ప్రతిపాదించిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో పెరుగుదల దాదాపు 14శాతంగా ఉంది. అన్ని శాఖల్లోనూ దాదాపు ఇదే దామాషాలో హెచ్చింపు ఉండేలా చూశారు.

చట్టం ప్రకారం రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ సాధారణ ఎన్నికల ముందు వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించేందుకు వీలుండదు. అందువల్ల ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రతిపాదించారు. 2014 ఏప్రిల్ 1 నుండి ఆరు నెలలపాటు 92,070 కోట్ల రూపాయలను ఖర్చు చేసేందుకు శాసనసభ, శాసనమండలి నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తీసుకున్నది. ఆరు నెలలలోగా రాష్ట్ర సంచిత నిధి (కన్సాలిడేటెడ్ ఫండ్) నుండి నిధులు ఖర్చు చేసేందుకే తాత్కాలిక బడ్జెట్ కు ఆమోదం తీసుకోవాల్సి వచ్చింది. ఏదైనా కారణాల మూలంగా ఆరునెలలులోగా రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగకపోతే తాత్కాలక బడ్జెట్ ప్రకారమే నిధులను వినియోగించుకోవాల్సి ఉంటుంది.


పోల్కంపల్లి సాయిలక్ష్మి
ఫ్రీలాన్స్ రచయిత


ఆర్థిక శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి 2014-15 వార్షి బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ 2004-05లో రాష్ట్రంలో 29.9 శాతంగా ఉన్న పేదరిక స్థాయి 2011-12 వరకు 9.2శాతానికి తగ్గించామని అంటే 20 పాయింట్ల మేరకు తగ్గించామని తెలిపారు. 2012-13లో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి రేటు 5.78 శాతంగా నమోదైందని జాతీయ అభివృద్ధి కంటే ఇది ఎక్కువేనని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి రేటు 7.48శాతం కాగా, సేవారంగాల్లో ఇది 7.75శాతంగా నమోదైందన్నారు. వేర్వేరు కాణాల మూలంగా పారిశ్రామిక రంగంలో అభివృద్ధి అశాజకంగా లేదన్నారు. 2012-13 సంవత్సరానికి రాష్ట్ర తలసరి ఆదాయం 78,564 రూపాయలుగా నమోదైందన్నారు.

**రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి**

2013-14 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 207.29లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంటుందని అంచనావేశామని, రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డని ఆర్థిక మంత్రి తెలిపారు. 2008-09 సంవత్సరంలో 204.21 లక్ష లమెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కాగా, ఇప్పటి వరకు అదే ఒక రికార్డుగా నిలిచిందని, ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డుల్లోనే రికార్డుగా ఉంటుందని వెల్లడించారు. 2012-13 సంవత్సరంలో ముతక ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, దాంతో కేంద్ర వ్యవసాయ శాఖేర్పాటు చేసిన కృషి కర్మాన్ వార్డు మన రాష్ట్రానికి లభించిందన్నారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయని, రైతులకు గిట్టుబాటుధరలు లభించేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

1992-93 నుండి 2002-03 వరకు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మనీటి పారుదల కార్యక్రమం ద్వారా 0.96 లక్షల హెక్టార్లు మాత్రమే

సాగులోకి తీసుకురాగా, 2003-04 నుండి 2012-13 మధ్య 9.97 లక్షల హెక్టార్లను సాగులోకి తీసుకువచ్చా మన్నారు. దీనివల్ల కాయగూరలు, పళ్లు, పూల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని వివరించారు. గుడ్ల ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో నిలిచి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 44 వేల కోట్ల రూపాయలు అందిస్తోందని మంత్రి వివరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గత ఐదు సంవత్సరాల్లో 94లక్షల కుటుంబాలకు చెందిన 1.89కోట్ల మందికి ఉపాధి కల్పించామని, 162 కోట్ల పనిదినాలు లభించాయన్నారు. ఇందిర జలప్రభ ద్వారా 1.32 లక్ష లెకరాల బంజరు భూములను సాగులోకి తీసుకువచ్చామన్నారు. స్వయం సహాయక గ్రూపులను వడ్డీలేని రుణాల పథకం ద్వారా 2009-10 నుండి 2013-14 వరకు 2659 కోట్ల రూపాయలు పంపిణీ చేశామన్నారు. స్త్రీనిధి సహకార రుణ సొసైటీ ఏర్పాట్లు చేసి 2013 డిసెంబర్ చివరి వరకు 7.78 లక్షల మంది సభ్యులకు 1302 కోట్ల రూపాయలు అందచేశామని వివరించారు. సామాజిక భద్రత పింఛన్ కింద 76.26 లక్షల మందికి పించన్ చెల్లిస్తున్నామని తెలిపరు. అమ్మ హస్తం పథకం ద్వారా కిలో రూపాయికే బియ్యం ఇస్తున్నామని దీని ద్వారా 2.34కోట్ల కుటుంబాలు లబ్దిపొందుతున్నాయని వివరించారు. జలయజ్ఞం పథకం ద్వారా 17 ప్రాజెక్టులు పూర్తికాగా, 24 ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయని ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు.

2012 -13 వరకు ఐటి రంగంలో గణనీయమైన ప్రగతి సాధించామని 51,285 కోట్ల రూపాయల ఎగుమతులు టర్నోవర్‌ను సాధించామని ఆర్థిక మంత్రి తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్ల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటిఐఆర్) ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ రంగం ప్రత్యక్షంగా 3.11 లక్షల కోట్ల రూపాయల ఆదాయాన్ని సృష్టిస్తుందని, 15 లక్షల మందికి ప్రత్యక్షంగా 53 లక్ష లమందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. అలాగే గేమింగ్, యానిమేషన్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు రంగారెడ్డి జిల్లాలోని రాయదుర్గ వద్ద గేమ్‌పార్క్ నిర్మిస్తున్నామని 100 సంస్థల కార్యాలయాలకు ఉపయోగపడే విధంగా ఈ పార్కులో స్థలం అందుబాటులో ఉంటుందన్నారు. వీటి ద్వారా 15 వేల మందికి ఉపాధి క్పించేంఉదకు వీలవుతుందన్నారు. 500 మిలియన్ల మెరికా డాలర్ల మేరకు ఎగుమతులు అదనంగా చేసేందుకు అవకాశం వస్తుందన్నారు.

2014లో 3910 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం అదనంగా లభించే ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు. అనంతపురం జిల్లాలో ఎడారుల అభివృద్ధి కార్యక్రమం కింద 457 కిలోమీటర్ల రోడ్డు నిర్మించేందుకు కేంద్రం 145కోట్ల రూపాయలు కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వెనుకబడిన ప్రాంతా లగ్రాంట్ల నిధి కింద 618కోట్ల రూపాయలతో 51,454 పనులు చేపట్టామన్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు భారత ప్రభుత్వం రాజీవ్ గాంధీ పంచాయిత్ సశక్తి కరణ్ అభియాన్ పథకం కింద 2013-14 సంవత్సరానికి 203.31 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.

జవహార్‌లాల్‌నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవర్ మిషన్ కింద రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు 253 ప్రాజెక్టులు చేపట్టామని, ఇందుకోసం కేంద్రం 12,525కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. హైదరాబాద్ మెట్రోపాటిలన్ ప్రాంతం అభివృద్ధికోసం మెట్రోపాలిటన్ ఇవృద్ధి ప్రణాళిక 2031 ని నోటిఫై చేశామన్నారు. ఈ ప్రణాళికలో 90 మీటర్ల వెడల్పు గల 287 కిలోఈటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు శరవేగంగా సాగుతుఓందని 2014 డిసెంబర్ వరకు నాగోల్ మెఉట్టగూడ కారిడార్ పూర్తవుతుందన్నారు.

తెలుగుభాష అభివృద్ధికి భాషా సాంస్కృతిక మంత్రిత్వశాఖను కొత్తగా ఏర్పాటు చేశామని ఆర్థిక మంత్రి తెలిపారు. పాఠశాల విద్య, ఉన్నతవిద్య, సాంకేతిక విద్య రంగాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇతర అవసరాలు తీర్చేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

వివిధ ప్రభుత్వ శాఖల్లో 20,346 కొత్త ఉద్యోగాల భర్తీకి అనుమతిచ్చామని, మరో 98,652 ఉద్యోగాలను నేరుగా నియామకాల ద్వారా భర్తీ చేసేందుకు అనుమతి ఇచ్చామన్నారు. రాజీవ్ యువ కిరణాల పథకం కింద 25వేల మంది ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థులకు ఉపాధి కల్పించామని మొత్తం 4.36 లక్ష లమందికి ఉపాధి లభించిందని వివరించారు. ఉన్నత చదువులకోసం విదేశాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు 10 లక్షల రూపాయల గ్రాంటు, పాసేజ్ గ్రాంట్, వీసా ఫీజును అందిస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు మెస్‌చార్జీలను 1,050 రూపాయలకు పెంచామన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో రెండుశాతం రిజర్వేషన్ కల్పించామని తెలిపారు.

**కొత్త మెడికల్ కాలేజీలు**

అందరికీ వైద్యం అందించేందుకు అనేక పథకాలు చేపట్టామని ఆర్థిక మంత్రి తెలిపారు. నెల్లూరు, నిజామాబాద్, తిరుపతిలలో మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. తిరుపతిలో ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీ కేవలం మహిళలకోసమే ఉద్దేశించామని చెప్పారు. నగరాల్లో ఆరోగ్య సదుపాయాలకోసం జాతీయ నగర ప్రాంత ఆరోగ్యమిషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఎస్సీ ఉపప్రణాళిక నిధులను 16.20 శాతం నుండి 16.41శాతానికి,ఎస్టీ ఉపప్రణాళిక నిధులను 6.60 శాతం నుండి 6.99 శాతానికి పెంచుతున్నామన్నారు. ఇందిరమ్మ హౌజింగ్ ఇందిరమ్మ ఆవాస్‌యోజన పథకాల కింద రాష్ట్రంలో 22,377 కోట్లతో 66.11 లక్షల ఇళ్లు పూర్తిచేశామని, మరో 8.38లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు.

రాష్ట్రంలో 72,176 ఆవాసాలు ఉండగా, 68,627 ఆవాసాలకు పాక్షికంగానో, పూర్తిగానో తాగునీటి సరఫరా చేశామన్నారు. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.

ప్రభుత్వ పరిపాలనా విభాగాల్లో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ వసతి కల్పించేందుకు సమాచార సాంకేతిక పరిజ్ఞాన కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని మంత్రి తెలిపారు. గ్రామ పంచాయితీ వార్డు మొదలుకుని రాష్ట్ర సచివాలయం వరకు ఆన్‌లైన్ పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీసుశాఖలో కూడా ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామని హైదరాబాద్‌లోని డైరెక్టర్ జనరల్ కమాండ్ & కంట్రోల్ సెంటర్ ద్వారా 23 జిల్లాల్లోని 34 కంట్రోల్ రూంలు 1600 పోలీసు స్టేషన్లను అనుసంధానం చేశామన్నారు. మహిళల కోసం హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకున్నదన్నారు. జాతీయ, రాష్ట్రీయ రోడ్లను అభివృద్ధిచేస్తున్నా మన్నారు. 2004 నుండి ఇప్పటివరకు ఏడు విడతల్లో 5,89,010 పేద ప్రజలకు 8,34,261 ఎకరాల భూమిని పంపిణీ చేశామన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా రాష్ట్ర ప్రణాళికా బడ్జెట్ పరిమాణం మరింత పెరుగుతుందని ఆర్థికమంత్రి తెలిపారు.

**ఓట్ ఆన్ అకౌంట్ వివరాలు**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014-15 సంవత్సరానికి రూపొందించిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదనల వివరాలు ఇలా ఉన్నాయి. (రూపాయల కోట్లలో)**

| | |
|---|---|
| ప్రారంభ నిల్వ | 176.14 |
| మొత్తం బడ్జెట్ | 183128.90 |
| ప్రణాళికా వ్యయం | 67949.62 |
| ప్రణాళికేతర వ్యయం | 115179.27 |
| రెవెన్యూ మిగులు | 473.96 |
| ద్రవ్యలోటు | 25401.96 |

**వివిధ రంగాలకు కేటాయింపులు**

| | |
|---|---|
| వ్యవసాయం, అనుబంధరంగాలు | 6685.33 |
| గ్రామీణాభివృద్ధి | 13661.77 |
| నీటిపారుదల | 23311.98 |
| ఇంధనరంగం | 8454.48 |
| పరిశ్రమలు, గనులు | 1046.83 |
| రవాణా | 6042.01 |
| శాస్త్ర సాంకేతిక రంగం | 13.20 |
| సాధారణ ఆర్థిక సేవలు | 4753.40 |
| సాధారణ విద్య | 22123.09 |
| క్రీడలు యువజన సర్వీసులు | 361.38 |
| సాంకేతిక విద్య | 1264.00 |
| కళలు, సాంస్కృతిక వ్యవహారాలు | 78.69 |
| వైద్యం, ఆరోగ్యం | 6850.60 |
| తాగునీరు, పారిశుధ్యం | 1310.09 |
| గృహనిర్మాణం | 3128.76 |
| పట్టణాభివృద్ధి | 7140.69 |
| ఐ & పి | 206.83 |
| సంక్షేమం | 11650.85 |
| కార్మిక, ఉపాధి | 586.02 |
| సామాజిక భద్రత | 1780.10 |
| సాధారణ సర్వీసులు | 62678.74 |
| మొత్తం | 183128.90 |

■

## రైల్వే మధ్యంతర బడ్జెట్ 2014-15 ముఖ్యాంశాలు :

రైల్వే మంత్రిత్వశాఖ 2014 – 15 ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలలకు సంబంధించిన మధ్యంతర బడ్జెట్‌ను రైల్వేశాఖ మంత్రి మల్లిఖార్జున్ ఖార్గే 12 ఫిబ్రవరి, 2014న పార్లమెంటుకు సమర్పించారు.

గత బడ్జెట్‌కాలంలో రైల్వేలు సాధించిన విజయాలు

- గత బడ్జెట్ అంచనా సరుకు రవాణా లక్షిత ఆదాయం రూ. 93,554 కోట్లు కాగా రూ. 94వేల కోట్లు సాధించారు.
- అసోంలో 510 కిలోమీటర్ల రైల్వేలైన్ నిర్మాణం, రంగియా – మర్కోంగ్సెలెక్ మధ్య 11వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా 2,207కిలో మీటర్ల లైన్ల నిర్మాణం పూర్తి. 1532 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పూర్తి, 4556 కిలోమీటర్ల వరకూ విద్యుద్దీకరణ పూర్తి.
- చప్రా (బీహార్)లో రైల్వే వీల్ ఫ్యాక్టరీ, రాయ్‌బరేలీ (ఉత్తరాంధ్ర)లో కోచ్ ఫ్యాక్టరీ, దన్కునిలో (పశ్చిమబెంగాల్)లో డిసెల్ పరికరాల నిర్మాణ కర్మాగారాలు ప్రారంభం.
- కాశ్మీర్‌లో ప్రతికూల వాతావరణంలో సైతం నడిచేలా ప్రత్యేక రైళ్ళ ఏర్పాటు.

**2014-15 బడ్జెట్ ప్రతిపాదనలు :**

- బడ్జెట్ ఆదాయ అంచనాలు రూ. 1,60,.775 కోట్లు (ప్రయాణ చార్జీల రూపంలో రూ. 45,225కోట్లు, సరుకు రవాణా రూ. 1,05,770 కోట్లు ఇతర ఆదాయం రూ. 9,700కోట్లు)
- సరుకు రవాణా లక్షల 1101 మిలియన్ టన్నులు
- ఈశాన్య రాష్ట్రాలు మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్‌లో రైలు సౌకర్యం అందుబాటులోనికి రానుంది. మేఘాలయలని దుద్నోయి – మెహెందిపతార్‌ల మధ్య రైల్వే లైను నిర్మాణం పూర్తికానుంది. అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఇటానగర్‌కు సమీపంలోని హర్ముతి – నహర్లాగన్‌కు రైల్వే మార్గం పూర్తికానుంది.
- జమ్ము కాశ్మీర్‌లోని కాట్రాకు త్వరలో రైళ్ల రాకపోకలు ప్రారంభం.
- చప్రా, రాయ్‌బరేలీ, దన్కునిలలో కోచ్ నిర్మాణ కర్మాగారాలు ప్రారంభం
- 17 ప్రీమియం రైళ్లు, 38 ఎక్స్‌ప్రెస్ రైళ్లు, 10 పాసింజర్ రైళ్లు, నాలుగు ఎం.ఇ.ఎం.యూలు, మూడు డిఇఎం.యులు కొత్తగా ప్రతిపాదించారు.
- రైళ్లలో ప్రమాదాల నివారణకు ట్రయిన్ కొల్లిషన్ ఎవైడన్స్ స్టిం (టిసిఎఎస్), విజిలెన్స్ కంట్రోల్ డివైజ్ ఏర్పాటు, ఎసి కోచ్‌లలో అగ్ని ప్రమాద నివారకాలు ఏర్పాటు, రైల్వే ప్యాంట్రీ కార్స్‌లో వంట గ్యాస్‌కు బదులు ఇండక్షన్ స్టవ్‌ల ఏర్పాటు.
- రైల్వే చార్జీలపై సూచనలు చేయడానికి రైలు రుసుం నిర్ధారణ ప్రాధికార సంస్థ (రైల్ టారిఫ్ అథారిటీ) ఏర్పాటు.

# కేంద్ర బడ్జెట్

- వ్యవసాయ వృద్ధి 4.6శాతం, : రక్షణశాఖలో ఒకే ర్యాంకు.. ఒకే పింఛన్
- కరెంట్ ఖాతా లోటు 45 బిలియన్ డాలర్లు : రక్షణ కేటాయింపుల్లో 10శాతం వృద్ధి
- నిర్భయ నిధికి రూ. వెయ్యికోట్లు

కేంద్ర ప్రభుత్వం 2014-15కి గాను ఓటాన్ అకౌంట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం 17, ఫిబ్రవరి 2014న లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. మెరుగైన ఆర్థిక వృద్ధికోసం ప్రభుత్వం తీసుకున్న 10 కీలక చర్యలను చిదంబరం వివరించారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య లోటును 4.1కు తీసుకురావడమే లక్ష్యమన్నారు. ఈ బడ్జెట్‌లో ఎన్నో ఏళ్లుగా రక్షణ శాఖ ఉద్యోగులు ఎదురు చూస్తున్న "ఒక ర్యాంకు... ఒక పింఛను" విధానానికి ఆమోద ముద్ర వేయడం హర్షనీయం.

చక్కెర అమ్మకాలపై నియంత్రణ ఎత్తేయడం, డీజిల్ ధరల సవరణలు, రైలు ధరల హేతుబద్ధీకరణ, కొత్త బ్యాంకులకు లైసెన్సు జారీ, డిస్కమ్‌ల పునర్వ్యవస్థీకరణ లాంటి అనేక నిర్ణయాలు తీసుకున్నారు.

రెండేళ్లతో పోల్చుకుంటే దేశ ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని చిదంబరం తెలిపారు. పెట్టుబడులపై క్యాబినెట్ కమిటీని (సీసీఐ) ప్రాజెక్టు పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేసి కమిటీలు త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటుండటంతో 2014 జనవరి నాటికి 296 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చారు. వీటి ప్రాజెక్టు వ్యయం రూ. 6.6 లక్షల కోట్లు.

2013-14 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీడిపి వృద్ధిలో స్వల్ప తగ్గుదల నమోదవ్వగా ఆ తర్వాత మూడో, నాలుగో త్రైమాసికంలో జీడీపి వృద్ధి 5.2 శాతంగా ఉండవచ్చని అంచనా.

గత పదేళ్ళల్లో జీడీపి వృద్ధిరేటు 8.4గా ఉండగా, ప్రస్తుతం 6.6శాతంగా ఉంది. గత 33 ఏళ్ళలో వార్షిక వృద్ధిరేటు సగటున 6.2శాతమే కాగా ఇది చాలా మెరగవ్వడం విశేషం.

పత్రికా సమాచార కార్యాలయం
భారత ప్రభుత్వం, హైదరాబాద్

2014-15 మధ్యంతర బడ్జెట్‌లో ప్రణాళిక వ్యయం కింద రూ. 5,55,322 కోట్లు కేటాయించారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఇది దాదాపు సమనామే. ప్రణాళికేతర వ్యయాన్ని రూ. 12,07,892 కోట్లుగా కేటాయించారు. 2013-14 సంవత్సరానికి ద్రవ్యలోటు 4.6శాతం, 2014-15 సం.రానికి 4.1శాతంగా ఉండోచ్చని అంచనా.

**10 ఏళ్లలో పనితీరు...**

గత పదేళ్లలో వివిధ రంగాల్లో వేగంగా నమోదైన వృద్ధి ఉదాహరణతో భారత్ 263 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయగా పదేళ్ళక్రితం ఇది 213మిలియన్ టన్నులుగా ఉంది. విద్యపై ప్రభుత్వ వ్యయం ప్రస్తుతం రూ. 79,451 కోట్లుగా ఉండగా, పదేళ్లక్రితం ఇది రూ. 10,145 కోట్లు మాత్రమే ఉంది. ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం రూ. 79,451కోట్లు ఉండగా దశాబ్దం క్రితం ఇది రూ. 7,248కోట్లు.

2013-14 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 263మిలియన్ టన్నులకు చేరుకుంది. వ్యవసాయ ఎగుమతులు 45 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ క్రెడిట్ రూ. 7,35,000 కోట్లకు చేరుకుంది. లక్ష్యం కన్నా 35వేల కోట్లు అధికమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ జీడీపీ వృద్ధి 4.6శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు. సరకుల ఎగుమతుల్లో 6.3శాతం వృద్ధి నమోదవగా 2013-14 లో 326 బిలియన్ డాలర్లు ఉంది. ఎనిమిది జాతీయ పెట్టుబడి, తయారీ జోన్లను (ఎన్ఐఎంజడ్) ప్రకటించగా మరో ఐదింటికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.

**కీలక ప్రతిపాదనలు**

- కేంద్ర ప్రభుత్వం రక్షణ శాఖలో ఉన్నవారికోసం ఒక ర్యాంకు, ఒక పింఛన్ విధానానికి ఆమోదం తెలిపింది. దీనికోసం రూ. 500కోట్లు కేటాయించింది.

- వ్యవసాయ క్రెడిట్ లక్ష్యాన్ని రూ. 8లక్షల కోట్లకు పెంచారు. వ్యవసాయ రుణాలపై వడ్డీరేట్లను యథాతథంగా ఉంచారు.
- రక్షణ రంగానికి కేటాయింపులను 10శాతం పెంచారు. ప్రస్తుతం రూ. 2,24,000కోట్లు కేటాయించారు. 2009 మార్చి 31 వరకు తీసుకున్న విద్యారుణాలపై మారటోరియం విధించడాన్ని ప్రతిపాదించారు. ఇది దాదాపు తొమ్మిది లక్ష లమంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చుతుంది. ఇందుకోసం రూ. 2600కోట్లు కేటాయించారు.
- నిర్భయ నిధికోసం రూ. వెయ్యికోట్లు కేటాయించారు.
- ఈశాన్య భారత రాష్ట్రాలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌కు అదనపు కేంద్రం సాయం కింద రూ. 1200కోట్లు కేటాయించారు.
- దళితుల కోసం వెంచర్ మూల నిధిని కేటాయించారు. తొలి మొత్తంగా రూ. 200కోట్లు కేటాయించారు.
- దేశంలో సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని పునర్వ్యవస్థీకరించి అన్ని జిల్లాల్లోనూ అమలు చేయనున్నారు.

జాతీయ నైపుణ్య అభివృద్ధి సహకార మండలికి రూ. వెయ్యికోట్లు కేటాయించేందుకు ప్రతిపాదించారు.

**భవిష్యత్ ప్రతిపాదనలు...**

భవిష్యత్‌లోనూ ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉండేందుకు ద్రవ్యలోటును జీడీపీలో మూడుశాతంగా ఉంచాలని, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించాలని, ద్రవ్యోల్బణాన్ని సాధారణ స్థాయిలో ఉంచాలని, నిర్ణీత కాల వ్యవధిలో ఆర్థిక రంగంలో సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన పథకాల ఖర్చును రాష్ట్రాలు భరించాలని, తద్వారా రక్షణ, రైల్వే తదితర విభాగాలకు మరిన్ని వనరులు సమకూర్చేందుకు వీలు కలుగుతుందని భావిస్తున్నారు.

**ఆర్థిక ప్రతిపాదనలు**

నష్టాల్లో కూరుకుపోతున్న ఆటోమొబైల్ రంగానికి ఊరటనిచ్చేలా చిన్న కార్లు, మోటార్ సైకిళ్లు, స్కూటర్లు, వాణిజ్య వాహనాలపైఎక్సైజ్ రుసుమును నాలుగు శాతం తగ్గించాలని ప్రతిపాదించారు.

స్పోర్ట్స్ యుటిలిటి వాహనాలు (ఎస్‌యూవీ)లపై ఎక్సైజ్ రుసుమును ఆరు శాతం తగ్గించారు. పెద్ద, మధ్యతరహా కార్ల విషయంలో ఎ క్సైజ్ రుసుమును మూడుశాతం తగ్గించారు. ఈ తగ్గింపు ధరలు వచ్చే జూన్ 30 నుంచి అమలులోకి వస్తాయి.

దేశీయంగా మొబైల్ హ్యాండ్ సెట్ల తయారీని ప్రోత్సహించే ఉద్దేశంతో ఎక్సైజ్ రుసుమును పునర్ వ్యవస్థీకరించే ప్రతిపాదన చేశారు. దేశీయంగా సబ్బుల ఉత్పత్తిని పెంచేందుకు వీలుగా కస్టమ్ సుంకాన్ని సవరించేలా ప్రతిపాదన చేశారు.

రహదారుల నిర్మాణ యంత్రాల తయారీని దేశీయంగా చేపట్టేందుకు వీలుగా సీవీడీ సుంకం నుంచి మినహాయింపును ఇవ్వనున్నట్లు ప్రతిపాదించారు. పరిశోధన ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా పరిశోధన ఫండింగ్ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ సంస్థకు ఆర్థిక సహకారం ఇచ్చే వారికి పన్ను రాయితీ కల్పిస్తున్నారు.

**రుణాల లక్ష్యం రూ. 8లక్షల కోట్లు**

2014-15 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రుణాల లక్ష్యం రూ. 8లక్షల కోట్లుగా నిర్ణయించారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన రూ. 7లక్షల కోట్ల వ్యవసాయ రుణాల లక్ష్యాన్ని బ్యాంకులు అధిగమించనున్నాయి. రైతులకు ప్రస్తుతం లభిస్తున్న వడ్డీ ఆర్థిక సహాయాన్ని కొనసాగించడానికి రూ. 23,924 కోట్లను కేటాయించారు.

**ఎల్‌పిజి వినియోగదారులకి రూ. 3,370 కోట్ల పంపిణీ**

ఇప్పటివరకూ ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా 2.1కోట్ల మంది ఎల్పీజీ వినియోగదారులకి రూ. 3,370 కోట్ల పంపిణీ చేశారు. దీంతో పాటుగా దేశ వ్యాప్తంగా ఇప్పటివరకూ 57 కోట్ల మంది పౌరులకు ఆధార్ నమోదు పూర్తయింది.

ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న 27 పథకాలకు సంబంధించిన మొత్తాల్ని ఆయా లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తోంది. దీనిలో జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఎపి) సైతం ఉంది. జనవరి 31, 2014 నాటికి 54,20,114 లావాదేవీలకు గాను రూ. 628కోట్ల మొత్తాన్ని పంపిణీ చేశారు.

**2013-14లో ఎగుమతుల్లో 6.3శాతం పెరుగుదల**

దేశ వ్యాపార ఎగుమతుల్లో 2013-14 సంవత్సరానికి సంబంధించి 6.3శాతం పెరుగుదల నమోదైనట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పి. చిదంబరం లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ సందర్భంగా తెలిపారు. సుమారు 326 మిలియన్ డాలర్ల ఎగుమతులను ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి సాధించారు.

ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతుల్లో స్తబ్ధత నెలకొన్నప్పటికీ భారతదేశం ఎగుమతుల్లో వృద్ధిని సాధించింది.

**296 ప్రాజెక్టులకు అనుమతి మంజూరు**

దేశంలో ప్రాజెక్టుల అనుమతి, అమలును వేగవంతం చేయడానికి ప్రభుత్వం నెలకొల్పిన క్యాబినెట్ కమిటీవల్ల 2014 జనవరి చివరి నాటికి సుమారు 6.6 లక్షల కోట్ల విలువైన 296 ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఉత్పత్తిలో 29వేల మెగావాట్ల పెరుగుదల నమోదవ్వగా 39వేల కిమీ జాతీయ రహదారుల నిర్మాణం, మూడువేల కిమీ నూతన రైలు మార్గ నిర్మాణమైనది. ■

మార్చి 23 ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా ...

# ఋతుపవనాలు

ఋతుపవనాలు భానుని తీవ్ర ప్రతాపానికి వచ్చే మండుటెండల నుండి ప్రతి వారికీ ఉపశమనాన్ని కల్పిస్తాయి. రోహిణి కార్తెలో రోళ్లు సైతం పగిలే ఎండలు మృగశిర కార్తెలో కురిసే వానలకు గాని చల్లారవు. ప్రతి ప్రాణి ఋతుపవనాల రాకకోసం ఎదురు చూస్తుంటుంది. ఋతుపవనాల రాక ఆలస్యమైన కొలది ఎండ తీవ్రతను మరి కొంత కాలం భరించాల్సి వుంటుంది. భారతావనికి ఋతుపవనాలు అతి కీలకమైనవి. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం ఈ ఋతుపవనాల పైనే ఆధారపడి ఉన్నాయి. వ్యవసాయదారులు చేలనుదున్ని విత్తనాలు నాటడానికి, ఋతుపవన ఆగమనం అవసరం. మన రాష్ట్రంలోనే కాక దేశంలోని ఖరీఫ్ పంటలు నైరుతి ఋతుపవనాధారితం. దేశ జలవనరులన్నింటికి క్రమం తప్పకుండ వచ్చే ఋతుపవనాలే మూలం. కాబట్టి ఋతుపవనాలను గూర్చిన సరైన అవగాహన మనకెంతో ఆవశ్యకం.

ఋతుపవనాలను ఆంగ్లభాషలో 'మాన్సూన్' అని వ్యవహరిస్తుంటారు. ఈ మాన్సూన్ అనే పదం అరబిక్ భాషలోని 'మౌసం' అనే పదం నుండి ఉద్భవించింది. మౌసం అనే పదానికి 'ఋతువు' అని అర్థం. భారతదేశానికి రెండు రకాలైన ఋతుపవనాలు వస్తుంటాయి. మొదటిది నైరుతి ఋతుపవనాలు రెండవది ఈశాన్య రుతుపవనాలు. నైరుతి ఋతుపవనాలు నాలుగు నెలలపాటు అంటే జూన్ మాసం నుండి సెప్టెంబర్ మాసం వరకు, ఈశాన్య ఋతుపవనాలు మూడు నెలలపాటు అనగా అక్టోబరు నుండి డిసెంబరు వరకు వుంటాయి. నైరుతి ఋతుపవనాల వల్ల దేశమంతా వర్షాలు పడుతుంటాయి. కాని ఈశాన్య ఋతుపవనాల వల్లమాత్రం దక్షిణకోస్తా ఆంధ్ర, రాయలసీమ, తమిళనాడు మరియు కేరళ ప్రాంతాలలో మాత్రమే వర్షాలు పడతాయి. నైరుతి ఋతుపవనాలు దేశవ్యాప్తంగా వుండడంతో వాటికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుంది. ఈశాన్య ఋతుపవనాల గూర్చి ఎక్కువ అధ్యయనం జరుగకపోవడంతో ఈ ఋతుపవనాల ప్రవర్తన ఎలా వుంటుందో పెద్దగా తెలియదు. అందుకే ఋతుపవనాలంటే నైరుతి ఋతుపవనాలే అనుకోవడం సర్వసాధారణం. నైరుతి ఋతుపవనాలవల్ల 75% వార్షిక వర్షపాతము లభిస్తుంది.

**కె. సీతారాం,** డైరెక్టర్
వాతావరణ కేంద్రం

ఋతుపవన కాలంలో జోరును బట్టి, ఈ దశలో ఏర్పడే అల్ప పీడనాల వల్ల, వాయుగుండాల వల్ల వర్షాలు పడుతుంటాయి. ఈ వర్షాలు తేలికపాటి నుండి భారీగా ఋతుపవనాల ప్రవర్తన మీద ఆధారపడి వుంటాయి. ఒక్కోసారి ఋతుపవనాల రాక చాలా హఠాత్తుగా జరుగవచ్చు. సుదీర్ఘముగా నాలుగు నెలల పాటు భరత ఖండంలో కురిసే అవపాతనమునకు ఋతుపవనములే కారణం.

భారత ద్వీపకల్పానికి ఋతుపవనాల ఆగమనము సాధారణంగా జూన్ ఒకటవ తేదీ నుండి మొదలవుతుంది. దాని తర్వాత ఋతుపవనాలు పురోగమిస్తూ జూలై పదిహేనవ తేదికి పూర్తిగా భారతదేశాన్ని ఆవరిస్తాయి. ఈ ఋతుపవన ప్రవాహం కొనసాగి చివరగా సెప్టెంబరు ఒకటవ తేది నుండి తమ తిరోగమనాన్ని భారతదేశ ఆగ్నేయ ప్రాంతాల నుండి ప్రారంభించి అక్టోబరు మూడవ వారానికల్ల దక్షిణ భారత ప్రాంతాన్ని చేరతాయి. అక్కడి నుండి ఈశాన్య ఋతుపవనములుగా మార్పు చెందుతాయి.

మొట్టమొదటగా నైరుతి రుతుపవనాలు కేరళ తీర ప్రాంతాన్ని తాకి ఆ తర్వాత రెండు శాఖలుగా విడివడి ఒక శాఖ బంగాళాఖాతం మీదుగా ఈశాన్య రాష్ట్రాలకు చేరుతుంది. అక్కడవున్న పూర్వాచల పర్వత శ్రేణులను తాకి ఆ ప్రాంతాలకు భారీ వర్షాలనిస్తుంది. ప్రపంచంలో అత్యధిక వార్షిక వర్షపాతం నమోదయ్యే చిరపుంజి మరియు మౌశీన్రము ఇక్కడనే వున్నాయి. ఆ తర్వాత ఋతుపవనాలు తమ దిశ మార్చుకొని పశ్చిమదిశగా పయనం సాగించి బెంగాల్, బీహారు రాష్ట్రాల మీదుగా సాగి ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని చేరి క్రమంగా హిమాలయ పర్వత పాదాలకు చేరతాయి. రెండవ శాఖ అరేబియా సముద్రము మీదుగా తన పురోగమనాన్ని కొనసాగించి బంగాళాఖాత శాఖను హిమాలయ పర్వత పాదాల వద్ద కలుస్తుంది. ఈ రెండు శాఖలు తిరగి కలవడానికి సుమారుగా నలభై రోజుల వ్యవధి పడుతుంది. భారతదేశానికి గొప్ప వరమేమిటంటే ఈ నైరుతి ఋతుపవనాల మధ్య ఆసియా ప్రాంతాలకు తరలి వెళ్ళకుండా మన దేశానికి ఉత్తరాన దుర్భేధ్యముగా నిలిచియున్న హిమాలయ పర్వత శ్రేణులు ఆపుతున్నాయి. ఈ రకంగా హిమాలయాలు మన నుండి ఋతుపవనాలు తరలి వెళ్లిపోకుండా ఆపి ఈ దేశానికి అపారమైన మేలు నొనరిస్తున్నాయి.

ఋతుపవనాల గురించి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పరిశోధన జరిగింది. ఫలితంగా ఋతుపవనాల తీరుతెన్నులపై విజ్ఞానశాస్త్ర

పరంగా అవగాహన కలిగింది. ఋతుపవనాల రాకకు ముఖ్యకారణం ఏప్రిల్ మరియు మేమాసాలలో భారత పీఠభూమి, చైనా మరియు టిబెట్టు పీఠభూమి ఉష్ణం అల్పపీడన ప్రాంతాలుగా ఏర్పడటమే. ఇంత విశాలమైన ప్రాంతం అల్పపడీన క్షేత్రంగా మారడంతో సముద్రపు గాలులు భారత ద్వీపకల్పంలోనికి చొచ్చుకొని వస్తాయి. ఈగాలులు అధిక తేమ కలిగియుండటం మరియు మన దేశానికి పశ్చిమాన పడమటి కనుమలు తూర్పు దిశలో తూర్పు కనుమలు వుండటంచేత ఆ పవనాలు ఈపర్వత పంక్తుల్ని తాకి పైకి లేపడం, ఆ గాలిలోని తేమ ఘనీభవించడం మూలంగా వర్షపాతం జరుగుతుంటుంది. పశ్చిమ తీరప్రాంతాలలో వర్షపాతం, తూర్పు ప్రాంతాలకంటే అధికం.

ఋతుపవనాలు మన దేశంలోనేకాక ఉత్తర చైనా, ఉత్తర ఆస్ట్రేలియా, మెక్సికో మధ్య అమెరికా, తూర్పు ఆఫ్రికా, అరేబియా మరియు దక్షిణ ఆసియా ప్రాంతాలకు కూడా విస్తరించి వుంటాయి. ఒక విధంగా చూసినట్లయితే ఋతుపవనాలు క్రమం తప్పకుండా రావడానికి కారణం భూగోళాన్ని ఆవరించి ఉన్న వాయు గోళంలో వ్యాపకమై వున్న విస్తృత ఆవర్తనములో కాలానుగుణంగా జరిగే మార్పులే అని చెప్పవచ్చు. పరంపరాగతంగా బ్రహ్మాండమైన భు -సముద్ర సమీరాలే ఋతుపవనాలు అనే భావన ఉంది. అయితే శాస్త్ర పరిశోధనలు మనకు అందించిన ప్రస్తుత విజ్ఞానమును బట్టి ఋతుపవనాలు ఉష్ణమండల అభిసరణ యొక్క ఆయనం వల్ల జరిగే గాలి మార్పిడి వలన సంభవించడం జరుగుతుందని భావిస్తున్నారు. ప్రప్రథమంగా సముద్ర భూ ఉపరితల గాలులు తీర ప్రాంత వాసులకు అనుభవమే. సముద్రాలు వాటి తాప సామర్థ్యం వల్ల వేడిని ఆలస్యంగా పొదటం మరియు వేడిని ఆలస్యంగా కోల్పోవడం జరుగుతుంది. కాని భూభాగం సముద్ర భాగంతో పోల్చినట్లయితే వేడిని త్వరగా పొందడం మరియు వేడిని త్వరితంగా కోల్పోవడం చేస్తుంది. కారణం సముద్ర తాప సామర్థ్యం భూ తాప సామర్థ్యం కంటే ఐదు రెట్లు ఎక్కువ. భూభాగం వేడిని త్వరితంగా పొందుటవలన భూభాగంపై వున్న గాలి వ్యాకోచించి, తేలికపడి, పైకి లేవడం వల్ల కొంత శూన్యము ఏర్పడి సముద్రపు గాలి భూభాగంలోనికి చొచ్చుకొని వస్తుంది. దీనినే మనము సముద్ర సమీరము అంటాము. భూ సమీరాలు ఏర్పడటానికి ఇంకొక కారణంకూడా మనము చెప్పుకోవచ్చు. అదియేమంటే భూ పరిభ్రమణం మరియు భూ ఇరుసు 23.5 డిగ్రీలు వంగి వుంటం. ఈ కారణం చేతనే భూమి పై ఋతువులు వస్తున్నాయి. ఒక్కొక్క ఋతువులో ఒక్కొక్క రకమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

భూ ఇరుసు వంగి వుండడంతో భూగోళంలోని అన్ని ప్రాంతాలు సమానమైన సూర్యరశ్మిని పొందుటలేదు. దీనికి కారణం ఉష్ణ ప్రాంతాలు మరియు శీతల ప్రాంతాలు ఏర్పడి, ఆ తర్వాత అల్పపీడన మండలాలుగా, అధిక పీడన మండలాలుగా మారుతున్నాయి. ఈ అధికపీడన మండలాల నుండి గాలులు అల్పపీడన మండలాల వైపు పయనిస్తూ భూభ్రమణ మూలకంగా ఉద్భవించిన కొరియాలిస్ బలము వల్ల తమ దిశ మార్చుకొని ఉత్తరార్థ గోళంలో కుడివైపునకు దక్షిణార్థగోళంలో ఎడమవైపునకు మరలుతాయి.

భూగోళంలో భూమధ్యరేఖ ప్రాంతంలో అల్పపీడన కర్కాటక మరియు మకర రేఖ ప్రాంతాలలో అధికపీడనం వంటి కారణాన ఈశాన్య వర్తన పవనములు, వాయువ్య వర్తన పవనములు, భూమధ్య రేఖ దగ్గర కలవడం జరుగుతుంది. ఈ రెండు వర్తన పవనములు కలిసి ప్రాంతాన్ని ఉష్ణమండల అభిసరణ క్షేత్రంగా కూడా వ్యవహరిస్తుంటారు. ఈ ఉష్ణమండల అభిసరణ క్షేత్రం సూర్యగతిని అనుసరించుతూ కదులుతుంటుంది. ఈ క్షేత్రం జనవరి మాసంలో దక్షినార్థగోళంలోను, జూలై మాసంలో ఉత్తరార్థగోళంలోను కనిపించడం కద్దు.

నైరుతి ఋతుపవనాల ప్రవాహం నాలుగు నెలలపాటు వున్న ఎడతెరపి లేకుండా వర్షపాతం వుండదు. ఋతుపవనాలలో తెంపు వస్తుంటుంది. అలాంటి తెంపు వచ్చినపుడు వర్షపాతం తగ్గి ఉష్ణోగ్రతలు కొద్దిగా పెరిగే అవకాశం వుంది. ఈ ఋతుపవనాలలో తెంపు కారణంగా హిమాలయ పర్వత ప్రాంతాలలో తప్ప మరెక్కడ వర్షపాతం విస్తృతంగా అధికంగా వుండదు. ఇదేగాక ఋతుపవనాల జోరు కూడా ఋతుపవన కాలంలో స్థిరంగా వుండదు. ఋతుపవనాల జోరులో మార్పు సంభవిస్తుంటుంది. కొన్ని రోజులు ఋతుపవనాలు తీవ్రంగా, మరికొన్ని రోజులు ఋతుపవనాలు బలహీనంగా వుండటం సర్వసాధారణం. బలహీనంగా ఉన్నపుడు వర్షపాతం అంతగా వుండదు. ఋతుపవన జోరునుబట్టి వర్షపాత వితరణము వుంటుంది. ఋతుపవన కాల సమయంలో అప్పుడప్పుడు వాయు స్థితికూడా వుండవచ్చు.

ఇక మన ఆంధ్ర రాష్ట్రానికి వచ్చినట్లయితే నైరుతి ఋతుపవనాలు కేరళ తీరాన్ని తాకిన తర్వాత ముందుకు సాగుతు ఆంధ్రరాష్ట్రంలోనికి ప్రవేశిస్తాయి. మన రాష్ట్రంలోనికి సాధారణంగా ఋతుపవన ఆగమనం జూన్ ఐదవ తేదీగా భారత వాతావరణ విభాగం వారు పరిగణించడం జరుగుతుంది. ఈ ఋతుపవనాలు జూన్ పదవ తేదీకి రాష్ట్రమంతటిని ఆవరించడం పూర్తవుతుంది. ఋతుపవన గమన వేగాన్ని ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులే చాలా మటుకు నిర్ధారిస్తాయి. కాబట్టి మన రాష్ట్రానికి ఋతుపవన ఆగమనం జూన్ మొదటి వారం అని ఋతుపవనాలు రాష్ట్రమంతటిని ఆవరించడానికి జూన్ రెండవ వారం అని అనుకోవచ్చు.

సాధారణంగా ఋతుపవనాల ఆగమనం గూర్చి సూచనలు ఇవ్వడానికి ఈ క్రింద ఇవ్వబడ్డ నిర్దేశక సూత్రాలను ఉపయోగించడం జరుగుతుంది.

అ) మే పదవ తారీఖు తరువాత మినికాయ్, అమిని, తిరువనంతపురం, పున్నలూరు, కోల్లం, అలపూజరకోట్టాయం, కొచ్చి, త్రిశ్శూరూ, కొజికోడు, తలస్సెరి, కానూరూ, కొడులుమరియు మంగళూరు అనబడే పదహారు స్థానాలలో అరువది స్థానాలలో కనీసం 2.5 మిమి వర్షపాతం వరుసగా రెండు రోజులు నమోదు చేయాలి.

ఆ) ఉత్తర అక్షాంశము 10 డిగ్రీలు తూర్పు రేఖాంశము 55 డిగ్రీల నుండి 85 డిగ్రీల వరకు వ్యాపించి యున్న క్షేత్రంలో దక్షిణ గాలులు 600 హెక్ట పాస్కల్ పీడన స్థాయి వరకు వుండాలి. అలాగే ఉత్తర అక్షాంశము 5 నుండి 10 డిగ్రీలు మరియు తూర్పు రేఖాంశము 70 నుండి 80 డిగ్రీల క్షేత్రంలో గాలి తీవ్రత 15 నుండి 20 నాట్స్ 925 హెక్టా పాస్కల్ పీడన స్థాయి వరకు వుండాలి.

ఇ) ఉత్తర అక్షాంశము 5 నుండి 10 డిగ్రీలు మరియు తూర్పు రేఖాంశము 70 నుండి 75 డిగ్రీల క్షేత్రంలో బయల్పడు దీర్ఘతరంగ వికిరణము యొక్క శక్తి 200 వాట్స్ పర్ మీటరు స్కేరు వుండాలి.

నైరుతి ఋతుపవనాలకు గల ప్రాముఖ్యత మూలంగా భారత వాతావరణ విభాగం వారు ప్రత్యావర్తన విశ్లేషణ ద్వారా ఋతుపవనాల రాకను, ఋతుపవనాల వల్ల సంభవించే మాసిక వర్షపాతాన్ని నెలల వారిగా మరియు ఋతుపవన కాలంలో కలిగే మొత్తం వర్షపాతాన్ని అంచనా వేసే ముందస్తు సూచనలు ఇస్తూ వుంటారు. ఈ సూచనలు అధికారులకు, కర్షకులకు, సామాన్య ప్రజానీకానికి ఎంతో ఉపయోగకరం. ఈ ముందస్తు సూచనలను పరిగణనలోకి తీసుకొని అనేక ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుంటుంది. ఈ ప్రణాళికలు కరవు ప్రణాళికలు కావచ్చు. వరద ప్రణాళికలు కావచ్చు. జల వనరులకు సంబంధించిన ప్రణాళికలు కావచ్చు, లేక వ్యవసాయరంగ ప్రణాళికలు కావచ్చు. ప్రతి సవత్సరం ఏప్రిల్ మాస చివరి వారంలో ఈ ముందస్తు సూచనలు విడుదల చేస్తారు. ప్రస్తుతం ఈ ముందస్తు సూచనలుభారత దేశం మొత్తానికి మరియు నాలుగు విశాలమైన భౌగోళిక ప్రాంతాలకు మాత్రమే ఇస్తున్నారు.

ఈ ఋతుపవనాల వల్ల కలిగే మొత్తం వర్షపాతాన్ని భారత వాతావరణ విభాగం వారే కాక మరికొన్ని జాతీయ అంతర్జాతీయ సంస్థలు కూడా ప్రయోగాత్మకంగా విడుదల చేస్తున్నాయి. అవి స్పేస్ అప్లికేషన్ సెంటర్, అహ్మదాబాదు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ పుణే, మరియు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్సుడ్ కంప్యూటింగ్ పునే, నేషనల్ సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రిడిక్షన్, యుఎస్ఎ ఇంటర్నేషనల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ క్లైమేట్ & డెవలప్మెంట్ సొసైటీ, యుఎస్ఎ మెటీరియోలాజికల్ ఆఫీస్ యుకె, జపాన్ ఏజన్సీ, జపాన్ మొదలగునవి.

ఋతుపవన ఆగమనం తర్వాత వాటి పురోగతిని సూచిస్తుంటారు. భారత వాతావరణ విభాగం వారు అలాగే వారు దాదాపుగా పదహారు వందల స్థానాల నుండి వర్షపాత వివరాలను సేకరించి వాటి ద్వారా మన దేశంలో ఋతుపవనాల వితరణను మరియు జోరును తెలియచేస్తారు. ఈ వర్షపాత గణాంకాలను విడుదల చేసిన ముందస్తు సూచనల నిరూపణకు కూడా వినియోగిస్తారు.

మరో విషయమేమింటే నైరుతి ఋతుపవనాలను ప్రాదేశిక దృగ్విషయంగా మును పు భావించేవారు. కానీ, నేడు మనకు కలిగిన విజ్ఞాన వికాసం వల్ల ఈ ఋతుపవనాల గురించి కులంకషంగా పరిశీలించడానికి అనేక అవకాశాలు కలిగినవి. నైరుతి ఋతుపవనాలు క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం వచ్చినా వాటి ఆగమనంలో తేడాలు, వాటి ప్రవర్తనలో తేడాలు ఋతుపవనాల వలన కలిగే వర్షపాతంలో తేడాలు, వర్షపాత వితరణలో తేడాలు, ఋతుపవనాల నిష్పాదనలో తేడాలు వుంటున్నాయి. ఈ తేడాలు కలగటానికి కారణాల కొరకు ప్రపంచవ్యాప్తంగా చేసిన అధ్యయనాల మూలంగా తెలుసుకున్నదేమిటంటే అనేక అంశాలు ఋతుపవనాలను ప్రభావితం చేస్తున్నాయని ఉదాహరణకు ఋతుపవనకాలంలో కురిసి వర్షపాతం కొంత మేరకు ఎల్నినో అనే దృగ్విషయంపై ఆధారపడి వుంటుంది. అలాగే మరికొన్ని అంశాలను ప్రత్యావర్తన విశ్లేషణ నమూనాలో ఉపయోగిస్తారు. భారత వాతావరణ విభాగం ప్రత్యావర్తన విశ్లేషణ కొరకు ఉత్తర అట్లాంటిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రత, తూర్పు ఆసియా ఖండ సముద్ర మట్ట పీడనము, ఆగ్నేయ ఐరోపా ఖండ వాయు ఉష్ణోగ్రత మరియు భూమధ్య రేఖ ప్రాంత దక్షిణ హిందూ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రత మొదలగు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

# భారత్‌లో 'మత్స్యరంగం' అభివృద్ధి తీరుతెన్నులు



భారతదేశం ప్రధానంగా వ్యవసాయిక దేశం. ఆహారోత్పత్తిలో పోషకాహార భద్రతలో మత్స్య రంగం కూడా ప్రముఖపాత్ర వహిస్తోంది. మత్స్యరంగం ఎక్కువ వృద్ధిరేటుతో సముద్రపు చేపలు, తీర ప్రాంత పెంచిన చేపలు, రొయ్యలు, అంతర్దేశీయ చేపలు, మంచినీటి చేపలు, చన్నీటి చేపలు మన ఆహారానికి కాకుండా ఆర్థిక వ్యవస్థకు, ఉపాధికి, పర్యాటకానికి సహకారం అందిస్తోంది. మత్స్య రంగానికి చెందిన గణాంకాలను పట్టిక -1 లో గమనించవచ్చు.

**పట్టిక -1**

**భారత్‌లో మత్స్యఉత్పత్తి వివరాలు (2010-11)**

| | అంశం | విలువ |
|---|---|---|
| 1. | చేపల ఉత్పత్తి | 8.23 మిలియన్ టన్నులు |
| 2. | దేశ స్థూలాదాయంలో మత్స్యరంగం వాటా | 0.79శాతం |
| 3. | వ్యవసాయ స్థూల ఆదాయంలో | 4.39శాతం |
| 4. | సంవత్సర తలసరి లభ్యత | 9కిలోలు |
| 5. | తీసుకోవాల్సిన తలసరి చేపలు | 13కిలోలు |
| 6. | ప్రపంచంలో భారత్ స్థానం | 2వ స్థానం |
| 7. | ప్రపంచంలో భారత్ ఉత్పత్తి | 5.4శాతం |
| 8. | భారత్ మత్స్య ఎగుమతులు | 8.13లక్షల టన్నులు |
| 9. | ఎగుమతుల విలువ | 12901.46కోట్లు |
| 10. | ప్రపంచ దేశాలు ఎగుమతుల్లో భారత్ ఎగుమతులు | 2శాతం |

**నీటి వనరులు :**

భారతదేశంలో అపారమైన నీటి వనరులు కలవు. ఇందులో సముద్రాలు, నదులు, రిజర్వాయర్లు, సరస్సులు, కాలువలు, చెరువులు, కుంటలు అతి ముఖ్యమైనవి. ఇవన్నియు కూడా మత్స్యసంపద అభివృద్ధికి ఎంతో అనుకూలమైనవి. భారత్‌లోగల నీటి వనరుల వివరాలను పట్టిక -2లో చూడవచ్చు.

డా. బి. లక్ష్మప్ప,
మత్స్య అభివృద్ధి అధికారి, మహబూబ్‌నగర్ జిల్లా

**పట్టిక -2 భారత్‌లో నీటి వనరులు వివరాలు**

| రకం | విస్తీర్ణం |
|---|---|
| 1. సముద్రతీర ప్రాంతం | 8129 కిలోమీటర్లు |
| 2. మంచినీటి వనరులు | |
| ఎ. నదులు | 29000 కిలోమీటర్లు |
| బి. కాలువలు | 1,66,210 కి.మీ |
| సి. రిజర్వాయర్లు | 29.07 లక్షల హెక్టార్లు |
| డి. చెరువులు, కుంటలు | 24.14 లక్షల హెక్టార్లు |
| ఇ. వరద ప్రాంత నీటి నిల్వలు | 7.98 లక్షల హెక్టార్లు |
| ఎఫ్. ఉప్పునీటి నిల్వలు | 12.40 లక్షల హెక్టార్లు |

**మత్స్య సంపద అభివృద్ధి**

భారత్‌లో చేపల ఉత్పత్తి గతంతో పోల్చితే గణనీయంగా పెరిగిందని చెప్పుకోవచ్చు. అరవై సంవత్సరాల క్రితం అంటే 1950-51లో కేవలం 0.752 మిలియన్ టన్నులుగా ఉన్న చేపల ఉత్పత్తి 2010-11 నాటికి ఇది 8.23 మిలియన్ టన్నులకు చేరుకుంది. కాని ఆది నుంచి అధికంగా ఉన్న సముద్ర చేపల ఉత్పత్తి మాత్రం గత దశాబ్దకాలం నుంచి క్రమేణతగ్గుతూ పోవడం మరియు మంచినీటి చేపల ఉత్పత్తి పెరుగుతుంది. ప్రస్తుతం మంచినీటి చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. దేశంలో గత అరవై ఏళ్లలో వచ్చిన చేపల ఉత్పత్తి వివరాలను పట్టిక -2లో గమనించవచ్చు.

**పట్టిక -3 : భారత్‌లో 60 సం.రాల చేపల ఉత్పత్తి (మిలియన్‌టన్నులు)**

| | | | |
|---|---|---|---|
| 1950-51 | 0.218 | 0.534 | 0.752 |
| 1960-61 | 0.280 | 0.880 | 1.160 |
| 1970-71 | 0.670 | 1.086 | 1.756 |
| 1980-81 | 0.887 | 1.555 | 2.442 |
| 1990-91 | 1.536 | 2.300 | 3.836 |
| 2000-01 | 2.845 | 2.811 | 5.656 |
| 2010-11 | 4.980 | 3.25 | 8.230 |

సముద్రాలలో బాధ్యతారహితమైన చేపల వేట చేయడం వలన ఇక్కడ చేపల ఉత్పత్తి, పట్టుబడి తగ్గడం మరియు మంచినీరు వనరుల్లో ఆక్వాకల్చర్ అభివృద్ధి చెందటం వంటివి ఈ వ్యత్యాసాలకు కొన్ని కారణాలుగా చెప్పుకోవచ్చు. సహజ మంచినీటి వనరుల్లో ప్రస్తుత చేపల ఉత్పత్తిని ఇంకను పెంపొందించడానికి ఎన్నో అవకాశాలు కలవు. పెంపకంలో వచ్చిన నూతన పద్ధతులను మరియు పర్యావరణ స్నేహపూరిత విధానాలను అవలంభిస్తే దీనిని సాధించవచ్చు.

ప్రపంచంలో మత్స్య ఉత్పత్తిలో చైనా తర్వాత భారత్ రెండవ స్థానంలో ఉంది. మన దేశం నుంచి ప్రతి సంవత్సరం దాదాపు రూ. 7500కోట్లు విలువైన సముద్రపు చేపలు ఎగుమతి అవుతున్నాయి. గత సంవత్సరం అనగా 2012-13 లో సముద్ర ఉత్పత్తులు రూ. 18,856 కోట్ల విలువ గల 9,28,215 టన్నులు ఎగుమతి అయ్యాయి. విదేశీ మారక ద్రవ్యంలో వీటి విలువ 3.5 బిలియన్ డాలర్లు మొత్తం విలువలో రొయ్యల ఎగుమతులు 51.35 శాతం కాగా పరిమాణంలో చేపలు అత్యధికంగా 37.50 శాతం ఉన్నాయి. దేశంలో చేపలను అధికంగా ఉత్పత్తి చేస్తున్న అగ్ర రాష్ట్రాల వివరాలను పట్టిలో పరిశీలించవచ్చు.

పట్టిక -5 : భారత్‌లో అగ్రరాష్ట్రాల నీటి వనరుల విస్తీర్ణం, చేపల ఉత్పత్తి (2010-11) (లక్షల టన్నుల్లో)

| మంచినీటి చేపల ఉత్పత్తి | | | సముద్రపు చేపల ఉత్పత్తి | | |
|---|---|---|---|---|---|
| **రాష్ట్రం** | **నీటి వనరులు** | **చేపల ఉత్పత్తి** | **రాష్ట్రం** | **నీటి వనరులు** | **చేపల ఉత్పత్తి** |
| 1. పశ్చిమబెంగాల్ | 5.45 | 12.46 | గుజరాత్ | 1600 | 6.88 |
| 2. ఆంధ్రప్రదేశ్ | 8.11 | 10.79 | కేరళ | 590 | 5.60 |
| 3. ఉత్తరప్రదేశ్ | 4.32 | 4.17 | మహారాష్ట్ర | 720 | 4.46 |
| 4. బీహార్ | 1.60 | 2.99 | తమిళనాడు | 1076 | 4.04 |
| 5. ఒడిషా | 9.50 | 2.53 | కర్నాటక | 300 | 3.40 |
| 6. అస్సాం | 1.35 | 2.27 | ఆంధ్రప్రదేశ్ | 974 | 2.88 |

**ఎగుమతులపై దృష్టి**

భారతదేశం రొయ్యల ఎగుమతుల్లో ముందున్నా చేపల ఎగుమతుల్లో మాత్రం వెనకబడి ఉంది. దీనికి ముఖ్య కారణం ఎగుమతులకు అనువైన చేపలు ఉత్పత్తి చేయకపోవడమే. చైనా, తైవాన్, థాయ్‌లాండ్ లాంటి దేశాలు సముద్రంలో లభించే మత్స్య జాతుల పిల్లలను హెచరీల్లో ఉత్పత్తి చేసి, ఉప్పునీటి కయ్యల్లో పెంచి విదేశాలకు ఎగుమతి చేసి అధిక విదేశీ మారక ద్రవ్యం పొందుతున్నారు.

మన దేశం నుంచి ప్రతి సంవత్సరం సుమారు ఏడున్నర వేల కోట్ల విలువైన సముద్రపు చేపలు ఎగుమతి అవుతున్నాయి. మనకు అపారమైన సముద్రతీర ప్రాంతం ఉంది. ఇక్కడ ఉప్పునీటి కయ్యల్లో క్రీక్‌ల వెంట ఉప్పునీటి చెరువుల్లో సముద్రపు చేపలను పెంచి విదేశీలకు ఎగుమతి చేసే అవకాశాలున్నాయి. అలాగే కేజ్ లలో కూడా సముద్రపు చేపలను పెంచవచ్చు.

ఎగుమతులకు ఉపయోగకరమైన చేపలను ఆక్వాకల్చర్ ద్వారా ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో రాజీవ్‌గాంధీ సెంటర్ ఫర్ ఆక్వాకల్చర్ (ఆర్‌జిసిఎ)ను వివిధ రాష్ట్రాలల్లో స్థాపించారు. ఇందులో సీబాస్ (పండుగప్ప), గ్రూపర్ (రాతిబొంత), తిలాపియా (గొరక), కోబియా మొదలగు చేపల జాతులున్నాయి. ఆర్‌జిసిఎ వారు అభివృద్ధి చేసిన కొత్త విషయాలను ఆక్వా పరిశ్రమ వారికి, రైతులకు ఆసక్తి కలిగిన ఆక్వా పరిశోధకులకు తెలియచేస్తారు. వీటిపై పశువైద్య విశ్వ విద్యాలయంలోని మత్స్య విభాగం, ప్రభుత్వంలోని మత్స్యశాఖ, ప్రైవేట్ రంగం కూడా దృష్టి సారించాల్సిన ఆవశక్యకత ఎంతైనా ఉంది.

**ప్రభుత్వ సంస్థల చేయూత**

**ఎంపెడా :** కేంద్ర ప్రభుత్వం మొదట 1972లో సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి అథారిటి (ఎంపెడా) చట్టం అమలులోకి తెచ్చి ఎంపెడా అనే చట్టబద్ధమైన సంస్థను ఏర్పాటు చేసింది. దీని ప్రధాన కార్యాలయం కేరళలోని కోచి (కొచ్చిన్)లో ఉంది. ఈ సంస్థ మత్స్య పరిశ్రమకు సంబంధించిన ఎగుమతులు, ప్రత్యేక నాణ్యతా ప్రమాణాలు, శుద్ధి, అమ్మకం, విస్తరణ, శిక్షణ మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఈ సంస్థ ప్రధానంగా సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్ని ప్రోత్సహిస్తుంది. అలాగే పరిశోధన అభివృద్ధికి తోడ్పడుతుంది. మత్స్యకారులకు సాంకేతిక శిక్షణ, ఆర్థిక సహాయం కూడా అందిస్తుంది. ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వం వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

**ఎన్‌ఎఫ్‌డిబి :** దేశంలో మత్స్యరంగ పురోగతికి గాను కేంద్ర ప్రభుత్వం 2006 లో హైదరాబాదు నగరంలో జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును స్థాపించింది. ఇది కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తుంది. మత్స్యరంగానికి సంబంధించిన కార్యక్రమాల్ని వృత్తి నైపుణ్యతతో యాజమాన్యం చేయడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ మంత్రిత్వ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలు అనుసంధానం చేయడం, పట్టుబడి పెంపక చేపలు ఉత్పత్తి, శుద్ధి, నిలువ, రవాణా అమ్మకాలను అభివృద్ధి పరచడం అలాగే సహజసిద్ధమైన వనరుల్ని సుస్థిర యాజమాన్య పరచడం, మత్స్య ఉత్పత్తిని ఉత్పాదకతను పెంపొందించడానికి జీవసాంకేతికతలు, ఇతర ఆధునిక సాంకేతికతల్ని వినియోగించడం, మత్స్య రంగంలో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి కల్పన ఆహార, పోషక భద్రతను కల్పించడం వంటివి ఎన్‌ఎఫ్‌డిబి యొక్క ముఖ్య కలాపాలు ■

# భారత్‌లో ఎన్నికల చట్టాలు

భారతదేశం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశం. భారత రాజ్యాంగంలో విడదీయరాని మౌలిక అంశం ప్రజాస్వామ్యం. భారత రాజ్యాంగ నిర్మాణంలో అతి ముఖ్యమైన అంశాల్లో ప్రజాస్వామ్యం ఒకటి (కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్ర ప్రభుత్వం, ఇతరులు ఏఐఆర్ 1973 సుప్రీంకోర్టు 1461)

రాజ్యాంగం దృష్టిలో ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజల తరపున ప్రతినిధులు పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహించడమే. (ఎన్‌పి పున్నుస్వామి వర్సెస్ రిటర్నింగ్ అధికారి నమక్కల్ ఏఐఆర్ 1952 సుప్రీంకోర్టు 64). ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే చట్టాల అమలు సక్రమంగా జరగాలి. దేశాన్ని మెరుగ్గా పాలించేందుకు అందుబాటులో ఉన్న వారిలో ఉత్తములను ప్రజాప్రతినిధులుగా ఎంపిక చేసుకోవాలి (గడఖ్ యశ్వంతరావ్ కంకారావ్ వర్సెస్ బాలాసాహెబ్ విఖేపాటిల్ ఏఐఆర్ 1994 సుప్రీంకోర్టు 678) అందుబాటులో ఉన్న ఉత్తమ వ్యక్తులను ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవడానికి ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా జరగాలి. స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం.

బ్రిటన్ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ (వెస్ట్ మినిస్టర్ సిస్టమ్ ఆఫ్ పార్లమెంటరీ ఫాం)ను భారత్ స్వీకరించింది. మన దేశంలో ఎన్నికైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలు ఉన్నాయి. ఇప్పుడు ఎన్నికైన మున్సిపాలిటీలు, పంచాయితీలు, స్థానిక సంస్థలు కూడా ఉన్నాయి. వీటన్నింటికీ స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలంటే మూడు ముఖ్యమైన అంశాలు అవసరం.

1. రాజకీయ కార్యనిర్వాహక జోక్యం లేని విధంగా ఎన్నికలు నిర్వహించే అధికారం.
2. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన చట్టాలు.
3. ఎన్నికల నిర్వహణ సందర్భంగా వచ్చే సందేహాలు, వివాదాలను పరిష్కరించే వ్యవస్థ.

ఈ మూడు అంశాలపైనా భారత రాజ్యాంగం దృష్టి సారించింది. అందుకు అవసరమైన ఏర్పాట్లను చేసింది.

**ఎస్.కె. మెందిరట్ట**
భారత ఎన్నికల సంఘం న్యాయ సలహాదారు

పూర్తి స్వతంత్ర అధికారాలు కలిగిన ఎన్నికల సంఘాన్ని రాజ్యాంగం ఏర్పాటు చేసింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలకు సంబంధించిన ఎన్నికల జాబితా రూపొందించడం, ఎన్నికలను నిర్వహించడం, ఆదేశాలు జారీ చేయడం, పర్యవేక్షించడం తదితర అధికారాలు ఎన్నికల సంఘానికి ఉన్నాయి (324వ అధికరణ), మున్సిపాలిటీలు, పంచాయితీ, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం కూడా స్వతంత్ర రాజ్యాంగ బద్ధ సంస్థను ఏర్పాటు చేశారు. (ఆర్టికల్ 243కె, 243జడ్ఎ)

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నుంచి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కోసం చట్టాలు చేసే అధికారాన్ని రాజ్యాంగం పార్లమెంట్‌కు ఇచ్చింది (ఆర్టికల్ 71, 327) రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన సందేహాలు, వివాదాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తుంది (ఆర్టికల్ 71), పార్లమెంట్, అసెంబ్లీలకు సంబంధించిన ఎన్నికల్లో సందేహాలు, వివాదాంశాలు తొలుత ఆయా రాష్ట్రాల హైకోర్టుల పరిధిలోకి వస్తాయి. అనంతరం సుప్రీంకోర్టుకు వెళ్లే హక్కు కూడా ఉంటుంది (ఆర్టికల్ 329) మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థల వివాదాలను దిగువ న్యాయస్థానాలు పరిష్కరిస్తాయి. ఇవన్నీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాలపై ఆధారపడి ఉంటాయి.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన చట్టాలను భారత పార్లమెంట్ రూపొందించింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ చట్టం 1952 పేరిట దీన్ని రూపొందించారు. ఇదే కాకుండా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల నిబంధనలు 1974, ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాలు కూడా వర్తిస్తాయి.

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రెండు చట్టాలుఉన్నాయి. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951.

ఎన్నికల జాబితా తయారీ, సవరణ అంశాన్ని ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 ప్రధానంగా చూస్తుంది. ఈ చట్టానికి అనుబంధంగా రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్ 1960 ఉంది. దీన్ని ఎన్నికల సంఘంతో సంప్రదించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ప్రజా ప్రాతినిధ్యచట్టం 1950లో సెక్షన్ 28, కేంద్రం రూపొందించిన నిబంధనలన్నీ కూడా ఎన్నికల జాబితా రూపకల్పన, నిర్ణీత వ్యవధిలో సవరణ, మార్పులు, చేర్పులు, అర్హుల పేర్ల నమోదు, అనర్హుల పేర్ల

తొలగింపు, తప్పులను సరిచేయడం తదితర అంశాలపై దృష్టిసారిస్తాయి. ఎన్నికల గుర్తింపు కార్డులను ఓటర్లకు ఉచితంగా అందచేసేందుకు ఈ నిబంధనలు దోహదపడతాయి. ఓటర్ల ఫోటోలతో కూడిన జాబితా రూపకల్పనలో ఎన్నికల సంఘానికి ఈ నిబంధనలు ఉపకరిస్తాయి.

ప్రజా ప్రాతినిధ్యచట్టం 1951లోని నిబంధనలు ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించారు. వీటికి అనుబంధంగా ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961 ఉంది. దీన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఎన్నికల ప్రకటన జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నికల నిర్వహణ లెక్కింపు, ఫలితాలు తదితర అంశాలకు సంబంధించిన విషయాలన్నింటినీ ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో వివరంగా పొందుపరిచారు.

**ఎన్నికల నిర్వహణకు సంబంధించి పార్లమెంట్ రూపొందించిన చట్టాల్లో కావాల్సిన నిబంధనలు లేకపోయినా, ఆ చట్టాలు చాలవనుకుంటే ఎన్నికల సంఘం ప్రత్యేక ఆదేశాలను మార్గదర్శకాలను జారీచేసే అధికారం ఉంది. ఈ మేరకు రాజ్యాంగం ఎన్నికల సంఘానికి సర్వాధికారాలు ఇచ్చింది.** ఎన్నికల గుర్తు జారీ (రిజర్వేషన్, కేటాయింపు) ఆదేశం 1968 ఎన్నికల సంఘానికి ఉన్న ప్రత్యేక అధికారానికి ఉత్తమ ఉదాహరణ, ఈ ఆదేశం ప్రకారం... రాజకీయ పార్టీలను జాతీయ, రాష్ట్రస్థాయి పార్టీలుగా గుర్తించి గుర్తులు కేటాయించడం, గుర్తింపు పొందిన పార్టీల్లో చీలికలు ఏర్పడినపుడు వాటిని పరిష్కరించడం, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు తదితర అధికారాలు ఎన్నికల సంఘానికి ఉంటాయి.

భారత రాజ్యాంగంలోని 324వ అధికరణ కింద తనకు లభించిన అసాధారణ అధికారాలను ఎన్నికల సంఘం మరో విషయంలోనూ ఉపయోగించింది. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకోసం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రూపొందించింది. రాజకీయ పార్టీలన్నీ కలిసి రూపొందించుకున్న విశిష్ఠ ధ్రువపత్రమే ప్రవర్తనా నియమావళి, ఎన్నికల సమయంలో అధికారపార్టీ తన అధికారాన్ని, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయకుండా చూడటం కూడా ఇందులో భాగమే. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని నిబంధనల ఆధారంగానే ఎన్నికల అనంతరం వచ్చే సందేహాలను, వివాదాలను పరిష్కరిస్తారు. ఎన్నికలు ముగిసిన తర్వాత సందేహాలు, ఇతర అంశాలపై రాష్ట్ర హైకోర్టులు ఆశ్రయించొచ్చు.

ప్రజాప్రాతినిధ్య చట్టం – 1950, 1951, రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్సు నిబంధన – 1960 ఎన్నికల నిర్వహణ నిబంధన – 1961లు పార్లమెంట్, అసెంబ్లీల ఎన్నికలతో ముడి పడిన అంశాలన్నింటినీ పరిశీలిస్తాయి.


ఎన్నికల సంఘం లేదా ఎన్నికల అధికార యంత్రాంగం నిర్ణయాలతో ఎవరైనా నష్టపోతే పైన పేర్కొన్న చట్టాలు, నిబంధనల ప్రకారమే ఊరట పొందే అవకాశం ఉంటుంది.

ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా తయారు చేయడానికీ, సవరణలు చేయడానికి, ఎన్నికలు నిర్వహించేందుకు పైన పేర్కొన్న చట్టాలు దోహదపడుతున్నాయి.

పార్లమెంట్ రూపొందించిన చట్టాలు, అనుబంధ నియమాలు, ఎన్నికల కమీషన్ ఆదేశాలు, సూచనలను కీలకమైన సందర్భాల్లో సుప్రీంకోర్టు పరిశీలిస్తుంది. ఈ ప్రక్రియ వల్ల అనుబంధ చట్టాల రూపలక్పన, ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు వస్తున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పలు కీలక సంస్కరణలు అందుబాటులోకి వచ్చాయి. మొహిందర్ సింగ్ గిల్ వర్సెస్ చీఫ్ ఎలక్షన్ కమీషనర్ (ఏఐఆర్ 1978 సుప్రీంకోర్టు 851) కేసులో సుప్రీంకోర్టు కీలకమైన వ్యాఖ్యలు చేసింది. పార్లమెంట్ చేసిన చట్టాల్లోని నిబంధనలు సరిపోవనుకున్న పక్షంలో ఎన్నికల సంఘం తన విచక్షణాధికారాలతో అనుబంధ చట్టాలు చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (ఏఐఆర్ 2003 సుప్రీంకోర్టు 2363) కేసులోనూ సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పుఇచ్చింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ నేర చరిత్రను కుటుంబ ఆస్తులు, అప్పులు, విద్యార్హతలు తదితర అంశాలను ప్రజలకు బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. అభ్యర్థులకు సంబంధించిన సమగ్ర సమాచారం ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. రిసర్జెన్స్ ఇండియా ( సుప్రీంకోర్టు 2013–9–35) కేసులోనూ సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. నామినేషన్ సందర్భంగా పై పేర్కొన్న సమాచారానికి సంబంధించి అభ్యర్థి అఫిడవిట్ ఇవ్వకపోతే ఆ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించొచ్చని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ ( సుప్రీంకోర్టు 2013–9–87) కేసులోనూ సుప్రీంకోర్టు చరిత్రాత్మక ఆదేశం జారీ చేసింది. తమ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరూ నచ్చని పక్షంలో ఓటరు అసంతృప్తిని వ్యక్తం చేసే వెసులుబాటు ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈ ఆదేశం మేరకు ఎన్నికల సంఘం ఎన్నికల ఓటింగ్ యంత్రాల్లో అదనపు మీట్ 'నోటా) (నన్ ఆఫ్ ద అబవ్) ను చేర్చింది. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటేయడానికి ఇష్టంలేదని చెప్పే అవకాశం ఓటర్‌లకు లభించింది. డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి (సుప్రీంకోర్టు )2013–10–20) కేసులోనూ సుప్రీంకోర్టు మరో చరిత్రాత్మక తీర్పు నిచ్చింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో వోటర్ వెరిఫియేబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీపీఏటీ) ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఓటర్ ఓటేసిన అనంతరం ఏ పార్టీకి ఓటేసిన విషయం చిన్న చీటీ ద్వారా ఆయనకు అందచేస్తే సంతృప్తి చెందుతాడని సుంప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

**అనువాదం : పత్రికా సమాచార కార్యాలయం,**
**భారతప్రభుత్వం, హైదరాబాద్**

# ఓటరు చేతికి బ్రహ్మాస్త్రం - తిరస్కార ఓటు హక్కు(నోట)




భారత రాజ్యాంగంలో 19వ అధికరణ ప్రతివ్యక్తికి మాట్లాడే హక్కు విమర్శించే హక్కు, విభేదించే హక్కు కల్పించింది. ప్రజలకు భిన్నాభిప్రాయాలు, భిన్న సిద్ధాంతాలు ఉండడానికి ఈ హక్కు అవకాశం కల్పించింది. ఓటు వేసేటప్పుడు తిరస్కార హక్కు కల్పించకపోవడమంటే భావప్రకటన స్వేచ్ఛను హరించడమే. ఎంతమంది ఓటర్లు ఎన్నికల్లో స్వచ్ఛందంగా పాల్గొంటారన్న దానిని బట్టి ప్రజాస్వామ్య బలాన్ని వివరించవచ్చు. తక్కువ మంది ఓటర్లు ఎన్నికల్లో భాగస్వాములు అవుతున్నారంటే ప్రజాస్వామ్యం పట్ల ప్రజలు ఆసక్తిని కోల్పోతున్నట్లే. ఎన్నికల్లో ఎక్కువమంది ప్రజల భాగస్వాములైతేనే ప్రజాస్వామ్యానికి మంచిది. తిరస్కార ఓటు హక్కు (నోట) మీట తీసుకురావడం వల్ల ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెరిగితే ఒక ప్రజాస్వామ్యానికి తిరుగులేదు. భారతదేశంలో ప్రతి ఐదేళ్ళకు పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటే ప్రజాస్వామ్యం విజయవంతమైనట్టే. భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజాస్వామ్య వ్యవస్థకు విజయసూచికగా తిరస్కార ఓటు హక్కును భావించవచ్చును.

అనేక కారణాల వలన ఓటు హక్కును వినియోగించుకోని ఓటర్లకు ఇక నుంచి తమ నిరసన తెలిపే హక్కును సుప్రీంకోర్టు కల్పించింది. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ నచ్చకుంటే తిరస్కరించే హక్కును ప్రాథమిక హక్కులో భాగం చేస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. రాజకీయ ప్రక్షాళనకు వీలు కల్పిస్తూ తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు నిర్ణయం ఎన్నికల సంస్కరణలలో ఓ మైలు రాయిగా భావించవచ్చు.

ఓటింగ్ యంత్రాలలో (ఈవిఎం) అభ్యర్థులందరి పేర్లకు దిగువన పైన ఎవరూకాదు (నన్ ఆఫ్ ది ఎబిన్ - నోటా) తిరస్కార ఓటు హక్కు మీట ప్రవేశపెట్టాలని భారత ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. బ్యాలెట్ పత్రాలలో సైతం ఇటువంటి అవకాశం కల్పించాలని ఆదేశించింది. ఓటర్లకు తిరస్కార హక్కు ఇవ్వాలంటూ, పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) అనే స్వచ్ఛంధ సంస్థ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వాజ్యంపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఓటర్లకు తిరస్కార హక్కును కల్పిస్తూ తీర్పు వెలువరించింది. దీనివల్ల పోలింగ్ బూత్‌కు వచ్చిన ఓటర్లు ఎన్నికల బరిలో ఉన్న ఏ ఒక్కరికీ ఓటు వేయకూడదని నిర్ణయించుకొన్న వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలవుతుంది. రహస్య ఓటు హక్కును కొనసాగించినట్లవుతుంది.

ప్రజల ఆకాంక్షలను రాజకీయ పార్టీలు తప్పనిసరిగా గుర్తించే పరిస్థితి దీనవల్ల కలుగుతుందని, పోటీలో నిలబెట్టిన అభ్యర్థులపై ఎక్కువ మంది ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తే రాజకీయ పార్టీలు తమ తీరు మార్చుకొని సజ్జనులను ఎన్నికలలో నిలబెట్టే పరిస్థితి వస్తుందని తిరస్కార ఓటు హక్కు ద్వారా భావించవచ్చు. భారత రాజ్యాంగంలో అధికరణ 19(1)(ఎ), వ్యక్తికి భావ వ్యక్తీకరణ హక్కు కల్పించబడింది. ఈహక్కులో భాగంగా, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులను తిరస్కరించే హక్కు భావ ప్రకటన స్వేచ్ఛలో భాగంగానే చూడవచ్చు. తిరస్కరించే ఓటు హక్కును నిరాకరిస్తే భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే అని సుప్రీం కోర్టు తన తీర్పులో రాజకీయ పార్టీలపై ఘాటైన వ్యాఖ్యలు చేసింది.

ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే దేశంలో సరైన పరిపాలన జరగాలంటే ప్రజా ప్రతినిధులుగా ఉత్తములను ఎన్నుకోవడం అవసరం. ప్రజా ప్రతినిధులుగా ఉన్నతమైన నైతిక విలువలున్న వారిని సానుకూల ఓటు ద్వారా ఎన్నుకుంటేనే సుపరిపాలన సాధ్యమౌతుంది. అందువల్ల వారిలో నాకెవరూ నచ్చలేదు అన్న బటన్‌ను ఎంచుకొనే అవకాశాన్ని చైతన్యపూరిత ప్రజాస్వామ్యంలో ఓటరుకు తప్పనిసరిగా కల్పించాలి. ఫలితంగా ఉత్తమ నాయకులను ఎన్నికల బరిలో నిలపాల్సిన పరిస్థితి రాజకీయ పార్టీలకు ఎదురౌతుంది.

మేకల వెంకటరెడ్డి
రాజనీతి శాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వ విద్యాలయం

చాలా మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదు. దీంతో అనైతిక శక్తులు, నేరస్తులు, అవినీతిపరులు, అంగబలం, నేరచరిత్ర ఉన్నవారే ఎన్నికల బరిలో నిలిచి రిగ్గింగ్‌లకు పాల్పడుతున్నారు. దీంతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతున్న ఈ పరిస్థితిని తప్పించాలంటే తిరస్కార ఓటు హక్కు ఉండాల్సిందే. తిరస్కార ఓటు హక్కు కల్పిస్తే ఓటర్లకు సాధికారత ఏర్పడుతుంది. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో వారి రాజకీయ భాగస్వామ్యం మరింత క్రియాశీలమవడానికి దోహదపడుతుంది. తిరస్కార ఓటు హక్కు అమలైతే ఎన్నికలు సజావుగా, ప్రజాస్వామ్య బద్దంగా జరిగే ప్రక్రియను ప్రోత్సహిస్తుంది. తన ఓటు విలువకు తగ్గ అభ్యర్థులు ఎన్నికల బరిలో లేరని చెప్పడమే నోట హక్కు. తిరస్కార ఓటు హక్కుకు వేసిన ఓట్లకు కూడా రహస్య కవచం కల్పించాల్సిన బాధ్యత భారత ఎన్నికల సంఘానికి ఉంది. భారత రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్య చట్టంలో సెక్షన్ 79(డి), 41(2)(3), 49(ఓ) క్రింద ఓటు హక్కు, ఓటు నిరాకరణ హక్కులను చట్టబద్ధంగా గుర్తించింది. ఓటు వేయాలనుకున్నా, వేయవద్దనుకున్నా ఈ రెండు సందర్భాలలోనూ గోప్యతకు అవకాశం కల్పించాల్సిందేనని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి తేల్చి చెప్పింది.

ప్రస్తుత ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 49(ఓ) లోని ప్రస్తుత నిబంధనల ప్రకారం పోలింగ్ బూత్‌లకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోకూడదని ఎవరైనా ఓటరు నిర్ణయించుకుంటే ఆ విషయాన్ని ప్రిసైడింగ్ అధికారికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. అప్పుడు అధికారి సంబంధిత ఎన్నికల పుస్తకంలో ఆ విషయాన్ని రాసి ఆ ఓటరు సంతకం తీసుకుంటారు. ఈ నిబంధన కారణంగా ఓటరు నిర్ణయం బహిర్గతమవుతుంది. ఇది అనుచిత నిబంధన అని ప్రజాప్రతినిధ్యచట్టంలోని 79(డి), 128 నిబంధనలను ఉల్లంఘించడమే నని రాజ్యాంగంలోని 19వ అధికరణాన్ని సహితం ఉల్లంఘనగా భావించవచ్చు.

**ఎన్నికల ఫలితాలపై ప్రభావం ఉండదు :**

తిరిస్కార ఓటు హక్కును కల్పించడం ద్వారా ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం ఉండకపోవచ్చు. బ్యాలెట్ పత్రాల పద్ధతి ఉన్నపుడు చెల్లని ఓటు ఎలా ఉండేదో తిరస్కార ఓటునుకూడా చెల్లని ఓటు క్రింద ఎన్నికల సంఘం పరిగణిస్తుంది. ఫలితంగా రాజకీయ పార్టీలకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారినే విజేతలుగా పరిగణిస్తారు. **ఒక నియోజక వర్గంలో అత్యధిక సంఖ్యలో తిరస్కార ఓటు మీటకు 50శాతం కంటె ఎక్కువగా ఓట్లు పోలైతే ఆ ఎ న్నిక చెల్లుబాటు కాదని చెప్పవచ్చు.** భారత ఎన్నికల సంఘం కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ, ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుపై సానుకూలంగా స్పందించింది.

ఎన్నికల సంస్కరణలో భాగంగా వెసులుబాటు కల్పిస్తూ నిబంధనలను సడలించాలని గతంలో ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించింది. ఎన్నకలు జరిగేవి అభ్యర్థులను ఎన్నుకోవడానకే తప్ప తిరస్కరించడానికి కాదన్నది ప్రభుత్వ వాదన. అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడు అన్నహాజరే ఎన్నికల్లో తిరస్కార ఓటు హక్కు ఉండాలని గతంలో డిమాండు చేస్తూ ప్రజల్లో, ప్రజాస్వామ్యవాదులలో విస్తృతంగా ప్రచారం కల్పించారు.

**సామాజిక అనుసంధాన వేదిక**
**ఫేస్‌బుక్‌లో యోజన మాసపత్రిక లభ్యమవుతోంది.**
ఈ పత్రిక విశేషాలు, వ్యాసాలు, వ్యాసకర్తల వివరాలు
**https://www.facebook.com/pages/Yojana-Journal/181785378644304?ref=hl**
ఫేస్‌బుక్ అడ్రస్‌లో వీక్షించవచ్చును.

తిరస్కార ఓటు హక్కును గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘాలపై ఉంది.

ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో ప్రయోగం విజయవంతం

సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా 2013 నవంబరులో జరిగిన రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో తిరస్కార ఓటుహక్కును ఈవిఎం యంత్రాలలో గులాబి రంగులో నిక్షిప్తపరిచారు. కొన్ని శాసనసభ నియోజకవర్గాలలో తిరస్కార ఓటు హక్కును అధిక సంఖ్యలో ఉపయోగించుకున్నారంటే ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఎంత అవినీతి పరులు, నేరస్తులో అర్థం చేసుకోవచ్చు. రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ లాంటి నగరాలలోయువత అత్యధికంగా తిరస్కార ఓటు మక్కును ఉపయోగించుకొని పాలక, ప్రతిపక్షాల నాయకులకు తమ తీరు మార్చుకోవాలని ఓటు ద్వారా తెలిపారు. దీంతో సుప్రీంకోర్టు ఓటర్లకు అందించిన బ్రహ్మాస్త్రాన్ని ఓటర్లు అవినీతి పార్టీ నాయకులపై ఎక్కుపెట్టారు. నేరమయ రాజకీయ చరిత్ర కలిగినటువంటి వారికి చెంపపెట్టుగా తిరస్కార ఓటు హక్కును భావించవచ్చు.

భారత్ 14వ దేశం : తిరస్కార ఓటు హక్కును అమలుచేసిన దేశాలలో భారత్ 14వ స్థానంలో నిలిచింది. ప్రపంచంలో ఇప్పటివరకు తిరస్కార ఓటుహక్కు సంప్రదాయాన్ని 13 దేశాలు అవలంభిస్తున్నాయి. అవి ఫ్రాన్, బెల్జియం, బ్రెజిల్, గ్రీసు, ఉక్రెయిన్, చిలీ, బంగ్లాదేశ్, కెనడా, ఫిన్‌లాండ్, అమెరికా, కొలంబియా, స్పెయిన్, స్వీడన్.

రానున్న లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు జరిగే సాధారణ ఎన్నికల్లో తిరాస్కార హక్కు (నోట మీటను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టనుంది. తద్వారా తిరస్కార ఓటు హక్కు ప్రాధాన్యత దేశవ్యాప్తంగా ప్రచారం కానుంది. ■

# డీటీహెచ్‌తో టీవీ ప్రసారాల్లో విప్లవాత్మక మార్పులు

కేంద్రం తీసుకొచ్చిన టీవీ ప్రసారాల్లో డిజిటలైజేషన్ మంచి ఫలితాలు ఇస్తోంది. ఒకప్పుడు టీవీ ప్రసారాల కోసం కేబుల్ ఆపరేటర్‌పై ఆధారపడితే పది, వంద చానళ్లు చూసే టీవీ ప్రేక్షకులకు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పుణ్యమా అని వెయ్యి ఛానళ్ల వరకు చూసే అవకాశం వచ్చింది. అంతేకాకుండా నాణ్యమైన ప్రసారాలను పొందుతున్నారు. గతంలో కేబుల్ టీవీ ఆపరేటర్లకు 120-150రూ.లు చెల్లిస్తూ టీవీల్లో 80 నుండి 150 ఛానళ్ల ప్రసారాలను తిలకించేవారే ఎకువనారు. ఉచితం, చెల్లింపు ఛానళ్లనే తేడా లేకుండా కేబుల్ ఆపరేటర్ ప్రసారం చేసే ఛానళ్లు మాత్రమే తిలకిస్తున్నారు. ఒక్కప్పుడు ఇష్టం ఉన్నా, లేకున్నా అక్కర్లేని ఛానళ్ల ప్రసారం అవుతున్నా సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అది లేదు. కేబుల్ టీవీ డిజిటలైజేషన్ తో చాలా మార్పులొచ్చాయి. వస్తున్నాయి. ఉచిత ఛానళ్లతో కలిపి డీటీహెచ్‌లో 400 వరకు, కేబుల్‌లో వెయ్యి ఛానళ్ల వరకు ప్రసారాలు తిలకించే అవకాశం కలిగింది.




కేంద్ర ప్రభుత్వ సిఫార్సుల మేరకు దేశంలో 2003 అక్టోబర్ 2న డీటీహెచ్ ప్రక్రియ మొదలైనా, కేబుల్ ఆపరేటర్లకు అనేక అడ్డంకులు వచ్చాయి. కోర్టు తీర్పులు, కేంద్ర ప్రభుత్వ పట్టుదలతో డీటీహెచ్ పూర్తిస్థాయి అమల్లోకి వచ్చింది. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా మహానగరాల్లో కేబుల్ టీవీ డిజిటలైజేషన్ మొదటి దశలో ప్రక్రియ పూర్తయింది. రెండవ దశలో దేశంలోని 38 నగరాల్లో పూర్తిచేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్, విశాఖపట్నం నగరాలు ఉన్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు మూడో విడతగా దేశంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో టీవీ ప్రసారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని కేంద్రం నిర్ణయించింది. అటు తర్వాత డిసెంబర్ 2014 వరకు దేశంలోని అన్ని ప్రాంతాల్లో టీవీ ప్రసారాలు డిజిటల్ పద్దతిలోకి తీసుకురావాలని ప్రభుత్వ లక్ష్యం. మీడియా పార్ట్నర్ ఏషియా లెక్కల ప్రకారం 2020 వరకు 42 శాతం డీటీహెచ్ అందుబాటులోకి వస్తుంది. ఇప్పటివరకు భారతదేశంలో ఉన్న 153 మిలియన్ల టీవీ వినియోగదారుల్లో 23శాతానికి టీడీహెచ్ ప్రసారాలు అందుతున్నాయి.

ఉపగ్రహం ద్వారా అందే ఛానళ్ల ప్రసారాలు ప్రస్తుతం అనలాగ్, డిజిటల్ తరంగాలుగా కేబుల్ ద్వారా, నేరుగా ఇంటికే ప్రసారాలు (డీటీహెచ్)రూపంలో వినియోగదారులకు చేరుతున్నాయి. ఒక మాస్టర్ కేబుల్ ఆపరేటర్ నుంచి ప్రసారాలు పొందే స్థానిక కేబుల్ ఆపరేటర్, తన పరిధిలోని ఖాతాదారులకు అనలాగ్, డిజిటల్ తరంగాలుగా కేబుల్ ద్వారా ప్రసారాల్ని ఇస్తున్నారు. అనలాగ్‌లో పరిమితి సంఖ్య దాటిని తర్వాత ఛానళ్ల చిత్ర - శతాబ్ద స్పష్టత తగ్గుతుంది. డిజిటల్‌లో చిత్ర - శబ్ద స్పష్టత బాగుంటుందని వినియోగదారుల అభిప్రాయం. మరో వైపు వీటిలో రికార్డింగ్, మెమొరీ, హెచ్‌డీ వంటి సదుపాయాలు కూడా ఉన్నాయి. సెట్ టాప్ బాక్సు ధరను తగ్గించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు కూడా ప్రజలకు ఉపశమనం ఇచ్చాయి. ఒక్కో సెట్ టాప్ బాక్సు ధర 1000రూ.ల నుండి 2000 మధ్య ఉంది. హైడెఫినిషన్ ప్రసారాలు అందించే హెడీసెట్‌టాప్ బాక్సు ధర ఆరు వేల రూపాయల నుండి ఎనిమిది వేల వరకు ఉంది.

***తరువాయి 50వ పేజీలో...***

**బొల్లం తిరుపతి**
రీసెర్చ్ స్కాలర్

మార్చి 28న పట్టమ్మాళ్ జయంతి సందర్భంగా



# గాన సరస్వతి డి.కె. పట్టమ్మాళ్

దక్షిణాది శాస్త్రీయ సంగీత గాయనీ త్రయంలో ఎం.ఎస్. సుబ్బలక్ష్మి, ఎం.ఎల్. వసంతకుమారి సరసన డి.కె. పట్టమ్మాళ్ కూడా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన సంగీత విద్వన్మణి, వర్తమానాన్నీ, నిత్య నైమిత్తిక జీవన యాతనల్నీ, బరువుల్నీ బాధ్యల్నీ ఒక క్షణంలో ఈ గాంధర్వ రసానుభూతి మరిపిస్తుంది. గాన సరస్వతి డా. డి.కె. పట్టమ్మాళ్ గానం చెవులకు సోకే సరికి ఎటువంటి వారికైనా అటువంటి అనుభూతే కలుగుతుంది. సంగీత లక్ష్మి ఎం.ఎస్.సుబ్బలక్ష్మి (కుంజమ్మ) చనిపోయినపుడు పుట్టెడు దుఃఖంతో పట్టమ్మాళ్. "సుబ్బలక్ష్మి నాకు అక్కయ్యలాంటి వారు. మేమిద్దరం దాదాపు ఒకేసారి సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టాం! అప్పట్లో స్టేజీపైన పాడటం అంటే పెద్దవాళ్ళు అనుమతించేవారు కాదు. మా ఇద్దరి మధ్య ఎప్పుడు ఎటువంటి విభేదాలు రాలేదు. మా ఇద్దరి మధ్య అప్యాయత ఉండేది. దానికన్నా ఇంకా పెద్దమాటలు చెప్పలేకపోతున్నాను. ఆమె మరణవార్త విన్నప్పట్నుంచి నాకు కళ్లల్లో నీళ్లు ఆగడంలేదు. సంవత్సరం క్రితం ఆమెను చూశాను. అప్పటికే ఆమె ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉండేది. ఆమె లేని లోటును భరించలేకపోతున్నాను. నేను నడిచే పరిస్థితిలో లేక ఆమెను కడసారి చూడలేకపోయాను" అంటూ విచారాన్ని వ్యక్తం చేసింది.

ఇద్దరూ ఒకే రాష్ట్రంలో (తమిళనాడు) జన్మించారు. ఎవరి కృషి వారిది. డి.కె. పట్టమ్మాళ్ మార్చినెల 28వ తేదీన 1919లో కాంచీపురంలో ఒక సదాచార, సంగీత కుటుంబంలో జన్మించారు. బాల్యంలో ఆమె తండ్రి దగ్గరే సంగీతం అధ్యయనం గావించింది. ఆరోజుల్లో గౌరవ మర్యాదలు గల కుటుంబాలలోగల ఆడపిల్లల్ని వారి వారి తల్లిదండ్రులు, పెద్దలు బయటికి వెళ్లి ప్రదర్శనలివ్వడానికి ససేమిరా అంగీకరించేవారు కాదు. అయినా పట్టమ్మాళ్ విషయంలో ఆమెలో దాగివున్న సంగీత గంగాప్రవాహ్యా, పట్టుదలని ఆపడం ఎవరివల్లా కాలేదు. అందుకే పదునాలుగేండ్ల ప్రాయంలోనున్నప్పుడే 1932లో తాను చదివే పాఠశాలలో ఆమె చేసిన తొలి సంగీతకచేరి శ్రోతల్ని మంత్రముగ్ధులను చేయగలిగింది. ఆ మరుసటిరోజు వెలువడ్డ హిందూ ఆంగ్ల దినపత్రిక మొదటి పేజీలో పట్టమ్మాళ్ ఫోటోతో సహా ప్రచురితం కావడం గొప్పవిషయంగా మనం గ్రహించాలి. కూతురి చిత్రాన్ని హిందూ దినపత్రికలో చూసిన ఆమె తండ్రి మొదట్లో కలత చెందిన మాటకాదనలేని వాస్తవం.


డా. మంతెన సూర్యనారాయణ రాజు
దదదదద


నిజానికి ఆమె సంగీత ప్రస్థానం అక్కడితో ఆగిపోయి వుంటే అది మరోలా ఉండేది. హిందూ పత్రిక డి.కె.పట్టమ్మాళ్ గురించి వ్రాసిన ఆర్టికల్‌ను గమనించి కొలంబియా రికార్డింగ్ కంపెనీ సంస్థవారు ఆమె పాటలను రికార్డు చేశారు. పట్టమ్మాళ్ చదువుతున్న స్కూలు ప్రధానోపాధ్యాయురాలు అమ్మకుట్టిమ్మ తన శిష్యురాలిలో గల ప్రావీణ్యాన్ని గ్రహించినదై, తగిన గురువుల వద్ద పట్టమ్మాళ్‌కి శిక్షణ ఇప్పించమంటూ ప్రోత్సహించింది. పట్టమ్మాళ్ తండ్రికి అమ్మకుట్టియమ్మ సూచన మేలుకొలుపుగా మారినది. వెంటనే ఆయన తన మకామును కాంచీపురం నుంచి మద్రాసుకు మార్చి మంచి గురువు దగ్గర కూతురికి సంగీత శిక్షణ ఇప్పించాడు. ఎస్.కె. కృష్ణస్వామి అయ్యర్, అరయకూడి రామానుజ అయ్యంగార్‌ల దగ్గర పట్టమ్మాళ్ శిక్షణ పొంది, అనతికాలంలోనే గాన కళాసరస్వతిగా రాణిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోగలిగింది.

పట్టమ్మాళ్‌కి యుక్తవయస్సు అనగా పెళ్లి చేసుకునే ఈడు రానే వచ్చింది. ఇరవయ్యో ఏట ఆర్.ఈశ్వరన్‌గారితో పెద్దలు వివాహం చేశారు. పెండ్లి శుభప్రదంగా జరిగి ఒకరికి ఆమె ఇల్లాలుగా మారాక భార్యగా, తల్లిగా తన పాత్రను డికె పట్టమ్మాళళ్ పోషిస్తూనే భర్త ప్రోత్సాహంతో ఎన్నో గొప్ప గొప్ప వేదికలెక్కి కర్ణాటక సంగీత కచేరీలు చేసి శ్రోతల హృదయాలలో చెరగని ముద్రవేసింది. కంచిపట్టుచీర ధరించి నుదుట ఎర్రని కుంమబొట్టు పెట్టుకుని, చెవులకు వజ్రాలు పొదిగిన కమ్మలు అలంకరించుకుని, ముక్కున ముక్కెరతో బాటు చెరగని చిరునవ్వుదివ్వెలాంటి వేషధారణ. సంగీతకచేరీలో భక్తిభావంతో కూడిన ఆలపన, పుణికిపుచ్చుకున్న తమిళ సంప్రదాయం ఆమెను చూడగానే ఎటువంటి ప్రేక్షక, శ్రోతలకైనా చేయ్యెత్తి నమస్కరించాలనే భావం

ఇట్టే కలిగేది. అది ఆమె రూప లావణ్యవిలాసం, వీటికి తోడు ఎంత ఎదిగినా ఒదిగి వుండే మంచితనం క్రమం తప్పని జీవితం, పరిశోధనతత్త్వం, ఇంకా నేర్చుకోవాలనే తపన, పట్టుదల ఆ స్త్రీమూర్తిలో ఇమిడి ఉండేది.

ఆమె సంగీత నాటక అకాడమి వారి సహకారంతో రాగ ప్రవాహం అనే 12 సంపుటిలు తయారు చేసి రాగాలు తెలుగులో జీవితం మొదలైన చలన చిత్రాలతో ఆమె భక్తిపాటలు పాడింది. ఇంకా సాహిత్యం, జాతీయ గీతాలు కూడా ఆలపించి అందరి మన్ననలూ పొందడం జరిగింది.

1998లో హేరామ్ చిత్రంలో వైష్ణజనతో... అనే పాటలో తానూ గళం కలిపి, సహకారగానం చేసి దేశభక్తిని చాటుకుంది. కళను కళకొరకే అంకితం చేయాలని, కళను వ్యాపారత్మకంగా చూడకూడదని నొక్కివక్కాణిస్తు తాను అనేక వేల మందికి విద్యాదానం చేసిన ధార్మిక గుణం గల మానవతామూర్తి డా. డి.కె.పట్టమ్మాళ్, ఈనాడు ప్రముఖులైన గాయనీ గాయకులలో చాలా మంది ఆమె దగ్గర శిక్షణ పొందినవారే! మనోధర్మ సంగీతం (రాగం-తానం-పల్లవి) అలాపన, నెరవలు స్వర కల్పనకు పెద్దపీట వేసి, ఉత్తమ శిష్యపరంపరను ఆమె తయారు చేయ గలిగింది. తమ వంశపారంపర్యంలో భాగం గా పట్టమ్మాళ్ తన మనుమరాలు నిత్యశ్రీ మాధవన్ తాతవద్ద నుండి లయజ్ఞానం, అమ్మమ్మ నుంచి శృతిసుభగమైన సంగీతం నేర్చుకుని గాత్ర మాధుర్యంతో గొప్పగాయనీమణిగా మిక్కిలి చిన్న వయస్సులోనే చాలా పేరు ప్రఖ్యాతులు పొంది శ్రోతల్ని ఈనాడు అలరిస్తూండడం మనకుతెలుసు.

గాత్ర సంగీతంలో డికె పట్టమ్మాళ్ చేసిన కృషికి పొందిన బిరుదలకు తక్కువేం లేదు. అవన్నీ అత్యుత్తమమైనవేనని చెప్పాలి. 1970లో సంగీత కళానిధి, 1971లో పద్మభూషణ్, 1994లో కలైమామణి, 1998లో కాళిదాస్, 1999లో పద్మవిభూషణ్, 2009లో సంగీత విద్యానిధి ఇలా ఎన్నో ఉన్నాయి. సంగీత సత్కారాలకు కూడా పరిమితి ఇంతని చెప్పలేం! పట్టమ్మాళ్ తన గాంధర్వ విద్యను (సంగీతం) అమెరికా, ఫ్రాన్స్, కెనడా, బెర్లిన్, జెనీవా వంటి పలు దేశాలలో పర్యటించి కచేరీలు చేస్తూ భారతీయసంస్కృతిని దాక్షిణాత్య శాస్త్రీయ సంగీత రుచులను పంచగలిగింది. మన దేశపు ఔన్నత్యాన్ని శాస్త్రీయ సంగీత జ్ఞానాన్ని పలువిధాలుగా చాటగలిగింది. ఇటువంటి సంగీత సరస్వతి గొంతు జూలై నెల 16వ తేదీన 2009లో శాశ్వతంగా మూగబోయింది.

ఎందరికో తన శాస్త్రీయ సంగీత మాధుర్యాన్ని చవిచూపించిన పట్టమ్మాళ్ శ్రోతల్ని శోకసాగరంలోకి నెట్టి సంగీత గగనానధ్రువతారయై భాసిల్లింది. భౌతికంగా ఆమె మనకు కనుమురుగైనా, నేటికీ దక్షిణాది ఉత్తరాది రాష్ట్రాల్లో దేశ విదేశాలలో ఆమె పాడిన కీర్తనలు పాటలు తాలూకు డివిడిలు, సిడిలు, క్యాసెట్లు ద్వారా నిత్యం పట్టమ్మాళ్ గొంతు శ్రోతల్ని క్రమం తప్పకుండా పలకరిస్తూనే ఉంది. ■

*48వ పేజీ తరువాయి...*

## డీటీహెచ్‌తో టీవీ ప్రసారాల్లో విప్లవాత్మక మార్పులు

ఒక అనలాగ్ ఛానల్ ఫ్రీక్వెన్సీలో 8-15 డిజిటల్‌ఛానళ్లు ప్రసారం చేయొచ్చు. అదే కేబుల్ అనలాగ్ తరంగాల ప్రసారాలు గరిష్ఠంగా 105 చానళ్ల వరకు ఇస్తాయి. ఇప్పుడు డిజిటలైజేషన్ తర్వాత వెయ్యి ఛానళ్ళ వరు ప్రసారం చేయడానికి వీలవుతోంది. ఈ తరంగాలు సీ బ్యాండ్‌లో ప్రసారం అవుతాయి. అదే డీటీహెచ్‌లో కేయూ బ్యాండ్ ద్వారా ప్రసారం అవుతాయి. వాటిలో గరిష్ఠంగా 400 ఛానళ్ల వరకు అవకాశం ఉంది. ఇక్కడ సామాన్యులకు మాత్రం వెసులుబాటు ఉంది. పే చానల్స్‌ల కోరుకున్నవి మాత్రమే పొందవచ్చు.


గ్రేటల్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 30లక్షలకు పైగా కేబుల్ టీవీ కనెక్షన్లు ఉన్నాయని కేబుల్ ఆపరేటర్ల వార్షిక నివేదికల్లో తెలుస్తోంది. వీటిలో ఇప్పటి వరకు దాదాపుగా సెట్ టాప్ బాక్సుల ఏర్పాటు పూర్తికావచ్చింది. ఒక విశాఖపట్నంలో లక్షల కనెక్షన్లు ఉన్నాయి

**2017 కల్లా రూ. 2.25 లక్షల కోట్ల వ్యాపారం**

భారతదేశంలో మీడియా వేగంగా అభివృద్ధి చెందుతోంది. వినోద, సమాచార ప్రసార పరిశ్రమ 2017 కల్లా ఏటా 18శాతం చొప్పున వృద్ధి సాధిస్తుందని ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ & మీడియా అవుట్‌లుక్ - 2013 నివేదిక తెలిపింది. అంటే మార్కెట్ వ్యాపారం 2,24,500 కోట్ల స్థాయికి చేరుకుంటుందని లెక్కగట్టింది. కేబుల్ టెలివిజన్ ప్రసారాలు డిజిటల్ పద్ధతికి మారడం, చందా చెల్లింపుల్లో వృద్ధి, ప్రకటనల రూపేణా ఆదాయం జోరందుకుంటుంది. గత సంవత్సరంలో వినోద, సమాచార ప్రసార పరిశ్రమ స్థాయి 96,500 కోట్లుగా ఉందని, 2012తో పోల్చితే ఇది 20శాతం వృద్ధిని నమోదు చేసిందని, భారతీయ పరిశ్రమల సమాఖ్య కన్సల్టెన్సీ సంస్థ ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్‌ల సంయుక్తంగా రూపొందించిన నివేదికలో తెలిపింది. కేబుల్ టీవీ ప్రసారాలను డిజిటల్ సాంకేతికతకు మార్చే పద్ధతి కొనసాగుతుండడం, ప్రాంతీయ స్థాయి సమాచార ప్రసార ఛానళ్ల కొత్త కొత్తవి పట్టుకు రావడం, వినోద కార్యక్రమాల సంఖ్య పెరుగుతూ పోవడం వంటివి ఈ వృద్ధికి కారణం.


27శాతం వాటా ప్రాంతీయ ఛానళ్లదే

టెలివిజన్ వీక్షించే వారిలో దాదాపు 27శాతం మంది ప్రాంతీయ ఛానెళ్ళ ప్రేక్షకులేనని ముంబైలో జరిగిన ఫిక్కీ ఫ్రేమ్స్ సదస్సులో నివేదిక విడుదల చేశారు. అందునా దాదాపు 50శాతం వాటా తమిళ, తెలుగు మార్కెట్లదేనని పేర్కొన్నారు. ప్రకటనల మార్కెట్‌లో కూడా ప్రాంతీయ ఛానెళ్ల వాటా 27.2 శాతం ఉంది. భారత టెలివిజన్, డిజిటల్ మీడియా తదితర రంగాల్లోకి విస్తరించడానికి కృషి చేస్తున్నాయి. భారత్‌లో మీడియా, వినోద పరిశ్రమ వృద్ధి చెందడానికి మధ్య తరగతి వర్గం వేగంగా పెరగడమే కారణం. ■


విజయనగరం
శ్రీకాకుళం
విశాఖపట్నం
తూర్పు గోదావరి
పశ్చిమ గోదావరి
కృష్ణా
గుంటూరు
ప్రకాశం
కర్నూలు
అనంతపురం
కడప
నెల్లూరు
చిత్తూరు

Published on 6th March 2014, posted on 7 - 8 March, 2014
Yojana (Telugu) March, 2014 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2012-14

# INDIA 2014




**Price 350/-**

## Please contact our Sales Emporia & Sales Units

- **New Delhi**
  Soochna Bhavan, CGO Complex,
  Lodhi Road,
  Phone:011-24367260,
  Fax:011-24365609
  businesswng@gmail.com
- **Delhi**
  Hall No. 196, Old Secretariat,
  Phone: 011-23890205
  businesswng@gmail.com
- **Kolkata**
  8, Esplanade East,
  Phone:033-22488030
  bengaliyojana@gmail.com
- **Thiruvananthapuram**
  Press Road, Near Govt. Press
  Phone: 0471-2330650
  yojanamal50@yahoo.co.in
- **Bengaluru**
  1st Floor, 'F' Wing,
  Kendriya Sadan, Koramangala,
  Phone: 080-25537244
  yojanakannada@yahoo.com
- **Patna**
  Bihar State Co-operative Bank Building,
  Ashoka Rajpath,
  Phone:0612-2683407
- **Navi Mumbai**
  701, C-Wing, 7th Floor,
  Kendriya Sadan, Belapur,
  Phone: 022-27570686
  yngovt.patrika242@gmail.com
- **Chennai**
  'A' Wing Rajaji Bhawan
  Besant Nagar,
  Phone" 044-24917673
  editorthittam@yahoo.co.in
- **Hyderabad**
  Block 4, 1st Floor
  Grhakalpa Complex, M. J. Road,
  Nampally,
  Phone: 040-24605383
  yojana_telugu@yahoo.co.in
- **Lucknow**
  Hall No. 1, 2nd Floor,
  Kendriya Bhawan, Sector-H,
  Aliganj,
  Phone: 0522-2325455
- **Guwahati**
  KKB Road, New Colony,
  House No. 7, Chenikuthi,
  Phone:0361-2665090
  yojanaasomia@yahoo.co.in
- **Ahmedabad**
  Ambica Complex,
  1st Floor, Paldi,
  Phone: 079-26588669
  yojanagujarati@gmail.com

**Publications Division**
Ministry of Information & Broadcasting,
Government of India

website: publicationsdivision.nic.in
e-mail: dpd@sb.nic.in
Now on Facebook at www.facebook.com/publicationsdivision

Printed and Published by Ms. Ira Joshi, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288